Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విజయవాడ
Vijayawada

సంపుటి : 14 | సంచిక : 163 | బుధవారం | నవంబర్ 5, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 14 | Issue No.163 | Wednesday | 5 November 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



# ప్రతి రైతును ఆదుకోవాలి



- చంద్రబాబు తప్పిదం వల్లే పంటలకు పరిహారం రావడం లేదు
- మీరు ప్రీమియమ్ కట్టి ఉంటే, వారికి పరిహారం ఉండేది
- ఉచిత పంటల బీమా ఎత్తేయడం వల్ల రైతులకు నష్టం
- రైతులకు న్యాయం చేసే వరకు పోరాడతాం
- రైతుల పక్షాన నిలుస్తాం. వారికి తోడుగా ఉంటాం
- మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,కృష్ణా :

మొంథా తుపాన్ వల్ల నష్టపోయిన పంటలు పరిశీలించడంతో పాటు, రైతులను పరామర్శించేందుకు మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కృష్ణా జిల్లాలో పర్యటించారు. పెనమలూరు, పెడన, పామర్రు, మచిలీపట్నం నియోజకవర్గాలలో పర్యటించిన ఆయన తుపాన్‌లో నష్టపోయిన పంటలు పరిశీలించడంతో పాటు, రైతులతో మాట్లాడి వారి బాధలు తెలుసుకున్నారు.



చివరగా పెడన నియోజకవర్గం, గూడూరు మండలం, ఆకుమర్రులాకు వద్ద రైతులను కలుసుకున్న ఆయన, వారి బాధలు, కష్టాలు తెలుసుకున్నారు.వ్యవసాయం దండగ అన్న సీఎం చంద్రబాబు అదే ధోరణితో వ్యవహరిస్తున్నారని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ 18 నెలల్లో దాదాపు 16 ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయని, దాంతో రైతులకు నష్టం కలుగుతోందని, అయినా ఏ ఒక్క రైతును ఆదుకున్న దాఖలా లేదని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడించారు. మొక్కుబడిగా చాలా తక్కువగా పెట్టుబడి సాయం, ఉచిత పంటల బీమా రద్దు, ఇన్‌పుట్ సబ్సిడీ రద్దు, పంటలకు లేని కనీస మద్దతు ధర, రైతులకు తగిన యూరియా కూడా సరఫరా

2 పేజీలో..



## ఛత్తీస్‌గఢ్‌లో గూడ్స్ రైలును ఢీకొట్టిన ప్యాసింజర్ రైలు

### ఆరుగురి మృతి!

- ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో ఘోర రైలు ప్రమాదం
- ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొన్న ప్యాసింజర్ రైలు
- గూడ్స్ రైలుపైకి ఎక్కిన ప్యాసింజర్ రైలు కోచ్
- ఘటనా స్థలంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

ఛత్తీస్‌గఢ్ : ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో నేడు ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. జైరామ్‌నగర్ స్టేషన్ సమీపంలో ఒక ప్యాసింజర్ రైలు, గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో కనీసం ఆరుగురు మరణించినట్లు భావిస్తున్నారు. పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, కోర్బా ప్యాసింజర్ రైలు, ఆగి ఉన్న ఒక గూడ్స్ రైలును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది.

- మిగతా 2లో..



## ఏపీ పల్లెల్లో రోడ్ల నిర్మాణానికి కేంద్రం భారీ నిధులు..

- పవన్ కల్యాణ్ కీలక ప్రకటన
- ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారులకు కేంద్రం భారీ చేయూత
- ప్రత్యేక సాయం కింద రూ.2000 కోట్లు మంజూరు
- పనుల నాణ్యతపై రాజీపడొద్దని అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశం

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ రహదారుల రూపురేఖలను మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో అడుగు వేసింది. రాష్ట్రంలోని పల్లెల్లో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్ల పునర్నిర్మాణం కోసం 'స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్' (సాస్కీ) పథకం కింద రూ.2,000 కోట్లు మంజూరు చేసింది.

2 లో..

## నేనున్నాను ఏ ప్రజలతో లోకేష్

### బాధితులకు భరోసానిస్తూ

- బారులు తీరిన వారి కోసం బోలెడు సమయం వెచ్చించి
- ప్రతి ఒక్కరికి నేనున్నానంటూ
- ప్రజలతో ప్రజాదర్బార్ లో యువనేత లోకేష్
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ 70వ రోజు ప్రజాదర్బార్
- మంత్రి లోకేష్ ను కలిసేందుకు పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు
- ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వినతులు స్వీకరించిన మంత్రి
- నాలుగు గంటల పాటు దాదాపు 4వేల మందికి పైగా కలిసి సమస్యలు తెలుసుకున్న మంత్రి

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి :

టీడీపీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 70వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజలు, కార్యకర్తలు పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి నారా లోకేష్.. వారి నుంచి వినతులు స్వీకరించారు. నాలుగు గంటల పాటు దాదాపు 4 వేలమందికి పైగా కలిసి వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ప్రతి విజ్ఞప్తిని పరిశీలించి సిబ్బందికి అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వంలో అందరికీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

2 పేజీలో..





## రైతుల త్యాగంతోనే అమరావతి నిర్మాణం

- తుళ్లూరులో డీఎస్పీ కార్యాలయం ప్రారంభం
- ఫేక్ వీడియోలు సృష్టిస్తే కేసులు తప్పవన్న అనిత

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

రైతుల త్యాగంతోనే రాజధాని అమరావతి నిర్మాణం జరుగుతోందని రాష్ట్ర హోంమంత్రి అనిత అన్నారు. తుళ్లూరులో డీఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి నిర్మాణం పూర్తిచేస్తాం. పోలీసులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. వారి ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యమిస్తాం. ప్రతిపక్షాల ఆరోపణలను దీటుగా ఎదుర్కొంటాం. పోలీసులపై తప్పుడు ప్రచారం చేయడం తగదు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులను సహించం.

2 పేజీలో..



## గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ పరిశ్రమకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- సీనరేజి చెల్లింపు విషయంలో సానుకూల నిర్ణయం తీసుకుంటాం
- ప్రభుత్వానికి పరిశ్రమలకు నష్టం లేకుండా చర్యలు
- ప్రభుత్వ యంత్రాంగం, పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు
- ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులకు మంత్రి కొల్లు రవీంద్ర హామీ

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిష్కరించి, వారికి తగు న్యాయం చేస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సచివాలయంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, బి.ఎన్.విజయ్ కుమార్‌తో ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ యూనిట్ల అసోసియేషన్ ప్రతినిధులు సమావేశమయ్యారు.

2 పేజీలో..

## అవినీతిలో నరేంద్ర సామ్రాజ్యం..?

- మా పొలం మాకు తెలియకుండా వేరే వాళ్లకు ఎలా ఇస్తారు...
- మా పొలం మాకు ఇవ్వమంటే మూడు లక్షల రూపాయలు అడుగుతున్నారు.
- వీఆర్వో నరేంద్ర పై మూలపాడు గ్రామస్తులు ఆగ్రహం

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ(ఇబ్రహీంపట్నం) : ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మూలపాడు తిలోచనాపురంలో నివాస ఆళ్ల చిన్న రాములు సంబంధించిన 2: 30 సెంట్లు స్థలాన్ని ఎవరికీ తెలియకుండా, గప్చుప్ గా వీఆర్వో నరేంద్ర, వేరే వ్యక్తులకు కట్టబెట్టారని స్థలం తాలూకా వ్యక్తులు వాపోయారు. ఈ విషయంపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ న్యాయం జరగటంలేదని ఆవేదన చెందుతున్నారు.

- మిగతా 2లో..



# సంపాదకీయం

## పాక్‌ను ఎగదోసే పనిలో ట్రంప్ !



ట్రంప్‌కు పిచ్చిపట్టిందని ఎవరైనా అనుకుంటే పొరపాటే..ఎందుకంటే ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు, ఆయన చర్యలు కేవలం భారత్‌ను టార్గెట్ చేస్తున్నవిగా గుర్తించాలి. భారత్ ఆర్థికంగా ఎదగడం ఒక ఎత్తయితే..సైనికపాటవంలో అమెరికాను ధిక్కరించే స్థాయికి చేరుకుంటుందన్న భయం కూడా కనిపిస్తుంది. ముఖ్యంగా ఆపరేసన్ సిందూర్‌లో భారత్ సైనిక పాటవం అజేయంగా నిలిచింది. పాక్‌కు అమెరికా ఇచ్చిన యుద్ధవిమానాలను కూడా తుత్తినియలు చేసింది. ఇదే ప్రధాన కారణంగా ట్రంప్‌ను నిద్రలేకుండా చేస్తోంది. అందుకే ఇటీవల ఆయన తీసుకున్న నిర్ణయాలన్నీ భారత్‌ను ఏకాకిని చేయాలన్న బలమైన సంకల్పంతో తీసుకున్నవేనని గుర్తించాలి. అన్నింటికి మించి పాక్‌ను బూచిగా చూపి బెదిరించాలన్న ధోరణి బాగా కనిపి స్తోంది. ఇందులో భారత్‌తో సమానంగా పాక్‌ను కూడ చేర్చి రెండు అణ్వాయుధ దేశాలు అంటూ పదేపదే వ్యాఖ్యానించారు. ఇప్పుడు పాక్ కూడా అణ్వాయుధ పరీక్షలు చేస్తోందన్నారు. దంతా కూడా పాక్‌లో పాగావేసి, అక్కడి నుంచి అవసరమైతే భారత్, చైనాలపై దాడులకు దిగాలన్న కుయక్తులు పన్నుతున్నారు. అందుకే భారత్ వ్యతిరేక చర్యలకు ట్రంప్ స్పీడ్ పెంచారు. సుంకాలు కావచ్చు.. వీసాలు కావచ్చు, అక్కడ అనధికారికంగా ఉన్నవారిని వేధించి, వెక్కరించి తిప్పిపంపడం కావచ్చు..ఉద్యోగాల్లో భారీతయులను తొలగించాలన్న డిమాండ్ కావచ్చు..ఇవన్నీ కూడా ఆపరేషన్ సింధూర్ తరవాత తీసుకున్న గట్టి నిర్ణయాలు గా చూడాలి. తాజాగా అణ్వాయుధ పరీక్షలు చేస్తామని చెప్పడం ద్వారా పాక్ కూడా అవాయుధాలు పరీక్షిస్తోందని చెప్పడం కూడా కేవలం భారత్‌ను బెదిరించే చర్య తప్ప మరోటి కాదు. ప్రపంచాన్ని 150 సార్లు నాశనం చేసే అణ్వాయుధాలు అమెరికా వద్ద ఉన్నాయని స్వయంగా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఆదివారం నాడు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక నుండి అమెరికా అణ్వాయుధాలను పరీక్షిస్తుందని, చాలా దేశాలు అణు పరీక్షలు చేస్తున్నాయని అన్నారు. తమ వద్ద అత్యుత్తమమైన అణ్వాయుధాలున్నాయని, అయినా పెంచుకోవల్సిన అవసరం ఉందని అన్నారు. అవి ఎలా పని చేస్తున్నాయో పరీక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. చైనా, రష్యా, ఉత్తర కొరియా దేశాల వద్ద కూడా అణ్వాయుధాలున్నాయని, కాని వారు బయటకు చెప్పరని అన్నారు. గత 30 సంవత్సరాల నుండి ఎటువంటి పరీక్షలు అమెరికా చేయలేదన్నారు. వారు అణు పరీక్షలు చేస్తున్నప్పుడు అమెరికా ఎందుకు చేయని దేశంగా ఉండాలని అన్నారు. ఆ దేశాలు రహస్యంగా భూగర్భంలో పరీక్షిస్తారు వాటి గురించి ప్రపంచానికి తెలియదని చెప్పుకొచ్చారు. ఇంతవరకు బాగానే ఉన్నా, కేవలం పాక్ కూడా అణ్వాయుధ పరీక్షలు చేస్తోందని చెప్పడంలో మతలబు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో పుతిన్, జిన్‌పింగ్ చాలా కఠినాత్ములు, బలమైన నాయకులు, తీవ్రంగా పరిగణించాల్సిన వ్యక్తులు అని వ్యాఖ్యానించారు. చైనాతో వాణిజ్య ఒప్పందం కుదిరింది కదా అని ఇంటర్వ్యూ చేస్తున్న జర్నలిస్టు ప్రశ్నించగా ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. 'మేము చైనాని ఓ కంట కనిపెడతాం. వారు అమెరికాను ఎల్లప్పుడూ కనిపెడ్తూ ఉంటారని అన్నారు. గత 8 నెలల కాలంలో 8 యుద్ధాలను ఆపానని, భారత్, పాక్‌ల మధ్య అణుయుద్ధాన్ని నివారించానని మరోసారి వ్యాఖ్యానించారు. ఇప్పటికే ట్రంప్ మీద స్వదేశంలో తీవ్రమైన వ్యతిరేకత వస్తోంది. విదేశాల్లో కుట్రలు చేస్తున్నారని, భారత్ లాంటి మిత్రదేశాన్ని దూరం చేసుకుంటున్నారని మండిపడు తున్నారు. ఇవేవీ ఆయన పట్టించుకోవడం లేదు. అంతెందుకు న్యూయార్క్ మేయర్ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ట్రంప్ డెమొక్రాట్స్ సోషలిస్టు అభ్యర్థి జోహ్రాన్ మమ్దానిపై విమర్శలు చేశారు. అతను సోషలిస్టు కాదు, కమ్యూనిస్టు అని అన్నారు. 'మమ్దాని గెలిస్తే అధ్యక్షుడిగా నేనే నిధులు కేటాయించను. ఎందుకంటే న్యూయర్క్‌ను నడిపించేది కమ్యూనిస్టు అయినప్పుడు పంపించడం వృథా' అని అక్కసు వెళ్లగక్కారు. డెమొక్రాట్స్‌లో చెడ్డవారు, కమ్యూనిస్టులు ఉంటే నేను చెడ్డవారి పక్కనే నిలబడతానని మరో మేయర్ అభ్యర్థి క్యూమోను ఉద్దేశించి ట్రంప్ పేర్కొన్నారు. ఇలా రాజకీయంగా కూడా ట్రంప్ అమెరికాలో విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ ఇదే అవకాశంగా అణ్వాయుధాలపై వ్యాఖ్యలు చేసింది. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణ్వాయు ధాలను పరీక్షిస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇస్లామాబాద్ స్పందించింది. ఈ విషయంపై పాకిస్థాన్‌కు చెందిన ఓ ఉన్నతాధికారి అంతర్జాతీయ మీడియాకు వివరణ ఇస్తూ.. తామెప్పుడు ఇతర దేశాల కంటే ముందుగా అణు పరీక్షలను పునరుద్ధరించబోమన్నారు. అణు పరీక్షలను నిర్వహించిన మొదటి దేశం పాక్ కాదని.. అదేవిధంగా అణు పరీక్షలను తిరిగి ప్రారంభించే మొదటి దేశంగానూ తాము ఉండబోమని స్పష్టం చేశారు. ఈ విషయంపై చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావో నింగ్ సైతం స్పందించారు. బాధ్యతాయుతమైన అణ్వాయుధ దేశంగా చైనా ఎల్లప్పుడూ ఆత్మరక్షణ అణువ్యూహాన్ని సమర్థిస్తుందన్నారు. అణు పరీక్షలు నిలిపివేయాలనే విషయంలోనూ తాము అదే నిబద్ధతకు కట్టుబడి ఉంటామన్నారు. అమెరికా చేస్తున్న అణు పరీక్షలను సమర్థించుకున్న ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నా యన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. అణ్వాయుధాలకు ఉన్న విధ్వంసకర శక్తి కారణంగా ఆ పరీక్షలు చేయకూడదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించుకున్నా. ఇప్పుడు పరిస్థితులు మారాయని ట్రంప్ అన్నారు. రష్యా, చైనా సహా ఇతర దేశాలు వేగంగా తమ అణుసామర్థ్యాలను పెంచుకుంటున్న నేపథ్యంలో మళ్లీ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించాల్సిందిగా అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మొత్తంగా అమెరికా అణుపరీక్షల వ్యవహారం ఎలా ఉన్నా రష్యాచ,చైనాల సరసన పాక్‌ను కూడా చేర్చడం వెనక భారత్‌ను బెదరించే ధోరణిని ట్రంప్ ప్రకటించారు. ఎందుకంటే పాక్‌ను బల్లెంగా ఎగదోసే పనిలో ట్రంప్ బిజీగా ఉన్నాడని గుర్తించాలి. అందువల్ల ట్రంప్‌తో జాగ్రత్తగా ఉండాల్సిందే.

# ప్రతి రైతును ఆదుకోవాలి



చేయకపోవడం, చివరకు పంటలు కూడా కొనేవారు లేకపోవడంతో.. రాష్ట్రంలో ఈ కూటమి ప్రభుత్వంలో రైతులు నానా అగచాట్లు పడుతున్నారని ఆయన తెలిపారు. ఇప్పుడు తుపాన్‌లో నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి న్యాయం జరిగే వరకు పోరాడతామని, రైతులకు అండగా వైయస్సార్‌సీపీ నిలుస్తుందని వైయస్ జగన్ ప్రకటించారు. మొంథా తుపాన్ వల్ల నష్టపోయిన పంటలు పరిశీలించడంతో పాటు, రైతులను పరామర్శించేందుకు వైయస్ జగన్ కృష్ణా జిల్లా పెనమలూరు, పెడన, పామర్రు, మచిలీపట్నం నియోజకవర్గాలలో పర్యటించారు. తాడేపల్లి నుంచి బయలుదేరిన ఆయనకు అడుగడుగునా జనం నీరాజనం పలికారు. మరోవైపు ప్రతిచోటా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా రోప్‌పార్టీలు, బారికేడ్లు ఛేదించుకుని జనం, అభిమానులు తరలిరాగా, రైతులు తమ గోడు చెప్పుకున్నారు. **కాళ్లకు చెప్పులు కూడా లేకుండా.. పొలాల్లోకి:** కాళ్లకు చెప్పులు కూడా లేకుండా, పంట పొలాల్లోకి దిగిన వైయస్ జగన్, రైతులతో మమేకం అయ్యారు. తుపాన్‌లో నష్టపోయిన పంటలను స్వయంగా చూశారు. రైతులతో మాట్లాడి వారి బాధలు ఆరా తీశారు. వారి ప్రతి కష్టాన్ని, ఇబ్బందిని సావధానంగా విన్నారు. వారికి న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు. చివరగా పెడన నియోజకవర్గం, గూడూరు మండలం, ఆకుమర్రులాకు వద్ద రైతులను కలుసుకున్న ఆయన, వారి బాధలు, కష్టాలు తెలుసుకున్నారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడుతూ"

**వరసగా నష్టాలు. అయినా అందని సాయం :** మొంథా తుపాన్ దాదాపు 25 జిల్లాల్లో ప్రభావం చూపింది. ఇటు గోదావరి జిల్లాల నుంచి శ్రీకాకుళం, అటు రాయలసీమలో కర్నూలు జిల్లా వరకు తుపాన్ ప్రభావం చూపింది. దాదాపు 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. గతంలో ఎప్పుడూ ఊహించని విధంగా పంట నష్టం జరిగింది. కారణం ఏమిటంటే, ఇప్పుడు నష్టపోయిన పంటల్లో దాదాపు 11 లక్షల ఎకరాల్లో వరి పంట ఉంది. అది పొట్టకొచ్చే దశలో ఉంది. అంటే గింజలు తయారయ్యే పరిస్థితి. ఈదురుగాలులు, భారీ వర్షాలతో చాలా నష్టం సంభవించింది. ఇంకా పత్తి, మొక్కజొన్న, బొప్పాయి మరో దాదాపు 4 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దాదాపు 16 సార్లు ప్రకృతి వైపరీత్యాలు సంభవించి, రైతులు నష్టపోయారు. ఈ 18 నెలల్లో 16 సార్లు అలా రైతులు ఇబ్బంది పడ్డారు. మరి ఏ ఒక్క రైతుకు అయినా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారా? ఇన్సూరెన్స్ డబ్బు అందిందా? పెట్టుబడి సాయం మొత్తం చేశారా? అంటే అదీ లేదు. రెండేళ్లకు కలిపి రూ.40 వేలు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.5 వేలు మాత్రమే ఇచ్చారు. ఇన్ని ఇబ్బందులు పడి, నష్టం జరిగినా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. అదే మా ప్రభుత్వంలో ఉచిత పంటల బీమా పక్కాగా అమలు చేశాం. దీంతో ఏ రైతు ఇబ్బంది పడలేదు. అప్పుడు మూడు ఎకరాలున్న రైతులకు దాదాపు రూ.70 వేల పరిహారం అందింది. అదే ఇప్పుడు చివరకు ఇప్పుడు యూరియా కూడా బ్లాక్‌లో కొనాల్సి వచ్చింది. బస్తా యూరియా దాదాపు రూ.600కు కొనాల్సి వచ్చింది. ఇంకా ఏ ఒక్క పంటకూ గిట్టుబాటు ధర లేదు. ధాన్యం కనీస మద్దతు ధర (ఎమ్మెస్పీ) రూ.1750 ఉంటే రైతుకు రూ.1300 కూడా రావడం రాలేదు. ఏ ఒక్క పంటకూ కనీస గిట్టుబాటు ధర రాలేదు. అందుకే అందరూ మా ప్రభుత్వాన్ని గుర్తు చేసుకుంటున్నారు. నాడు ఏం జరిగినా రైతులు ఆందోళన చెందలేదు. జగనన్న ఉన్నాడు. ఆదుకుంటాడు అన్న భరోసా ఉండేది. ఉచిత పంటల బీమా ఉంది. ఇన్‌పుట్ సబ్సిడీ కూడా వస్తుంది. ఏటా సీజన్ ఆరంభంలో పెట్టుబడి సాయం చేస్తాడు. అలా ఏటా రూ.13,500 తప్పనిసరిగా ఇస్తాడు అన్న నమ్మకం రైతుల్లో ఉండేది. అలా వారిలో ఒక భరోసా ఉండేది. రైతులను చేయి పట్టి ఆర్బీకేలు నడిపించేవి. ప్రతి ఎకరా ఈ- క్రాప్ జరిగేది. ఆర్బీకేల్లో అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్స్ ఉండేవారు. వారు పక్కాగా ఈ- క్రాప్ నమోదు చేసే వారు. దాంతో ఏ పంటకు, ఏ ఇబ్బంది వచ్చినా, ఈ-క్రాప్ ఉంది కాబట్టి ప్రభుత్వం తోడుగా నిలబడేది. ఆర్బీకేలు జోక్యం చేసుకుని పంటలు కొనుగోలు చేసేవి. తద్వారా రైతులకు కనీస మద్దతు ధర వచ్చేది. ఎక్కడైనా ధరలు తగ్గితే, ఆర్బీకేల్లోని అగ్రికల్చర్ అసిస్టెంట్ జిల్లా జేసీకి సమాచారం ఇస్తే, వారు వెంటనే జోక్యం చేసుకుని, మార్కెట్‌లో పంటలు కొనుగోలు చేసి రైతులకు తోడుగా నిలబడేవారు. సీఎం-యాప్ ద్వారా ప్రతి రైతుకు ఆర్బీకేల్లో ఆసరగా నిల్చేవాళ్లం. దాదాపు రూ.7800 కోట్లు ఖర్చు చేసి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాం. అందుకోసం ఏటా రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశాం. ప్రతి ఎకరా ఈ క్రాప్ చేసి, ఉచిత పంటల బీమా ఇచ్చాం. 70 లక్షల ఎకరాలకు ఉచిత పంటల బీమా అమలు చేయడంతో, ఆ బీమా పరిధిలో ఏకంగా 85 లక్షల మంది రైతులు ఉండేవారు. ఉచిత పంటల బీమా వల్ల దాదాపు రూ.7800 కోట్ల పరిహారం రైతులకు అందింది. అక్టోబరు 30న కృష్ణా జిల్లా కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్. ఎన్యుమరేషన్, సోషల్ ఆడిటింగ్ ఆ మర్నాటికల్లా (అంటే అక్టోబరు 31. కేవలం ఒకే ఒక్క రోజు) పూర్తి కావాలని అందులో ఆదేశించారు. అక్కడ ఇంకో పేరాలో ఏం రాశారంటే.. అక్టోబరు 31 నాటికి అవి కచ్చితంగా పూర్తి చేయాలి. ఆ పని చేయకపోతే, క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారట. ఆ తర్వాత రైతులు కనీసం దరఖాస్తు కూడా చేయడానికి వీలు లేదు. ఆ వివరాలు నవంబరు 1నాటికి కలెక్టరేట్‌కు చేరాలట. ఇది ఎంత దారుణం. కేవలం ఒకే ఒక రోజులో పంట నష్టాన్ని ఎలా అంచనా వేస్తారు? అది సాధ్యమేనా? ఈదురుగాలులు, వర్షాలతో పంట నష్టం ఎలా జరిగింది? సుంకు విరిగిపోయిందా? పంట ఎలా ఉంది? సుంకు విరిగిపోతే, గింజ పాలు పోసుకోదు. అంటే ఇన్‌పుట్ సబ్సిడీ, పరిహారం కోరిన రైతుల ధాన్యం కొనుగోలు చేయబోమని చెబుతున్నారు. కనీస మానవత్వం చూపాలి. అసలు ఈ క్రాప్ అంటే. రైతులను పొలాల్లో నిలిపి ఫోటో తీయాలి. కానీ, ఇప్పుడు ఈ-క్రాప్ పేరుకే చేస్తున్నారు. ఇంకా వాస్తవ పంటలకు మించి ఈ- క్రాప్ చూపుతున్నారు. టీడీపీ వారికి ఏకంగా ఉన్న భూమి కన్నా, ఎక్కువ పంట వేశారని చూపుతున్నారు. అలా పర్చూరులో 112 శాతం, జె.పంగలూరులో 114 శాతం, బల్లికరువులో 115 శాతం, వేటపాలెంలో 117 శాతం, చీరాలలో 122 శాతం. కానీ, ఈరోజు ప్రభుత్వం అనేది ఉందా? ఇదే చంద్రబాబును అడుగుతున్నాను.

పంట నష్టాన్ని ఎందుకు తక్కువ చేసి చూపుతున్నారు. పంటల నష్టం చాలా జరిగిందని ఎల్లో మీడియాలోనే రాశారు. మరి పంట నష్టం లెక్కలు ఎందుకు తక్కువ చేసి చూపుతున్నారు? రైతులకు మంచి చేయకుండా ఎందుకు నష్టం చేస్తున్నారు? చంద్రబాబు, నీ తప్పిదం వల్ల రైతులకు పంటల బీమా పరిహారం రావడం లేదు. మీరు ప్రీమియమ్ కట్టి ఉంటే, వారికి పరిహారం ఉండేది. ఉచిత పంటల బీమా మీరు ఎత్తేయడం వల్ల, వారికి నష్టం జరుగుతోంది. కాబట్టి, అది ఇచ్చి మీరే ఆదుకోవాలి. రబీ నుంచైనా కచ్చితంగా ఉచిత పంటల బీమా అమలు చేయాలి. ఇన్‌పుట్ సబ్సిడీ కింద కూడా తగ్గించి, తగ్గించి చివరకు రూ.600 కోట్లు బకాయి పెట్టారు. అది వెంటనే ఇవ్వాలి. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుంది. రైతు కంట కన్నీరు రాష్ట్రానికి అరిష్టం. వ్యవసాయం దండగ అనేది చంద్రబాబు వైఖరి. అందుకే వారికి ఈరోజు ఇన్ని ఇబ్బందులు. రైతులు రాష్ట్రానికి వెన్నెముక. వారిని ఆదుకోవాలి. లేకపోతే మేము రైతుల పక్షాన పోరాడతాం. ఇంకా కౌలు రైతులకు కార్డులు కూడా ఇవ్వలేదు. అవి వెంటనే ఇవ్వాలి. రాష్ట్రంలో రైతులకు న్యాయం, మేలు జరిగే వరకు వారికి తోడుగా నిలుస్తామని, పోరాడతామని వైయస్ జగన్ ప్రకటించారు.

# అవినీతిలో నరేంద్ర సామ్రాజ్యం..?



ప్రస్తుతం కూలి పని చేసుకుని జీవిస్తున్న మమ్మలను మీ స్థలం మీకు కావాలంటే మూడు లక్షలు ఇవ్వాలంటూ వీఆర్వో



నరేంద్ర అడిగారన్నారు. అసలు మా స్థలం మాకు తెలియకుండా వేరే వ్యక్తులకు ఎలా ఇచ్చారంటూ బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేదని, కష్టపడి సంపాదించిన స్థలం వేరే వ్యక్తుల చేతిలోకి వెళితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మూలపాడులో వీఆర్వో నరేంద్ర వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో స్థలం వివాదంపై మాట్లాడినప్పుడు వీఆర్వో నరేంద్ర అసభ్యకరంగా మాట్లాడటంతో గ్రామస్తులే తిరగబడిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు.

**- వీఆర్వో నరేంద్ర అవినీతి అరాచకాలపై రేపటి కథనంలో**

# నేనున్నానుఏప్రజలతో లోకేష్



**రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు**

**వైసీపీ పాలనలో అక్రమ కేసులతో పాటు ఆస్తులు లాగేసుకున్నారు**

టీడీపీ కార్యకర్తనైన తనపై వైసీపీ పాలనలో అక్రమ కేసులు నమోదు చేయడంతో పాటు ఆ పార్టీ నేతల ప్రోద్బలంతో తన భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, విచారించి తగిన న్యాయం చేయాలని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం బుడ్డేపుపేట గ్రామానికి చెందిన దనపాన హరికృష్ణ మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. విచారించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.
తనకు వారసత్వంగా సంక్రమించిన వ్యవసాయ భూమిని తప్పుడు పత్రాలతో కబ్జా చేసేందుకు వైసీపీ కార్యకర్త అన్నలదాసు జోసేఫ్ యత్నిస్తున్నారని, విచారించి తగిన న్యాయం చేయాలని గుంటూరు జిల్లా కాకుమాను గ్రామానికి చెందిన మెరిగల రవిబాబు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
టీడీపీ సానుభూతిపరుడిననే కక్షతో అతిథి అధ్యాపకుడిగా పనిచేస్తున్న తనను వైసీపీ హయాంలో విధుల నుంచి తొలగించారని, తిరిగి తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన ఉలిద్ర రవి మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలోని పారామెడికల్ విభాగంలో ఖాళీగా ఉన్న హెల్త్ అసిస్టెంట్ మేల్ పోస్టుల భర్తీకి తగిన చర్యలు తీసుకోవాలని అన్ ఎంప్లాయిస్ పారా మెడికల్ హెల్త్ అసిస్టెంట్(మేల్)అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. టీడీపీ పాలనలో ఎంపీహెచ్ ఏ మేల్ పోస్టులను భర్తీ చేశారు. గత కొన్నేళ్లుగా హెల్త్ అసిస్టెంట్ మేల్ పోస్టులకు సంబంధించి ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.శ్రీశైలం ఐటీడీఏ(పీటీజీ) చెంచు ప్రాజెక్ట్ కార్యాలయం పరిధిలోని ప్రకాశం జిల్లా అటవీ ప్రాంతంలోని గిరిజన చెంచు, ఆదివాసి గూడెంల్లో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నూతన పాఠశాలల మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలని నల్లమల గిరిజన చెంచు(పీటీజీ) సంక్షేమ సంఘం ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.
ఏపీ జెన్ కో, ట్రాన్స్ కో, డిస్కమ్స్ లో పనిచేస్తున్న సుమారు 23,500 మంది కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. వేతన సవరణ చేయడంతో పాటు ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.
రోడ్డు ప్రమాదంలో గాయపడి తీవ్ర అనారోగ్యం పాలైన తనకు సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్యసాయం అందించి ఆదుకోవాలని చిత్తూరు జిల్లా ఎస్ఆర్ పురం మండలం కన్నికాపురం గ్రామానికి చెందిన కె.ప్రకాశ్ బాబు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.
చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలంలో సైన్స్, ఆర్ట్స్, ఒకేషనల్ కోర్సులతో కూడిన ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతానికి చెందిన బి.ఎమ్ కిషోర్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ చదివేందుకు విద్యార్థులు సుదూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, దీంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.
ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ కొత్తూరు తాడేపల్లిలో విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన గరిమెళ్ల అనిల్ కుమార్ మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. విజయవాడ-విసన్నపేట ఆర్ అండ్ బీ రోడ్డును ఆక్రమించి ఆక్రమణదారులు భారీ కట్టడాలు నిర్మిస్తున్నారని, అక్రమ నిర్మాణాలు తొలగించాలని అధికారులకు పలుమార్లు ఫిర్యాదుచేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

# రైతుల త్యాగంతోనే అమరావతి నిర్మాణం

పోలీసులకు నూతన సాంకేతికతను అందిస్తాం. 6100 పోస్టులను భర్తీ చేస్తున్నాం అని అనిత అన్నారు.ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ... తుళ్లూరు పోలీస్ సభ డివిజన్ కొత్త ఆఫీస్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని.. దీని గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలని అన్నారు. 2014లో సీఎం చంద్రబాబు అమరావతి నిర్మాణం ప్రారంభించారని గుర్తుచేశారు. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ కార్యాలయం పూర్తి కాకుండా ఉందని తెలిపారు. రాజధాని కొరకు రైతులు ఉచితంగా భూములు త్యాగం చెయ్యడం గొప్ప విషయమన్నారు. అమరావతి రైతుల కష్టం.. ప్రతి ఫలమే ఇవాళ అందరూ చూస్తునారని హోంమంత్రి అన్నారు. ఈ బిల్డింగ్ పూర్తి చేయడానికి ఎస్పీ వకుల్ జిందల్, డీఎస్పీ మురళీ కృష్ణ చాలా కృషి చేశారని కొనియాడారు. పోలీస్ వ్యవస్థను బాగా బలోపేతం చేసేందుకు డీజీపీ కృషి చేస్తున్నారని తెలిపారు. పోలీసులకు కావాల్సిన అన్ని ఫెసిలిటీస్ కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. పోలీసులకు కోటి రూపాయలు వరకు భీమా కల్పిచామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే 6100 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. పోలీసు చనిపోతే.. వారి కుటుంబానికి అండగా ఉంటామని.. భీమా ద్వారా కనిష్టంగా రూ.15 లక్షలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సబ్ డివిజన్‌లో సిబ్బంది కొరత ఉందని.. త్వరలో అన్నీ ఫుల్ ఫిల్ చేస్తామని హోంమంత్రి స్పష్టం చేశారు. కల్పిత వీడియోల ద్వారా చాలా మంది ఇబ్బంది పెడుతున్నారని.. అలాంటి వాటిని ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓ లారీపై రాళ్లు వేసిన వీడియోను.. ఆంధ్రప్రదేశ్‌లో జరిగినట్లు వైసీపీ ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు వార్తలను ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొన్నారని తెలిపారు. టెక్నాలజీ ఉపయోగించి.. తప్పుడు వార్తలు స్ప్రెడ్ కాకుండా చూడాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.



# గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ పరిశ్రమకు ప్రభుత్వం అండగా ఉంటుంది

పరిశ్రమలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రులకు వివరించారు. అన్ని గ్రేడ్‌ల ముడి సరుకుకు కూడా ఒకే విధంగా సీనరేజి చెల్లించడం ఆర్థికంగా ఇబ్బంది కలుగుతోందని, ఆ సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. ప్రభుత్వానికి, కటింగ్ యూనిట్స్ నిర్వాహకులకు ఎలాంటి నష్టం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సమ్మె కారణంగా ఫ్యాక్టరీలపై ఆధారపడిన కార్మికులు అవస్థలు పడతారని, తక్షణమే సమ్మె విరమించి పనులు ప్రారంభించాలని గ్రానైట్ కటింగ్ అండ్ పాలిషింగ్ యూనిట్ యజమానులకు సూచించారు. ఫ్యాక్టరీలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం లక్ష్యంగా మైనింగ్ జేడీ, జిల్లా డీఎంజీవో, సీనరేజి వసూలు సంస్థ ప్రతినిధి, ప్రతి అసోసియేషన్ నుండి ఇద్దరు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులతో చర్చించి వారం రోజుల్లో నివేదిక అందించాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు.

# ఏపీ పల్లెల్లో రోడ్ల నిర్మాణానికి కేంద్రం భారీ నిధులు...



ఈ నిధులతో గ్రామాల్లో రహదారుల వ్యవస్థను మెరుగుపరచనున్నట్టు డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారుల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పనులు చేపట్టే కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులు నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచి పలు దశల్లో నాణ్యతను తనిఖీ చేయడం తప్పనిసరి అని తెలిపారు. ప్రమాణాలకు విరుద్ధంగా పనులు చేపట్టినా, ఏవైనా అవకతవకలు జరిగినట్టు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే, పుట్టపర్తిలో జరగనున్న శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని అక్కడి పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.35 కోట్లు కేటాయించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంతో ప్రతి గ్రామానికీ పటిష్టమైన, దీర్ఘకాలం మన్నే రహదారులను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో గూడ్స్ రైలును ఢీకొట్టిన ప్యాసింజర్ రైలు

ప్రమాద తీవ్రతకు ప్యాసింజర్ రైలు మొదటి బోగీ.. గూడ్స్ రైలు పైకి ఎక్కింది. ప్రమాద స్థలం నుంచి వచ్చిన వీడియోలలో ఈ దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు.సమాచారం అందుకున్న రైల్వే అధికారులు, సహాయక బృందాలు హుటా హుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగు తున్నాయి. ఇప్పటివరకు ఆరుగురు మరణించినట్లు వార్తలు వస్తున్నాయి. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. నష్టం అంచనా వేయడంతో పాటు, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
బుధవారం, నవంబరు 05, 2025


# సేంద్రియ సాగుతో అధిక దిగుబడులు

వర్మీ కంపోస్టును విరివిగా వాడాలి
ఆధునిక సాంకేతిక తను అందిపుచ్చుకోండి
ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ
నవాబుపేట రైతు సేవ కేంద్రం, చెత్త నుండి సంపద తయారీ




కేంద్రం పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
వ్యవసాయంలో రసాయనాల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ పద్ధతులు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ రైతులకు సూచించారు. పెనుగంచిప్రోలు మండలం నవాబుపేట గ్రామ రైతు సేవ కేంద్రాన్ని, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నందిగామ ఆర్డిఓ కే. బాలకృష్ణతో కలసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ.... వ్యవసా యంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని సూచించారు. మట్టి పరీక్షలు (సాయిల్ టెస్ట్) తప్పనిసరిగా చేయించాలని, వాటి ఫలితాల ఆధారంగా అవసరమైన పోషకాలు అందించా లని చెప్పారు. వర్మీ కంపోస్ట్ వాడడం ద్వారా నేల సారం మెరుగవుతుందన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో పూర్తిస్థాయిలో వర్మీ కంపోస్టును తయారు చేయాలని ఆదేశించారు. తద్వారా ఇటు వ్యర్థాల నిర్వహణతో పాటు, అటు వ్యవసాయ రంగానికి లబ్ధి చేకూరుతుందని చెప్పారు. ఇంటి నుంచి చెత్త సేకరణ విధానం మరింత మెరుగవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, పంచాయతీ, వ్యవసాయ శాఖల సిబ్బంది, పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ ట్రైబ్ కమిటీలో లంబాడాలకు డైరెక్టర్లుగా అవకాశం ఇవ్వాలి

### జగ్గయ్యపేట నియోజకవర్గం గోర్బాయ్ సేవా సంఘం నేత బద్దు నాయక్ డిమాండ్



ప్రజాభూమి, జగ్గయ్యపేట
రాష్ట్ర ప్రభుత్వం ట్రైబ్ కమిషనర్ చైర్మన్ డైరెక్టర్ లను నియమిస్తూ జీవో ఇచ్చారని కానీ ఆ కమిటీలో లంబాడీలకు స్థానం కల్పించకపోవడం విచారకరమని జగ్గయ్యపేట నియోజకవర్గం గోర్బాయ్ సేవా సంఘం నేత బద్దు నాయక్ అన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వా నికి మరియు ముఖ్యమంత్రి వర్యులుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం షెడ్యూల్ ట్రైబ్ లంబాడి ప్రజలు చేయు విజ్ఞప్తి నీ తెలియజేశారు. షెడ్యూల్ ట్రైబ్ కమిషనర్ చైర్మన్ డైరెక్టర్ లను నియమిస్తూ జీవో నెంబర్ 155 విడుదల చేశారని సదరు జీవోలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లంబాడీలు 10 లక్షల జనాభా కలిగి ఉన్నవారికి కనీసం ఒక డైరెక్టర్ పోస్ట్ కూడా ఇవ్వకుండా చేయడం చాలా హేయమైన చర్య గా భావిస్తున్నట్లు జగ్గయ్యపేట నియోజకవర్గ గోర్బాయ్ సేవా సంఘం తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారు మైదాన ప్రాంతంలో నివసించేటటువంటి లంబాడీల కులస్తులను ఒకరినైనా మెంబర్ గా నియమించాలని, అది మీ పార్టీ వారినే నియమింప చేసి లం బాడి ప్రజల గౌరవాన్ని మన్న లు కూడా తెలుగుదేశం వారు పొందాలని కోరుకుంటున్నామన్నారు.అలా కానిపక్షంలో గిరిజన సోదరులు అయినటువంటి లంబాడీ సోదరులందరు మనస్థాపానికి గురి అయ్యే అవకాశం ఉంద న్నారు. రాష్ట్ర కమిటీలో సముచిత స్థానం ఇచ్చి లంబాడీల గౌరవాన్ని కాపాడాలని ఈ ప్రభుత్వానికి తెలియ చేసుకుంటున్నా మనీ కోరారు. .గత ప్రభుత్వం ఎస్టీ కమిషన్ సభ్యునిగా అనంతపురం జిల్లా వాసి అయినటువంటి వైద్య శంకర్ నాయక్ గారికి మెంబర్గా ఇచ్చి సముచిత స్థానం కల్పించారు అలాగే ఈ ప్రభుత్వం కూడా సముచిత స్థానం కల్పించి లంబాడీల గౌరవాన్ని పొందాలని కోరుకుంటున్నట్లు బద్దు నాయక్ ప్రభుత్వాన్ని కోరారు.

## ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి



### పరిధి దాటితే చర్యలు తప్పవు

ప్రజాభూమి,పులివెందుల
ఆర్ఎంపీ వైద్యులు రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, పరిధి దాటి వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ చిన్నయ్య ఆర్ఎంపి వైద్యులకు సూచించారు మంగళవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో పులివెందుల డివిజన్ పరిధిలోని ఆర్. ఎమ్. పిలకు పులివెందుల డివో చిన్నయ్య సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా అయన మాట్లాడు తూ పులివెందుల పరిధిలోని ఆర్ఎంపిలు అందరూ తమ పరిధి కి మించి వైద్యం చేయరాద ని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మాత్రమే తమ క్లీనిక్ లు నడుపుకోవాలని,ఇంజక్షన్, వేయరాదని, ఐ. వి ఫ్లూయిడ్స్ పెట్టరాదని, ఆంటిబయోటిక్స్, ఇవ్వరాదని తెలిపారు. అలాగే రూరల్ సి ఐ రమణ మాట్లాడుచు పరిధి దాటి తే చర్యలు తప్పవని తెలిపారు, ఆర్. ఎం. పి పేరు ముందు డాక్టర్ అని పెట్టారదని, ప్రథమచికిత్సా మాత్రమే చెయ్యాలని డీప్యూటీ డిఎంహెచ్వో ఖాజా మొహిద్దీ న్ తెలిపారు తెలిపారు. సమావేశం లో డెమో భారతి, ఆరోగ్యావిధ్యవిస్తరణాధికారి రమణమ్మ, పులివెందుల సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్, ఆర్ఎంపీలు పాల్గొన్నారు.

## గండి క్షేత్రంలో ఘనంగా అంజన్న పవిత్రోత్సవాలు



ప్రజాభూమి, చక్రాయపేట
రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో కార్తీకమాసం పురస్కరించుకుని భక్తి శ్రద్ధలతో స్వామివారి పవిత్రోత్సవాలు 3వ రోజు ఘనంగా కొనసాగుతున్నాయని ఆలయ అసిస్టెంట్ కమీషనర్ వెంకటసుబ్బయ్య, పాలకమండలి ఛైర్మన్ కావలి కృష్ణతేజ లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా 3వ రోజు ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి ల నేతృత్వంలో తిరుమ లకు చెందిన పాంచారాత్రాగమ పండితులు బీవీ రామానుజాచార్యులు వారి శిష్య బృందంచే వేద మంత్రోచ్చారణతో త్రికాల ఆరాధన, మాన్యుసూక్త హోమం,పంచముఖి హనుమాన్ మూల మంత్ర హోమం,పవిత్ర సమర్పణ, స్నపన తిరుమంజనం, లఘు పూర్ణాహుతి, లఘు పూర్ణాహుతి, సింధూర అర్చన, నివేదన, శాత్తుముర్రై,గోష్ఠి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అనంతరం భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి దర్శనార్ధం వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి మాజీ చైర్మన్ వెంకట స్వామి, సహాయ అర్చకులు రఘు స్వామి, వేదపారాయణదార్ రామ్మోహన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ లో జిల్లా స్థాయి ఎంపిక

- శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ
- పాఠశాల కరస్పాండెంట్ బి.చక్ర పాణి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె
వేంపల్లి ఉర్దూ పాఠశాలలో ఇటీవల నిర్వహించిన సైన్స్ చెకుముఖి టాలెంట్ టెస్ట్ మండల స్థాయి పోటీలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరిగాయి. ఈ పోటీలలో స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ, అద్భుతమైన ప్రదర్శనతో అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ పోటీలో తమ ప్రతిభతో రాణించి మొదటి మరియు రెండవ బహుమతులు సాధించడం ద్వారా జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులు ప్రతి రంగంలో తమ ప్రతిభను నిరూపిస్తూ పాఠశాల పేరు ప్రఖ్యాతులు పెంచుతున్నారని అన్నారు. ఈ విజయం వారు కష్టపడి చదవడం, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం ఫలితం అని పేర్కొన్నారు. అలాగే జిల్లా స్థాయి లోనూ మరింత ప్రతిభ కనబరచాలని విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, రాబోయే పోటీల్లో కూడా మంచి ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షించారు



## సైన్స్ పట్ల శాస్త్రీయ దృక్పథంతో మెలగాలి

- ఎంఈఓ వెంకట రామిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె
విద్యార్థులు సైన్స్ పట్ల శాస్త్రీయ దృక్పథంతో మెలగాలని ఎంఈఓ వెంకట రామిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటిలు నిర్వహించారు. అనంతరం ఎంఈఓ వెంకట రామిరెడ్డి, ఉర్దూ పాఠశాల హెచ్ఎం ప్రసాద్, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసులు, మండల కార్యదర్శి కేశవులు చేతుల మీదుగా విజేతలుగా నిలిచిన విధ్యార్థులకు మెమోంటో అందజేశారు. జన విజ్ఞాన వేదిక ఎంతో శ్రమ ద్వారా పాఠశాల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పోటిలు నిర్వహించి, విద్యార్థుల్లోని జిజ్ఞాస ని వెలికితీసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విభాగంలో మొదటి స్థానం జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాల, ద్వితీయ స్థానం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, తృతీయ స్థానం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు నిలిచారన్నారు.



## ధర్మవరం పట్టణ అభివృద్ధి దిశగా మరొక కీలక అడుగు!





### కదిరి గేటు నుండి గోరీల వరకు గ్రావెల్ పరచడం ప్రారంభం
### "ప్రజల సౌకర్యం కోసం రాత్రి పగలు శ్రమిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్"

ప్రజాభూమి ,ధర్మవరం
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ధర్మవరం పట్టణంలోని కదిరి గేటు నుండి గోరీల వరకు రహదారి మీద గ్రావెల్ పరచే పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులు రోడ్లు మరియు భవనాల శాఖ (ఆర్ అండ్ బి) ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఈ అభివృద్ధి పనులను మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ — "ధర్మవరం పట్టణ ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న రహదారి అభివృద్ధి పనులు ఇప్పుడు వేగంగా ముందుకు సాగుతున్నాయి. మంత్రి సత్యకుమార్ యాదవ్ పట్టణంలోని ప్రతి ప్రాంతంలో రహదారులు, డ్రైనేజీ, ఫ్లైఓవర్లు మరియు పౌర సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కదిరి గేటు నుండి గోరీల వరకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా జరుగుతున్న ఈ గ్రావెల్ పనులు పూర్తయిన తర్వాత ప్రజలకు ఎంతో సౌకర్యం కలుగుతుంది," అన్నారు. "కదిరి గేటు వద్ద నిర్మించబోయే కొత్త ఫ్లైఓవర్కు సంబంధించిన పలు సాంకేతిక, పరిపాలనా అంశాలు తుది దశకు చేరుకున్నాయి. త్వరలోనే ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి. ఈ ఫ్లైఓవర్ పూర్తయితే ధర్మవరం పట్టణ రవాణా వ్యవస్థ మరింత సులభతరం అవుతుంది. ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజల దీర్ఘకాలిక డిమాండ్ను తీర్చడానికి కట్టుబడి ఉన్నారని," హరీష్ బాబు అన్నారు.

## 18 లీటర్ల కల్లు స్వాధీనం



-నలుగురు అరెస్ట్

ప్రజాభూమి, హిందూపురం టౌన్
క్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మంగళవారం విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. హిందూపురం మండలం చౌళూరు గ్రామ పరిసరాల్లో అనిల్ అనే వ్యక్తి నుండి ఏడు లీటర్ల అనుమతి లేని కల్లును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే పరిగి మండలం శ్రీరంగరాజుపల్లి గ్రామ సమీపంలో నరసింహ మూర్తి అనే వ్యక్తి నుండి ఐదు లీటర్ల అనుమతి లేని కల్లు, కోనాపురం గ్రామ సమీపంలో గోవిందప్ప అను వ్యక్తి ఆరు లీటర్లు అనుమతి లేని కల్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగిందన్నారు. కాగా పాపిరెడ్డిపల్లిలో ఇమాం సాబ్ అనే వ్యక్తి 10 మద్యం షాట్ విస్కీ బాటిల్స్ కలిగి ఉండగా మొత్తం వాటిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. మొత్తం నలుగురు వ్యక్తులపై నాలుగు కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు సిఐ చెప్పారు. ఇకపోతే పులమతి కల్లు డిపో, గోళ్లాపురం కల్లు దుకాణంలో కల్లు నమూనాలను సేకరించామని, పరీక్ష నిమిత్తం చిత్తూరు ప్రయోగశాలకు పంపించినట్లు తెలిపారు.

కల్తీ కల్లు అరికట్టేలా కల్లు అమ్మకదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి, కల్తీ కల్లు విక్రయ దారుల మీద పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని, అలాగే కల్లుతాగే వారికి అవగాహన కల్పించి, కల్లు తాగడం వలన కలిగే అనారోగ్య, జీర్ణవ్యవస్థ మీద వాటి ప్రభావం, కల్లు మీద ప్రజలకు అవగాహన కల్పించినట్టు సీఐ తెలిపారు. అలాగే కల్తీ కల్లు కలిగ ఉన్నా, విక్రయించిని, తయారు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి.టీ.ఎఫ్ పుట్టపర్తి సీఐ హరికృష్ణ, ఎస్ఐలు, ఓం సింహ, ఫరూక్, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

-విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచడమే లక్ష్యం
-మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ఎంఈఓ గంగప్ప

ప్రజాభూమి, హిందూపురం టౌన్
విద్యార్థులు ప్రశ్నించేభ తత్వాన్ని ఆలోచించుకోవడంతో పాటు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఈటి రామ్మూర్తి లు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని అల్ హిలాల్ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శాస్త్రీయ విజ్ఞానంలో విద్యార్థులు ముందంజలో ఉండాలని, శాస్త్రీయ దృక్పతాన్ని అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. సైన్స్ పట్ల విద్యార్థులు ఆసక్తి పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ముఖ్యంగా మూఢనమ్మకాల నివారణకు జన విజ్ఞాన వేదిక ప్రజల్లో విస్తృతస్థాయిలో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం అందరూ కలిసి ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. మండల స్థాయి చెకుముకి పరీక్షల్లో ప్రైవేట్ విద్యాసంస్థల విభాగంలో దీప్తి పాఠశాలకు చెందిన విద్యార్థులు నాగ హర్షిత, సహస్ర, సాదిక్ లు విజేతలుగా నిలిచారు. ప్రభుత్వ పాఠశాల విభాగంలో ముద్దిరెడ్డిపల్లి బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సౌజన్య, విష్ణు ప్రియ, సౌమ్య లు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అక్బర్ షరీఫ్, జెవివి నాయకులు ఓబులేసు, మురళీమోహన్, ఉగ్రప్ప, నారాయణస్వామి, అబ్దుల్ హక్, సుధా, బాల గంగాధర్ నాయక్, చంద్ర, వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## కేజీబీవీలో బ్యూటీ, వెల్నెస్ పై విద్యార్థినులకు అవగాహన



ప్రజాభూమి,లేపాక్షి :
స్థానిక కస్తూరిబావిద్యాలయంలో బ్యూటీ, వెల్నెస్ పై విద్యార్థినులకు ప్రిన్సిపల్ నీలిమ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హెయిర్ స్టైల్, సెలూన్, గోర్లకు రంగులు అద్దడం, స్కిన్ అనాటమీపై ప్రయోగాత్మకంగా వివరించారు. మేకప్ ప్రోడక్ట్ లపై అవగాహన కల్పించారు. ఒకేషనల్ ట్రైనర్ రాధా రాణి వివిధ అలంకరణ లపై ప్రయోగాత్మక ంగా వివరించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కురాష్ క్రీడలలో ప్రతిభ చూపిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు





ప్రజాభూమి, పుట్లూరు
పుట్లూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ. నాగేష్ ,జి. నరేష్ లు అనంతపురంలో జరిగిన స్కూల్ గేమ్స్ లో కురాష్ క్రీడలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున యాదవ్, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, మండల ఎంఈఓ లు శ్రీదేవి, ప్రేమ్ కుమారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ చూపి జిల్లాకు ఖ్యాతి తీసుకురావాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది, బీసీహెచ్ డబ్ల్యు శివారెడ్డి, పూర్వ విద్యార్థులు గ్రామస్తులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ప్రజాభూమి
ఏలూరు, పశ్చిమగోదావరి 4
బుధవారం 5, నవంబర్ 2025

## ఘనంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నిట్టా గంగరాజు జన్మదినం



ప్రజాభూమి ప్రతినిధి – దెందులూరు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, వైసీపీ యువనేత జోగన్న పాలెం గ్రామానికి చెందిన ప్రముఖులు దెందులూరు జడ్పిటిసి నిట్టా లీలా నవకాంతం భర్త నిట్టా గంగరాజు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా దెందులూరు మాజీ శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, పోతునూరు గ్రామ సర్పంచ్ బోదుల స్వరూప్ , మేదిన రావుపాలెం గ్రామ సర్పంచ్ మనుబోలు వెంకట కనకదుర్గ రాజు, వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర, వైసీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని బాబు, వైసీపీ నాయకులు పళ్లెం ప్రసాద్, తేరా ఆనంద్, ముంగర సంజీవ్ కుమార్, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ విజయబాబు, ఉంద్రాజవరం ఎంపీటీసీ సున్నా నరేష్, గోపన్నపాలెం సర్పంచ్ కామ కుమార్ బాబు, ఎస్సీ సెల్ నాయకులు గంటా పండు, చుట్టు మాల బాలకృష్ణ, తదితర నాయకులు గంగరాజుకు కేక్ కట్ చేసి పలువురు వైసీపీ నాయకులు బొకేలను దండలను వేసి శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పుట్టినరోజును పురస్కరించుకొని ప్రముఖులు సోషల్ మీడియా ద్వారా ఫోన్ కాల్స్ ద్వారా గంగరాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రెండో రోజు పామాయిల్ రైతుల ఆందోళన

- తాత్కాలికంగా కాటా మూసివేత
- గెలల గ్రేడింగ్ విషయంలోనూ చర్చలు



ప్రజాభూమి ప్రతినిధి – కామవరపుకోట

మండల కేంద్రంలోని కొత్తూరు గాద్రేజ్ ఫామాయిల్ గెలల కాటా తూకంలో మోసం జరుగుతోందంటూ సోమవారం సాయంత్రం నుంచి రైతులు ఆం దోళన చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ ఆందోళన మంగళ వారం మధ్యాహ్నం వరకు కొన సాగింది. చివరకు గాద్రేజ్ ఫ్యాక్టరీ మేనేజర్ రామ్మోహన్‌రావుతో పాటు పలువురు అధికారులు వచ్చి ఆందోళన చేస్తోన్న రైతులతో విడతల వారీగా చర్చించారు. మంగళవారం కూడా కంపెనీ ఉద్యోగుల సమక్షంలోనే కాటా చెక్ చేసిన క్రమంలో టన్నుకు 10 కేజీలు తక్కువుగా చూపించిన విషయాన్ని రైతులు ఫ్యాక్టరీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే గెలల గ్రేడింగ్ విషయంలో ఫ్యాక్టరీ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతులు కాటాల వద్దకు తీసుకు వచ్చిన గెలలను ఏరేస్తున్నారని కూడా రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. చివరకు ఫ్యాక్టరీ అధికారులు కాటాను క్వాలిటీ అధికారులు, సేల్ ఆఫీసర్ సమక్షంలో తనిఖీ చేసి లోపాలు సరిచేసే వరకు మూసివేసి ఉంచాలని నిర్ణయించారు. రైతుల సమక్షంలో కాటాను పూర్తిగా వెరిఫై చేసి సీల్ వేశాక తిరిగి ప్రారంభించాలని రైతులు కోరారు. అప్పటి వరకు కాటాను మూసివేయడం జరుగుతుందని ఫ్యాక్టరీ అధికారులు స్పష్టం చేశారు. దీనిపై గురువారం స్థానిక ఫామాయిల్ రైతులు, పెద్దలు, అధికారుల సమక్షంలో సమావేశం నిర్వహిస్తారని విశ్వసనీయంగా తెలిసింది. గాద్రేజ్ కంపెనీ ఏరియా సేల్స్ మేనేజర్ మాట్లాడుతూ రైతులకు, ఫ్యాక్టరీ అధికారులకు మధ్య గెలల గ్రేడింగ్ అంశంతో పాటు కాటా అంశం.. రైతులకు సంబంధించిన అంశాలపై చర్చలు జరిగాయన్నారు. కాటా సరిచేసే వరకు రెండు రోజుల పాటు కాటాను ఆపివేస్తున్నామన్నారు.

## రసాయనికి ఎరువులు తగ్గించి కృత్రిమ ఎరువులను వాడుకోవాలి

**జనసేన జిల్లా అధికార ప్రతినిధి గడ్డమడుగుల రవికుమార్**

ప్రజాభూమి ప్రతినిధి – జీలుగుమిల్లి

రైతులు రసాయనికి విలువలను తగ్గించి ప్రస్తుత పరిస్థితులలో రైతులే నేరుగా కృత్రిమలను తయారు రైతులే నేరుగా కృత్రిమలను తయారు చేసుకోవాలని జిల్లా జనసేన అధికారి ప్రతినిధి గడ్డమడుగుల రవికుమార్ అన్నారు. జీలుగుమిల్లి మండలంలోని తన ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన బిఆర్సి సెంటర్ ను ఆయన ప్రారంభోత్సవం చేశారు. రైతులకు అందుబాటులో అగ్నిపత్ర గోపంచకం, కోడిగుడ్ల బెల్లం ద్రావకం, చాప కోడి గుడ్డు ద్రావకం, నిమ్మరసం వంటి ప్రకృతి ఎరువులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. మూడు షాపులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని రైతులు వాటిన సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఎం వెంకటేశ్వరరావు ఎం టి ఓబిలి శెట్టి గోపాల్ కృష్ణ ఓబిలి శెట్టి బిఆర్సి సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిర్మూలన నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవు

**డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు**



ప్రజా భూమి ప్రతినిధి – ఆకివీడు

ప్లాస్టిక్ నిర్మూలనపై ఆకివీడు మరియు ఉండి మండలాలకు చెందిన అధికారులతో తన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించిన శాసనసభ డిప్యూటీ స్పీకర్ మరియు ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణానికి హాని కలిగించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై చర్యలు చేపట్టినప్పటికీ పలు వ్యాపార సంస్థలు పట్టించుకోవడం లేదని, తమ వ్యాపారాల లాభం కోసం ప్లాస్టిక్‌ను ఇష్టారీతిన వాడుతున్నారని, ప్లాస్టిక్ లేనిదే జీవితం లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని,వారికి ఎన్ని సార్లు అవగాహన కల్పించినప్పటికీ మార్పు రావడంలేదని పదేచ్చుగా ప్లాస్టిక్ వస్తువులు, బ్యాగులను వినియోగిస్తున్నారని పలువురు నిపుణులు కూడా ప్లాస్టిక్‌ను వాడవద్దని చెప్పినప్పటికీ ప్రజలు కూడా పట్టించుకోవడంలేదని చిన్న వ్యాపారస్తుల నుంచి మొదలుకొని పెద్ద పెద్ద వ్యాపారులు ప్లాస్టిక్ బ్యాగులనే వినియోగదారులకు అంటగడుతున్నారని అన్నారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో చెత్త కన్నా ప్లాస్టిక్ బ్యాగులు, గ్లాసులు, వస్తువులు ఎక్కువగా కనబడడం గమనార్హం. ప్లాస్టిక్ నిషేధంపై ఎన్ని అవగాహన సదస్సులు, ప్రచారాలు చేపట్టినప్పటికీ వ్యాపారుల నుంచి స్పందన రావడంలేదని ఫంక్షన్ హాలులో కూడా ప్లాస్టిక్ వస్తువులను వాడుతున్నారని తినే అన్నం ప్లేట్ మొదలు కొని చేతులు కడుక్కునే గ్లాసుల వరకు ప్లాస్టిక్‌నే వాడుతుండడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. అయితే దీని వలన కలిగే హాని అంతా ఇంతా కాదు.ప్రాథమిక కారణం కాలువలు మూసుకుపోవడం, భూగర్భ జలాల కాలుష్యం మొదలైన వాటితో విచక్షణ రహితంగా ఉపయోగించే రసాయనాల వల్ల పర్యావరణ సమస్యలు ఉత్పన్నమవుతాయని, ప్లాస్టిక్ భూగర్భంలో కలిస్తే కొన్ని వేల సంవత్సరాలైనా అవి భూమిలోనే ఉంటాయి అని, దీంతో ప్రాణి కోటికి తీవ్రమైన హాని కలుగుతుందని, ప్లాస్టిక్ రహిత సమాజంగా మారాలనే ఉద్దేశంతో ప్లాస్టిక్ నిషేధించాలని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని అన్నారు. అందుకని ప్లాస్టిక్ నియంత్రణపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన నిర్ణయాలు తీసుకున్నాయని నిబంధనలు పాటించిన దుకాణాలపై పెనాల్టీ వేస్తామని అయినా తిరుగు తప్పు చేస్తే వారి దుకాణాలకు చెందిన అనుమతులు రద్దు చేస్తామని అధికారులకు రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

## మన గ్రామ పరిశుభ్రత మన అందరి బాధ్యత : దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని



ప్రజాభూమి ప్రతినిధి – దెందులూరు

దెందులూరు నియోజకవర్గం పరిధిలోని గ్రామాల్లో అభివృద్ధితో పాటు పరిశుభ్రతకు సైతం అధిక ప్రాధాన్యత ఇవ్వాలంటూ అధికారులకు సిబ్బందికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు.గాలాయగూడెం గ్రామంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఆనాటి రైతు సేవా కేంద్రం భవనంలో ప్రస్తుతం సచివాలయం నిర్వహిస్తున్నారని, అయితే ఆ భవనం నిర్మించిన అనతి కాలంలోనే అధ్వాన స్థితికి చేరుకోవడం, ఫ్లోరింగ్ పగిలిపోయి కుంగి పోయిందని, నిర్మాణంలో అక్రమాలు, అవకతవకలు జరిగాయనీ, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు ఎమ్మెల్యే కోరారు.ఈ సందర్భంగా గాలయగూడెంలోని సచివాలయ భవనాన్ని సందర్శించిన ఎమ్మెల్యే చింతమనేని దీనిపై అధికారులు సమగ్ర విచారణ చేసి తనకు నివేదిక అందించాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. గ్రామ పర్యటనల్లో భాగంగా మంగళవారం దెందులూరు మండలంలోని సోమవరప్పాడు, గంగన్నగూడెం, గాలాయిగూడెం , గోపన్నపాలెం గ్రామాల్లో ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న చెత్త మరియు వాడి పడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ గ్రామాలను పరిశుభ్రవవంతంగా ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామాల్లో చెత్త పేరుకుపోవడం వల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు, విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని అందువల్ల అధికారులు సిబ్బంది ప్రజలు స్వచ్ఛందంగా చొరవ చూపాలని తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లోని వీధి వ్యాపారస్తులు, దుకాణ దారులు, ప్రజలు కూడా తమ చెత్తను బహిరంగ ప్రదేశాల్లో , వీధుల్లో పడేయకుండా పంచాయతీ సిబ్బందికి సహకరిస్తూ గ్రామాలను పరిశుభ్రవంతంగా ఉంచేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అలా కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, గ్రామాలను చెత్త మయం చేస్తూ ప్రజల అనారోగ్యానికి కారణం అవుతున్న దుకాణదారులపై సైతం చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక కూటమి నాయకులు , పంచాయతీ, సచివాలయాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వట్లూరు సాయి త్రివేణి డైరీ ఫుడ్స్‌లో విజిలెన్స్ అధికారులు తనిఖీలు

- ఆహార భద్రత చట్టం ప్రకారం కేసు నమోదు
- గడువుతీరిన ఐస్ క్రీములు గుర్తించిన అధికారులు



ప్రజాభూమిప్రతినిధి – పెదపాడు

మహేష్, రీజినల్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారి, ఏలూరు ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, వట్లూరు గ్రామంలో గల ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో విజిలెన్సు, ఆహార తనికీ అధికారులు, తూనికలు కొలతల అధికారులు సంయుక్తంగా ఐస్ క్రీం తయారీ కేంద్రం అయిన మేస్సర్స్ సాయి త్రివేణి డైరీ ఫుడ్స్ నందు తనిఖీ చేయగా షాపు నందు తనిఖీలు నిర్వహించారు.గడువు తీరిన 3 రకాల ఐస్ క్రీములను గుర్తించి, ఒక ఐస్ క్రీం నమూనా సేకరించి విశ్లేషణ కొరకు ల్యాబ్ నకు పంపించినట్లు తెలిపారు. ఆహారభద్రత చట్టం ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. ప్యాకింగ్ లైసెన్స్ లేకుండా ప్యాకింగ్ చేయడం మరియు ఎటువంటి ధృవీకరణ లేనటువంటి రెండు కాటాలను గుర్తించి తూనికలు కొలతలు చట్ట ప్రకారం మొత్తం 3 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు ఈ తనిఖీల నందు విజిలెన్సు ఎస్ఐ కె.నాగరాజు, తూనికలు కొలతల అధికారి, ఏలూరు జీ.వి.ప్రసాద్, ఆహార తనికీ అధికారి కె.రామరాజు మొదలైన వారు ఈ తనిఖీల్లో పాల్గొనడం జరిగినట్టు తెలిపారు.

## హుండీలో డబ్బు దోపిడీ

ప్రజాభూమి ప్రతినిధి – కుక్కునూరు

కుక్కునూరు మండలం చీరవల్లి గ్రామ శివారులోని పేరంటాల అమ్మ గుడిలో అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఇనపరాడితో తాళం బద్దలు కొట్టి హుండీలో ఉన్న సుమారు 1500 రూపాయలను దొంగలిచ్చినట్లు తాండ్ర సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు ఆ సంఘటన స్థలానికి చేరుకొని ఆ గుడి పరిహాప్రాంతాన్ని పరిశీలించి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## జాతీయ సమైక్యతకు స్ఫూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్

- ప్రజలంతా జాతీయ ఐక్యతా భావంతో మెలగాలి
- 31 అక్టోబర్ నుంచి నవంబర్ 25 వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు
- కేంద్ర క్రీడలు, యువజన సంక్షేమం, మై భారత్ ఏలూరు జిల్లా సంచాలకులు భారత్, యువజన అధికారి సుంకర రాము




ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు

జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్దార్ ఏ 150 లో భాగంగా దేశవ్యాప్తంగా అతిపెద్ద ప్రచార యాత్ర డిజిటల్ దశను ప్రారంభించటం గర్వంగా ఉందని కేంద్ర క్రీడలు, యువజన సంక్షేమం, భారత్, జిల్లా యువజన అధికారి సుంకర రాము తెలిపారు.నగరంలోని స్థానిక మై భారత్ ఆఫిస్ పోలువారి స్ట్రెట్ లక్ష్మి వరపు పేట ఏలూరు, నందు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నిర్వహించే ప్రత్యేక ప్రచార కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం జిల్లాలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మై భారత్ భారత్, జిల్లా యువజన అధికారి సుంకర రాము మాట్లాడుతూ భారత చరిత్రలో ఇంతకుముందెన్నడూ లేనివిధంగా సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజైన 31 అక్టోబర్ నుంచి నవంబర్ 25 వరకు అతి పెద్ద ప్రచారయాత్ర నిర్వహించడం జరగుతుందన్నారు. యువతలో ఐక్యత, దేశభక్తి భావాన్ని పెంపొందించే విధంగా అక్టోబర్ నెలలో దేశవ్యాప్తంగా అన్నిరాష్ట్రాలు, జిల్లాలలో సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏలూరు జిల్లా లో త్వరలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా (భారత ఉక్కు మనిషి)గా భారతీయ ఐక్యతను చాటి చెప్పే విధంగా ఆయన చేసిన త్యాగాలను మరువలేమన్నారు. జడ్పీ సి ఈ ఓ శ్రీ హరి మాట్లాడుతూ భారత్‌లో భాగంగా స్థానిక సంస్కృతి, వైవిధ్యాలను ప్రతిబింబించే విధంగా పట్టణాలు, గ్రామాలలో ఈ నెల 31 నుండి నవంబర్ 25 వరకు పాదయాత్రలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా యోగా, ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, మత్తు రహిత భారత ప్రతిజ్ఞలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రచారయాత్రలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రదర్శన నిర్వహిస్తామని, స్వచ్ఛత డ్రైవ్ లు, మై భారత్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ క్యాడెట్స్ , ఎన్ఎస్ఎస్ యువత చురుకుగా పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో బిజెపి డిస్టిక్ జనరల్ సెక్రెటరీ నాగ సురేష్, తదితరులు పాల్గొన్నారు

## స్వామివారి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం పూర్వ జన్మ సుకృతం

ప్రజాభూమి – కామవరపుకోట

కామవరపుకోట శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి వారి ఆలయంలో శ్రీ వీరభద్ర అన్న దాన కార్యక్రమంలో పాల్గొనడం పూర్వ జన్మ సుకృతం అని జిల్లా టిడిపి నాయకులు మద్ది పోటీ నాగలింగేశ్వరరావు అన్నారు. కమిటీ ఆధ్వర్యంలో మాల ధారణ చేసిన స్వాములకు జరుగుతున్న బిక్షా కార్యక్రమాలు మంగళవారం నాటికి 33 వ రోజుకు చేరుకున్నాయి. 33 వ రోజు బిక్షలను రామన్నపాలెం గ్రామానికి చెందిన మద్ది పోటి నాగలింగేశ్వరరావు స్వామి పీఠం స్వాముల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ బిక్షా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్ది పోటీ నాగేశ్వరరావు స్వాముల వద్దన కార్యక్రమంలో పాల్గొన్నారు. దైవ సంకల్పంతో పనిచేస్తే ఏ పని ఆగదన్నారు. దీనికి నిదర్శనమే ఈ భిక్షా కార్యక్రమాలు అన్నారు. అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న భిక్షా కార్యక్రమానికి మంచి పేరు వచ్చిందని, దానికి కారకులైన సభ్యులను అభినందించారు. అయ్యప్ప మాల ఎంతో శ్రేష్టమైనదని, మాల ధారణ చేసిన స్వాములు నియమ నిషాలతో పూజలు చేసి, శబరిమల యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు కడిపి పాపారావు, మారం రమేష్, బొల్లు సత్యానారాయణ, నండూరి ప్రభాకర్, కానూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# భారత్‌లో పెట్టుబడులకు అపార అవకాశాలు

**నార్వే వ్యాపారవేత్తలతో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్**



ప్రజాభూమి ఏలూరు జిల్లా ప్రతినిధి

నార్వే అధికారిక పర్యటనలో ఉన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సహా ఏడుగురు సభ్యుల భారత ఎంపీల బృందం సోమవారం, మంగళ వారంలలో అనేక ప్రత్యేక కార్యక్రమాలు, సదస్సులలో బిజీ బిజీగా పాల్గొన్నారు. సోమవారం ఉదయం రాజధాని ఓస్లోలోని ఇన్స్టిట్యూట్ ఫర్ సోషల్ రీసెర్చ్ భవనంలో "సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ జెండర్ ఈక్వాలిటీ" వారు నిర్వహించిన "లింగ సమానత్వం లో నార్వే ప్రయాణం" అనే ప్రత్యేక కార్యక్రమంలో భారత ఎంపీల బృందం పాల్గొన్నారు. మధ్యాహ్నం నార్వే ఇండియా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో భారత్ తో ఇప్పటికే వాణిజ్య సంబంధాలు కలిగి ఉన్న పలువురు వ్యాపారవేత్తలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్ లో పెట్టుబడులకు గల అవకాశాలను నార్వే పారిశ్రామికవేత్తలకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు. 140 కోట్లకు పైగా జనాభా ఉన్న భారత మార్కెట్ పై దృష్టి పెట్టాలని నార్వే పారిశ్రామికవేత్తలను ఎంపీ కోరారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో నార్వే డైరెక్టర్ ఫర్ చిల్డ్రన్ యూత్ అండ్ ఫ్యామిలీ ఎఫైర్స్ వారు నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సులో ఎంపీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లింగ సమానత్వం కోసం నార్వే అనుసరించిన విధానాలు, అందులో ఎదురైన సవాళ్లు, అమలుచేస్తున్న చట్టాలపై నార్వే అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా భారత బృందానికి వివరించారు. పర్యటన మూడో రోజు మంగళవారం భారత ఎంపీలు నార్వే పార్లమెంట్ ను సందర్శించారు. దేశ పార్లమెంట్ లో వివిధ సభా సంఘాలతో సమావేశమయ్యారు. విదేశీ వ్యవహారాలు, సాంస్కృతిక, రక్షణ, పరిశ్రమలకు చెందిన స్టాండింగ్ కమిటీ సభ్యులతో జరిగిన సమావేశాల్లో పాల్గొన్న పుట్టా మహేష్ కుమార్ బృందం, పార్లమెంట్ సమావేశాలు జరిగే తీరును సభా గ్యాలరీల నుండి వీక్షించారు. నార్వేయన్ ఏజెన్సీ ఫర్ డెవలప్మెంట్ ( ఎన్ఓఆర్ఎడి) ఆధ్వర్యంలో డిజిటల్ పబ్లిక్ గూడ్స్ అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో భారత ఎంపీల బృందం పాల్గొంది. ఈ సమావేశంలో మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ డిజిటలైజేషన్ ద్వారా భారతదేశంలో అమలు చేస్తున్న సేవలను వివరించారు.

## రామసింగవరం గ్రామంలో పేకాట రాయుళ్లు అరెస్ట్

**ద్వారక తిరుమల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు**



ప్రజాభూమి ప్రతినిధి – ద్వారకా తిరుమల

ఏలూరు డిఎస్పి డి శ్రావణ్ కుమార్ ఆదేశాలపై భీమడోలు సిఐ యు జే విల్సన్ యొక్క ఆధ్వర్యంలో ద్వారక తిరుమల ఎస్ఐ సుధీర్ కి రాబడిన సమాచారం మేరకు ఎస్ఐ సిబ్బందితో కలిసి ద్వారక తిరుమల మండలం రామసింగవరం గ్రామం శివారులో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 07 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 19 మోటార్ సైకిల్స్ రూ.20,200ను స్వాధీనం చేసుకొని వారిపై ద్వారక తిరుమల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ద్వారక తిరుమల ఎస్ఐ సుధీర్ మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు అనగా కోడి పందాలు, పేకాట లు నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని, ఎవరైనా కోడిపందాలు గాని పేకాట లు నిర్వహిస్తున్నటువంటి సమాచారాన్ని డయల్112కు గాని లేదా ద్వారకతిరుమల ఎస్ఐ ఫోన్‌నెంబర్ 9440796653నకు సమాచారం అందించిన ఎడల చట్ట ప్రకారం జూదరులపై చర్యలు తీసుకుంటామని సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 5

బుధవారం , 5 నవంబర్, 2025


## న్యాయవాది చాంబర్ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### హాస్టల్ విద్యార్థులకు పాదరక్షలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట ప్రజాభూమి ప్రతినిధి.**



కాకినాడ జిల్లా జగ్గంపేట గోకవరం రోడ్ లోని శివ పార్వతి ఫంక్షన్ హాల్ వద్ద న్యాయవాదులు వేగి భద్రం, గవర సుధాకర్, బలబద్రుని కామేష్ ఏర్పాటు చేసిన న్యాయవాది చాంబర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశిష్టతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. అనంతరం న్యాయ వాదులు ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమం ఎమ్మెల్యే నెహ్రూ పాల్గొని హాస్టల్ విద్యార్థులకు పాదరక్షలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట టౌన్ లో యువ న్యాయవాదులు న్యాయవాది చాంబర్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని, అది నా చేతుల మీదుగా ప్రారంభించడం మరింత ఆనందంగా ఉంద ని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పాం(ద)ంకి రాంబాబు, పైడిపాల సూరిబాబు, వేములకొండ జోగారావు, సర్వసిద్ధి లక్ష్మణరావు, కంటే రామారావు, మండపాక అప్పన్న దొర, పీలా మహేష్, అరటా పోలీస్, జనసేన ఎంపీటీసీ దొడ్డ శ్రీను, కడిమిశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై పవిత్ర కార్తీక మాసం పౌర్ణమి గిరిప్రదక్షిణ నేడే

### ఇంద్రకిలాద్రి పై కోటి దీపోత్సవం...

**ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం**



ఇంద్రకీలాద్రిపై పవిత్ర కార్తీక మాసం లోకార్తీక పౌర్ణమి రోజున ఇంద్రకీలాద్రిపై కోటి దీపోత్సవం జరగనుంది. నవంబర్ 5 సాయంత్రం 5 గం.ల నుంచి కోటి దీపోత్సవ కార్యక్రమం జరుగుతుంది. ఇంద్రకీలాద్రి అంతటా శివాలయంలో ఆలయ పరిసరాలన్ని కార్తీక దీపాలతో కనువిందు చేస్తాయి. చూసిన వారి పాపాలు తొలగిపోతాయి వారిని పవిత్రులను చేస్తాయి. భక్తులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చునుఈ దీపాలను వీక్షించిన సకల పాపాలు తొలగును, నవంబర్ 5 న పవిత్రమైన కార్తీక పౌర్ణమి సందర్భంగా ముందుగా ఉదయం 5.40 కు గిరీ ప్రదక్షిణ కార్యక్రమం ఉంటుంది. సాయంత్రం 5 గం.ల నుంచి కోటి దీపోత్సవాలు. రాత్రి 7 గం.లకు ఇంద్రకీలాద్రి శివాలయం మల్లేశ్వర స్వామి ఆలయంలో జ్వాలా తోరణం మొదలవుతుంది. భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ పవిత్ర జ్వాలాల మంటల కింద నుంచి స్వామి అమ్మవారి మూర్తులను తీసుకొని వెళతారు. అనంతరం భక్తులకు ఈ పవిత్ర తోరణల కింద నుంచి వెళతారు. ఒక్కసారి ఇది దాటితే నరకము వెళ్లే అవకాశం ఉండదు, వారికి నరక బాధలు ఉండవు. భక్తులు అందరూ నవంబర్ 5 న ఈ 3 కార్యక్రమాలలో పాల్గొనగలరు కోటి దీపోత్సవం జ్వాలా తోరణం గిరీ ప్రదక్షిణ చేయవలసిన ఉంటుంది.

## ఓడలరేవులో రచ్చబండ కోటి సంతకాలు సేకరణ

### కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్

**ప్రజా భూమి అమలాపురం ప్రతినిధి**



అమలాపురం నియోజకవర్గంఅల్లవరం మండలం, ఓడలరేవు గ్రామం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని అమలాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ స్వామి ఆధ్వర్యంలో "రచ్చబండ" కార్యక్రమం రూపంలో నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమం లో పాల్గొన్నఅల్లవరం మండల అధ్యక్షులు కొనుకు బాపూజీ .మధుర ఉమామహేశ్వరరావు ,వైస్ ఎంపీపీ ముత్యాల రామకృష్ణ ,మధుర శేఖర్ .తిక్క ప్రసాద్,పల్లి జేమ్స్ ,సాధనల శ్రీను ,దేవరపల్లి నరేష్ .పెచ్చెట్టి బాబ్జీ ,పెచ్చెట్టి వెంకటేశ్వ రావు ,బల్ల శ్యామ్ ,విసనాధపుల కామేశ్వర రావు ,పోతుల మురళి ,మధుర చాణక్య ,నల్లి వెంకటరమణ , తదితరులున్నారు,

## పిఠాపురం లో జిఎస్ఎల్ మరియు ఎన్ఈ ఓ సంస్థల ఆధ్వర్యంలో మెగా దంత ఆరోగ్య శిబిరం

**ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం**



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలోని సూర్యారాయ విద్య గ్రంధాలయంలో ఈ రోజు మెగా దంత ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం జిఎస్ఎల్ మరియు ఎం ఈ ఓ సంస్థల ఆధ్వర్యంలో, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 2న ప్రారంభమైన "మెగా దంత ఆరోగ్య సర్వే" భాగంగా జరిగింది. గత రెండు నెలలుగా పిఠాపురం నియోజకవర్గంలోని గ్రామాల్లో విస్తృతంగా దంత ఆరోగ్య సర్వేలు నిర్వహించబడ్డాయి. ఈ రోజు జరిగిన శిబిరంలో సుమారు 75 మంది వృద్ధులు పాల్గొని ఉచిత పళ్ల సెట్ల కోసం ప్రాథమిక పరీక్షలు మరియు కొలతల ప్రక్రియ పూర్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డా. గంటా సునీల్ ప్రిన్సిపాల్, జిఎస్ఎల్ డెంటల్ కాలేజ్, డా. బుర్ర దివ్య రాజ్ డైరెక్టర్, ఎన్ ఈ ఓ ఇన్స్టిట్యూట మరియు డా. హరికృష్ణం రాజు క్యాంపు కోఆర్డినేటర పాల్గొన్నారు. డా. బుర్ర దివ్య రాజ్ ఆధ్వర్యంలో సుమారు 20 మంది వైద్య బృందం ఈ శిబిరంలో సేవలందించింది. ప్రాథమిక ప్రక్రియ పూర్తి చేసిన వృద్ధులకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేరుమీద ఉచిత పళ్ల సెట్లు అందజేయబడతాయి అని

డా. దివ్య రాజ్ ప్రకటించారు. కార్యక్రమం అనంతరం శతజయంతి సందర్భంగా, ఆర్ ఎస్ ఎస్ గోదావరి విభాగ కుటుంబ ప్రభోధన్ ప్రతినిధి రామచంద్ర రావు గారు ఇంటింటికి ర్ స్ స్ సందేశాన్ని చేరవేసే కరపత్రాలను శిబిరంలో పాల్గొన్న వైద్యులకు అందజేశారు. ఈ కార్యక్రమం పిఠాపురం ప్రాంత ప్రజలలో విశేష స్పందన రాబట్టింది. నియో సంస్థలు "చిరునవ్వులు పంచుతూ – గ్రామ దంత ఆరోగ్యాన్ని కాపాడుతూ" అనే నినాదంతో ఈ ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలిసిన సంపరాస్ మల్టీ కాంట్రాక్టర్ సంపర సుధాకర శ్రీ వినాయక్ వర్మ.

### చిల్లంగిలో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న సుధాకర్ శ్రీ వినాయక్ వర్మను అభినందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.

**జగ్గంపేట, ప్రజాభూమి ప్రతినిధి**



జగ్గంపేట, స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోసంపరాస్ మల్టీ కాంట్రాక్టర్ ప్రైవేట్ సంపరాస్ ఏసియా లిమిటెడ్ .అధినేత సంపర సుధాకర్ శ్రీ వినాయక్ వర్మ జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ సంపర సుధాకర్ శ్రీ వినాయక్ వర్మ జగ్గంపేటని యోజకవర్గం, కిర్లంపూడిమండలంచిల్లంగి వెంకటేశ్వర స్వామి ఆలయానికి 40 లక్షల రూపాయలతో అన్నదాన సత్రం నిర్మించారని, చిల్లంగి గుబ్బాలమ్మ గుడికి 10 లక్షల రూపాయలతో వెండి కిరీటం చేయించారని చిల్లంగి అష్టలక్ష్మి గుడికి ప్రతిష్ట నిమిత్తం పదిమంది అమ్మవార్లకు 12 లక్షల రూపాయలతో బంగారు మంగళసూత్రములు చేయించారని హైదరాబాద్ లో స్థిరపడి ప్రపంచవ్యాప్తంగా కన్స్ట్రక్షన్, బిల్డర్స్ వ్యాపారాలు నిర్వహిస్తూ పుట్టిన ఊరికి సేవ చేయాలని చల్లంగి గ్రామానికి దైవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంపర సుధాకర్ శ్రీ వినాయక్ వర్మ అభినందనీయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చదరం చంటిబాబు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, కాళ్ళ వెంకటేష్, నీలగిరి కాశీ , రామకృష్ణ మాస్టారు, తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ కాంటీన్ లో అన్నదానం చేసిన తుమ్మలపల్లి రమేష్

### తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం నిర్విరామంగా నిర్వహణ

**జగ్గంపేట ప్రజాభూమి ప్రతినిధి**



జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్య నారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈరోజు ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను మా పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ని స్ఫూర్తి గా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈరోజు డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట టౌన్ అధ్యక్షులు గవర సుధాకర్, రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను,మాదారపు వీరబాబు,ఉప్పలపాడు జనసేన నాయకులు అంకం ఓం కృష్ణ, సత్తి సోమరాజు, కాండ్రేగుల జనసేన నాయకులు గంధం శ్రీను, గోవిందపురం జనసేన నాయకులు తుమ్మల మనోజ్,. గోపాలపురం కనకరాజు, శ్రీమన్నారాయణ ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు

## స్వదేశీ వస్తువుల వాడకం వినియోగం ద్వారానే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యం...

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్

**ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు**



స్వదేశీ వస్తువుల వాడకం వినియోగం ద్వారానే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యమని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్ అన్నారు. ప్రతిపాడు మండలం ఇన్చార్జి కంద వీరస్వామి అధ్యక్షతన మంగళవారం ప్రతిపాడు గ్రామంలో జరిగిన బిజెపి ప్రవాస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రవికిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవికిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ సూచన మేర మండలంలో చేయవలసిన వివిధ కార్యక్రమాల గురించి మండలంలోని ముఖ్య నాయకులతో చర్చించారు అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేర దేశవ్యాప్తంగా స్వదేశీ వస్తువుల వినియోగంపై వాడకంపై ప్రజలకి ఇంటింటికి వెళ్లి అవగాహన చేసే కార్యక్రమం దేశవ్యాప్తంగా పార్టీ చేస్తోందని దానిలో భాగంగానే ప్రత్తిపాడు మండలంలోని ప్రతి గ్రామంలో కరపత్రాల పంపిణీ డోర్ స్టిక్కర్ ఇవ్వటం జరుగుతుందని వివరించారు. ప్రత్తిపాడు గ్రామంలో కొందరి ఇళ్ళకు వెళ్లి కరపత్రాలు అందజేసి స్వదేశీ వస్తువుల్ని వాడతాను ప్రోత్సహిస్తాను అన్న స్వదేశీ స్టిక్కర్ ని అంటించారు. జిల్లా కిసాన్ మచ్చ అధ్యక్షులు సింగిల్ దేవి సత్తిరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు కట్ట వెంకటరమణ ఎస్ శ్రీనివాస్ అధ్యక్షులు తమస్ విజయ్ జిల్లా ఉపాధ్యక్షురాలు తేజ మూరు?ల ఒకసారి రామకృష్ణ మండల కార్యదర్శి అడపా కృష్ణ ఇంకా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## ఆదివాసి చట్టాలు, హక్కుల పరిరక్షణ కోసం భవిష్యత్తు కార్యాచరణ

### ( ఆదివాసి గిరిజన సంఘం )

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం**



ఆదివాసి చట్టాలు ఆదివాసి హక్కుల వాటి రక్షణ గురించి చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను నిర్ణయించడానికి, ఈనెల 9న జరిగే మండల మహాసభను నిర్వహిస్తున్నామని, ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ అన్నారు. మంగళవారం కుంజా కళ్యాణ్ అధ్యక్షతన కుంజావారి గూడెం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పూనెం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ మండల మహాసభకు ఆదివాసీ నిరుద్యోగ యువత ఆదివాసి ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఆదివాసి చట్టాలు రాష్ట్రంలో కేంద్రంలో గెలిచినటువంటి ప్రభుత్వాలు ఆదివాసి ప్రజలకు నష్టం చేసే విధానాలను అవలంబిస్తున్నారని, దీనివల్ల ఆదివాసులకు తీవ్రమైన నష్టం చేకూరుస్తున్నారనీ అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వాలు ఆదివాసుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తే రానున్న కాలంలో బలమైన ఆదివాసి ఉద్యమాలు చేపట్టి ఈ ప్రభుత్వాన్ని ఎండగడతామనేసి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సోయం చినబాబు, జల్లి సత్యనారాయణ, కుంజ రాజయ్య, రవ్వ బుజ్జి, కుంజ బుజ్జి, మోసం సత్యనారాయణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చెకుముకి పరీక్షల్లో వివిఎస్ విద్యార్థికి బహుమతి

**యు.కొత్తపల్లి ప్రజాభూమి**



చెకుముకి సంబరాల్లో వివిఎస్ విద్యార్థికి మొదటి బహుమతి వచ్చినట్లు వీవీఎస్ విద్యాసంస్థల అధినేత అనిశెట్టి కృష్ణారెడ్డి తెలిపారు యు కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమ వారం నిర్వహించిన 2025 సంవత్స రానికి సంబంధించి చెకుముకి సంబ రాల్లో వివిఎస్ విద్యాసంస్థల్లో తొమ్మిదో తరగతి జ్ఞానగమ్యకు మండల స్థాయిలో మొదటి బహుమతి వచ్చినట్లు తెలిపారు. అలాగే కొంతమంది విద్యార్థులకు వివిధ బహుమతులు పొందగా గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయిలోనిర్వహించి చెకుముకి పరీక్షల్లో పాల్గొంటారని తెలిపారు.

## టీడీపీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం


### ( బొర్రా నరేష్ )



**ప్రజాభూమి, వి.ఆర్.పురం.**

తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని మీకు అందుబాటులో ఉంటామని, టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ మండల కమిటీ తరపున కార్యకర్తలకు హామీ ఇచ్చారు. మండలంలోని చిన్నమట్టపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ మాట్లాడుతూ విఆర్పురం మండలంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపన జరిగిన దగ్గర నుంచి చిన్న మట్టపల్లి గ్రామం పార్టీకి అండగా నిలిచిందని, అటువంటి గ్రామంలో కార్యకర్తల మీటింగ్ పెట్టడం నాకు చాలా సంతృప్తిగా ఉందని ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, గ్రామ శాఖ అధ్యక్షులు బాగుల మరిడి, గొంది చంద్రయ్య, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సవలం రాజు, బొర్రా నరసింహారావు, ముత్యాల సిద్ధార్థ, పాయం రామారావు, పార్లమెంట్ రైతు కార్యదర్శి కోట్ల బాలయ్య, కోట్ల శ్రీను, ముత్యాల చంద్రశేఖర్, బింగి విష్ణు, ఎస్సీ సెల్ కార్యదర్శి గోలి సత్యనారాయణ, గ్రామ పటేల్ ముత్తయ్య, జోగారావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ తాత్కాలిక సహాయం




**అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి.**

మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఒరిస్సా స్టేట్ బ్రాంచ్ మానవతా సేవా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబాలకి తాత్కాలిక సహాయంగా 1500 తార్పలినులు, ప్లాస్టిక్ బకెట్లు 1000, ప్లాస్టిక్ ముగ్గులు 1000, ఉలెన్ దుప్పట్లు 600 10000 పండ్ల జ్యూస్ ప్యాకెట్లు (200ml) పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్. తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు యార్లగడ్డ దశరధ రామారావు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఒరిస్సా బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ అశోక్ కుమార్ మహంతి, స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి పిఎస్ శర్మ పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహుని మహా శాంతి హోమం

**సఖినేటిపల్లి, ప్రజాభూమి ప్రతినిధి.**

"మొంథా" తుఫాన్ ఉధృతి నుండి అంతర్వేది పరిసర గ్రామాలను అనూహ్యంగా రక్షించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామికి కృతజ్ఞతగా శాసనసభ్యులు దేవ వరప్రసాద్ తలపెట్టిన మహా శాంతి హోమం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు మహా శాంతి హోమంలో పాల్గొని స్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## కాట్రావులపల్లి లో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.



**జగ్గంపేట, ప్రజాభూమి ప్రతినిధి**

కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కాట్రావులపల్లి గ్రామంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కాట్రావులపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముందుగా షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం అన్నదానం నిర్వహించడానికి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అన్నదానానికి షెడ్డు, భక్తులకు మరుగుదొడ్లు నిర్మించారు. అనంతరం జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా కనకదుర్గ ఆలయానికి స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన ఎమ్మెల్యే నెహ్రూ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఈరోజు మానవ సేవతో పాటు మాధవ సేవ నిర్వహించమని అన్నారు. కాట్రావులపల్లి గ్రామం నన్ను ఎప్పుడు ఎంతో అభిమానిస్తూ ఉంటుందని ఈ గ్రామానికి అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నానని ప్రధానంగా నాగేశ్వరరావు చెప్పినటువంటి శ్రామిక నగర్ కాలనీకి సిమెంట్ రోడ్డులు, కాట్రావులపల్లి మెయిన్ రోడ్డు సిమెంట్ రోడ్డు రామేశ్వరంపేట వరకు తారు రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. కాట్రావులపల్లి లో మంచినీటి ఎద్దడిని తీర్చి గోదావరి నీళ్లు తీసుకొచ్చి ప్రతి ఒక్కరికి శుద్ధి చేసిన మంచినీరు సంవత్సరం తిరిగేసరికి అందించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఎప్పుడు ప్రజ ఉజోపకారమైన పనులు చేయించడానికి ముందుండే వ్యక్తి ముసిరెడ్డి నాగేశ్వరరావు అని అదే లీడర్ యొక్క లక్షణం అని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న జగ్గంపేట నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇరిగేషన్ ప్రాజెక్టులకు శాంక్షన్ ఇచ్చిన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణి బాబు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, సుంకర సీతారామయ్య, కంటే రామారావు, బిక్కిన బాబి, పిలా మహేష్, పోలినాటి ధర్మానందకుమారి, ఎల్లాటి అమ్మాజీ, అధిక సంఖ్యలో కాట్రావులపల్లి గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి యోగ పోటీలకు కేజీబీవీ విద్యార్థులు



ప్రజాభూమి,లేపాక్షి: మండల కేంద్రానికి సమీపంలోని కస్తూరిబా విద్యాలయ విద్యార్థినిలు రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ నీలిమ తెలిపారు. మంగళవారం అండర్ 17 బాలికల విభాగంలో అనంతపురం ఆర్ డి టి స్టేడియంలో రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక జరిగింది. ఈ పోటీల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న హిమబిందు, వైష్ణవి లు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. బాపట్లలో జరిగే రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో ప్రతిభ కనపరచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నీలిమ మాట్లాడుతూ, కేజీబీవీ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో జరిగే యోగా పోటీలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తామని తెలిపారు.

## రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తికి తీవ్రగాయాలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం సమీపంలోని దేవరపల్లి వద్ద రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి తీవ్ర గాయాలకు గురైనట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ శశికుమార్ తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తి తీవ్ర గాయాలకు గురై రైల్వే ట్రాక్ పై పడి ఉన్నట్లు సమాచారం రావడంతో సంఘటన స్థలాన్ని చేరుకుని పరిశీలించడం జరిగిందన్నారు. అయితే ఆయన నుండి ఎలాంటి ఆచూకీ లభ్యం కాకపోవడంతో చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. తీవ్ర గాయాలకు గురైన వ్యక్తి ఆనవాళ్లు గుర్తించగలిగిన వ్యక్తులు హిందూపురం రైల్వే పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని శశికుమార్ కోరారు.

## అర్హత కలిగిన వారందరికీ ఇంటి సౌకర్యం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మున్సిపల్ పరిధిలో అర్హత కలిగిన వారందరికీ ఇంటి నిర్మాణాలు చేయించి ఇవ్వడం జరుగుతుందని హిందూపురం పార్లమెంట్ మీడియా కన్వీనర్ చంద్రమోహన్ యాదవ్ తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు మోతుకుపల్లిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మోతుకపల్లిలో రెవెన్యూ సిబ్బందితో కలిసి ఇంటి పట్టాలకు సంబంధించి (ఇల్లు ఉండి ఇంటికి ఏ ఆధారం లేని వాళ్లకు పొజిషన్ సర్టిఫికేట్ సర్టిఫికెట్ అందజేసేందుకు లబ్ధిదారుల గుర్తింపు చర్యలు చేపట్టారు. ఎన్నో ఏళ్లుగా ఇల్లు ఉండి దానికి సంబంధించి ఎలాంటి ఆధారం లేని వారికి అర్హత క్రమంలో పొజిషన్ సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాంటి కుటుంబాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో రామిరెడ్డి, రాజు, సచివాలయ,సిబ్బంది, వీఆర్వో పాల్గొన్నారు.

## సీఏ ఫలితాల్లో రంజిత్ రెడ్డి ప్రతిభ

### -తొలి ప్రయత్నంలోనే ఉత్తీర్ణతపై అభినందనలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఇటీవల విడుదలైన గ్రూప్ -1 చార్టెడ్ అకౌంటెంట్ ఫలితాలలో హిందూపురం రూరల్ మండలం నక్కలపల్లికి చెందిన యువకుడు కోనన్నగారి రంజిత్ రెడ్డి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దేశవ్యాప్తంగా విడుదల చేసిన ఫలితాలలో తొలిసారిగా పరీక్ష రాసి మొదటి ప్రయత్నంలోనే 164 మార్కులు సాధించి ఉత్తీర్ణత సాధించారు. నక్కలపల్లి గ్రామానికి చెందిన కోనన్నగారి రామిరెడ్డి కుమారుడు రంజిత్ రెడ్డి మే నెల 2024 లో గ్రూప్-2 లో పరీక్షల్లో కూడా ఒకే ప్రయత్నంలోనే ఉత్తీర్ణత సాధించాడు. ఎన్నో ఏళ్లుగా, ఎన్నో ప్రయత్నాలు చేసినా సీఏలో అర్హత సాధించలేని తరుణంలో రంజిత్ రెడ్డి ఒకే ప్రయత్నంలో రెండు గ్రూపుల్లో ఉత్తీర్ణత సాధించడం పట్ల గ్రామస్తులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ రంజిత్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

## దౌల్తాపురం, నంచర్ల గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాభూమి ప్రతినిధి,
ఆలూరు (చిప్పగిరి):

కర్నూలు జిల్లా, ఆలూరు నియోజకవర్గం, చిప్పగిరి మండలం, దౌల్తాపురం, నంచర్ల గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఇంచార్జి వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్ మాట్లాడుతూ రైతులు ఏకపంట విధానానికి బదులుగా పలు పంటల విధానాన్ని పాటించాలని, వీలైనంతగా రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని, భూమి యొక్క సారవంతాన్ని కాపాడుకోవాలని సూచించారు. దర్శి మాత బచావో నిగ్రాని సమితులను(భూమాత సంరక్షణ కమిటీ) గ్రామాల్లో ఏర్పాటు చేసుకొని భూమి ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా రసాయనిక ఎరువులు అధికంగా వినియోగించకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. అలాగే మండల పరిధిలోని దౌల్తాపురం, నంచర్ల గ్రామాల్లో శనగ పంట పొలాలను సందర్శించి, 23 వరుసల సరిహద్దు పంటగా జొన్నను, ఎర్ర పంటగా చామంతి లేదా ఆముదంను వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ వివేక్, దౌల్తాపురం, నంచర్ల గ్రామ రైతులు పాల్గొన్నారు.




# దూరప్రాంతాలకు.. ప్రైవేటు బస్సులదే హవా!

- వరుస బస్సుల ప్రమాదాలతో అప్రమత్తమైన రవాణా శాఖ అధికారులు
- గుంతకల్లులో మరింత కట్టుదిట్టం




ప్రజా భూమి ప్రతినిధి, గుంతకల్లు:

కర్నూలు నగర శివారు ప్రాంతం చిన్నటేకూరులో జరిగిన కావేరి ట్రావెల్స్ ఘోర ప్రమాదం మరువక ముందే తెలంగాణలో తాండూరు వద్ద, రాష్ట్రంలో శ్రీ సత్య సాయి జిల్లా, ఏలూరు జిల్లాలో వరుస బస్సు ప్రమాద సంఘటనలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లా రవాణాశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లాలోని ప్రైవేటు బస్సుల యాజమాన్యాలతో పాటు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలతో సోమవారం జిల్లా రవాణా శాఖ అధికారి వీర్రాజు సమావేశమై బస్సు నిర్వహణ విషయమై తగు జాగ్రత్తలు చెబుతూనే తీవ్రమైన హెచ్చరికలు చేశారు. ఆయా బస్సు యజమానులు, బస్సుల నిర్వహణలో ఏవైనా లోటుపాట్లు ఉంటే ఈనెల 10వ తేదీలోగా సరిదిద్దుకోవాలని హెచ్చరించారు. ఆపై జిల్లా వ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారులపై పోలీసు శాఖతో కలిసి సంయుక్తంగా విస్తృతంగా తనిఖీలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో నియమ నిబంధనలను పాటించకుండా అవే లోటుపాట్లు ఎదురైతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇదే తరహాలో గుంతకల్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ పరిధిలో గుత్తి, గుంతకల్లు, ఉరవకొండ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు గుంతకల్లు మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.వి. రాజబాబు తెలిపారు. ప్రధానంగా గుత్తి, పామిడి మీదుగా, అలాగే గుంతకల్లు ప్రాంతం చూస్తే బళ్లారి జాతీయ రహదారి ఉంది. ఈ రహదారుల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో పోలీసు శాఖ సమన్వయంతో రవాణా శాఖ నిరంతరం తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. అవసరమైతే బ్రీత్ ఎనర్జీ మిషన్లు కూడా తెప్పించి మద్యం తాగి వాహనాలను నడిపేవారిని నిస్సంకోచంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని రెండో కేటగిరి పట్టణాలైనా గుత్తి, గుంతకల్లు, ఉరవకొండ ప్రాంతాలకు చెందిన ప్రజలు విద్య, వ్యాపారం, ఉద్యోగ నిమిత్తం బెంగళూరు, తిరుపతి, హైదరాబాద్, చెన్నై, విజయవాడ తదితర ప్రాంతాల స్థిరపడ్డారు. నిత్యం ఇక్కడికి ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ సర్వీసులు లేకపోవడంతో ప్రజలు ప్రైవేట్ వాహనాలపైనే ఆధారపడుతున్నారు.

**నిబంధనలు తూచ్:** ప్రయాణికుల వెంట ఉండే లగేజ్ కి మాత్రమే బస్సులో అనుమతించాలి. వాణిజ్య వస్తువులు తీసుకెళ్లకూడదనే నిబంధనలు ఉన్నా.. ప్రైవేటు బస్సుల్లో వీటిని పట్టించుకోవడం లేదు. అన్ని సర్వీసుల్లో యదేచ్ఛగా సరుకులు రవాణా కొనసాగుతూ ఉండడం గమనార్హం. బరువైన వస్తువులు తీసుకెళ్లే వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నా పట్టించుకునే వారే కరువయ్యారు. అలాగే బస్సు డ్రైవర్లు మద్యం తాగి మితిమీరిన వేగంతో బస్సులు నడుపుతున్న సందర్భాలు మనకు ఎదురవుతున్నాయి. ఇలాంటి సందర్భం ఏలూరు జిల్లాలో భారతి ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురైన సంఘటనతో తేటతెల్లం అవుతోంది. ఇకపోతే కాంట్రాక్టు క్యారేజీ అనుమతి ఉన్న బస్సుల్లో వ్యక్తిగత టికెట్లు వసూలు చేయరాదు. అయినా క్షేత్ర స్థాయిలో పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉంటున్నాయి.

**మేల్కొన్న ఆర్టీఏ సిబ్బంది:** దసరా, దీపావళి పండుగల ముందు, ఆ తర్వాత ప్రైవేటు బస్సు సర్వీసుల సిబ్బంది విచ్చలవిడిగా అధిక చార్జీల వసూళ్లకు పాల్పడ్డారు. ప్రైవేట్ బస్సులకు ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్లు ఉన్నాయా లేదా అనే విషయాన్ని పట్టించుకున్న వారు లేరు. ప్రస్తుతం కర్నూలు వద్ద కావేరి ట్రావెల్స్ బస్సుతో పాటు తెలంగాణలోని తాండూరు వద్ద ఆర్టీసీ బస్సు ప్రమాదం, సత్యసాయి జిల్లా సోమందేపల్లి వద్ద జరిగిన ప్రమాదం, ఏలూరు జిల్లాలో భారతి ట్రావెల్స్ బస్సు ప్రమాదం జరిగిన నేపథ్యంలో జిల్లాలో రవాణా శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. సోమవారం నాడు జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయంలో డిటిసి వీర్రాజు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, అలాగే ప్రైవేటు బస్సు యాజమాన్యాలతో భేటీ అయ్యి బస్సుల నిర్వహణ గురించి అవసరమైన సూచనలు చేశారు. లోటుపాట్లు ఉంటే 10 వ తేదీ లోగా వాటిని సరిదిద్దుకోవాలని.. లేనిపక్షంలో ఆ తర్వాత జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రైవేటు ట్రావెల్స్ పై విస్తృత తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఇందులో తిరిగి లోటుపాట్లు కనిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని కూడా హెచ్చరించారు.

**కేసులు నమోదు చేస్తాం:** గుంతకల్లు రవాణా శాఖ అధికారి కార్యాలయం (మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్) పరిధిలో గుత్తి, గుంతకల్లు, బళ్ళారి హైవే రహదారులు ఉన్నాయని గుంతకల్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజబాబు తెలిపారు. కర్నూలు నగర శివారులో కావేరి ట్రావెల్స్ ప్రమాద ఘటన, ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో చోటుచేసుకున్న బస్సు ప్రమాదాల సంఘటన నేపథ్యంలో ఆయన మంగళవారం 'ప్రజాభూమి'ప్రతినిధితో మాట్లాడారు. మధ్య రాత్రిలో తప్ప తాగి ద్విచక్ర వాహనదారులు రోడ్డు ఎక్కినా చర్యలు తప్పవన్నారు. మద్యం తాగి హైవే రోడ్డు ఎక్కి బస్సుల ప్రమాదానికి కారణం అయితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. రాష్ట్రంలో కర్నూలు, తెలంగాణలో తాండూరు, ఏలూరు జిల్లాలో చోటుచేసుకున్న వరుస బస్సు ప్రమాదాల నేపథ్యంలో ఇప్పటికే గుత్తి, గుంతకల్లు, పామిడి, ఉరవకొండ ప్రాంతాలకు చెందిన ప్రైవేటు బస్సుల యాజమాన్యాలతో తాము సమావేశం అయ్యామన్నారు. గుత్తి, గుంతకల్లు, ఉరవకొండ తదితర ప్రాంతంలోని ప్రైవేట్ బస్సు యజమానులు, డ్రైవర్లను పిలిపించి ప్రయాణంలో పాటించాల్సిన నిబంధనలు, ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించామన్నారు. వాహనం కండిషన్ తో పాటు ఇతర అనుమతి పత్రాలు ఉంటేనే బండిని తీయాలి. లేకుంటే వాహనాలను సీజ్ చేస్తున్నాం. క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తున్నామని వివరించారు.

# రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలకు "అనంత" జిల్లా ఆతిథ్యం

- ఈ నెల 7 నుంచి మూడు రోజుల పాటు క్రీడా సంబరాలు
- ఈ క్రీడలను విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాభూమి, అనంతపురము

రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడా పోటీలకు జిల్లా కేంద్రం అనంతపురం ఆతిథ్యం ఇస్తోంది. ఈనెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు 7వ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. అనంతపురం ఆర్ డి టి స్టేడియంలో జరగనున్న ఈ క్రీడలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశించారు. మంగళవారం ఆర్డిటి క్రీడా గ్రామంలో వివిధ శాఖల అధికారులతో రెవెన్యూ క్రీడల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ, డిఆర్ఓ మలోల, ఎఫ్ ఎస్ ఓ రామకృష్ణారెడ్డి, రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ సంఘం అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వెంకట రాజేష్, జిల్లా అధ్యక్షులు ఆర్యన్ దివాకర రావు, ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ ,సత్య సాయి జిల్లా అధ్యక్షులు మధు నాయక్, ప్రధాన కార్యదర్శి మైనుద్దీన్, జిల్లా రెవెన్యూ క్రీడల్లో, సాంస్కృతిక సంఘం అధ్యక్షులు సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి హరినాథ్ రెడ్డి, మహిళా సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు జరిగిన పనులను తెలుసుకొని మంగళవారం సాయంత్రం లోగా అన్ని పనులను సంబంధిత శాఖ అధికారులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా తాగునీటి వసతి, భోజన సౌకర్యాలు, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య పనులు, ప్రోటోకాల్, పోలీసు భద్రత, ట్రాఫిక్ మళ్లింపులు వివిధ జిల్లాల నుంచి వచ్చే వారికి రాత్రి బస సౌకర్యం తదితర అంశాలపై సమీక్షిస్తూ.. పలు ఆదేశాలు, సూచనలను జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తొలిసారి రాయలసీమ ప్రాంతంలోని అనంతపురం ప్రధాన కేంద్రంలో ఉన్న ఆర్డిటి మైదానంలో పెద్ద ఎత్తున రెవెన్యూ క్రీడలు కార్యక్రమం నిర్వహణ చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చే క్రీడాకారులకు మంచి వసతి, భోజనం ఇతర ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని సూచించారు. క్రీడల నిర్వహణ ఏర్పాట్లలో అన్ని జాగ్రత్తలు చేపట్టాలని ఎలాంటి లోటు పాటులకు తావివ్వకూడదని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల ఉమ్మడి జిల్లాల అధికారులు సమన్వయంతో, బాధ్యతయుతంగా పని చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, 108 అంబులెన్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. క్రీడల్లో పాల్గొనేందుకు వస్తున్న ఉద్యోగులకు రవాణా సదుపాయం కల్పించాలని రవాణా శాఖ అధికారిని ఆదేశించారు. మున్సిపల్, పంచాయతీ, అగ్నిమాపక విపత్తు నిర్వహణ శాఖ, జిల్లా క్రీడా సాధికారత సంస్థ తదితర శాఖల ద్వారా పెండింగ్ ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్ఓల సూచనలను పాటిస్తూ పనులను పూర్తి చేయాలన్నారు. ప్రతిరోజు సాయంత్రం జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో జిల్లా అధికారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగే కార్యక్రమాలలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, సీసీఎల్ఏ జయలక్ష్మితో పాటు రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులుఅనగాని సత్యప్రసాద్ , ఉమ్మడి జిల్లా మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులను కూడా ఈ కార్యక్రమాలకు ఆహ్వానించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా శాఖలో సంపూర్ణ సహకారాలతో కార్యక్రమాలను దిగ్విజయం చేయాలన్నారు. సభా వేదిక, క్రీడల నిర్వహణల మైదానాలు, ఉద్యోగ క్రీడాకారుల వసతి, భోజన సదుపాయాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.





# మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ పై వైసీపీ ఎస్సీ నాయకులు నిరసన






ప్రజా భూమి, ధర్మవరం

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణతో పేద విద్యార్థులకు తీవ్ర నష్టం కలుగుతుందని మున్సిపల్ వింగ్ వైసిపి జిల్లా అధ్యక్షుడు గజ్జల శివ అన్నారు. ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద వైసీపీ ఎస్సీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి చౌడప్ప, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గరుడంపల్లి నారాయణస్వామి, మున్సిపల్ వింగ్ వైసిపి జిల్లా అధ్యక్షుడు గజ్జల శివ మాట్లాడుతూ.. వైసిపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాలకు మేరకు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సూచనలతో మంగళవారం పిపిపి ప్రైవేటీకరణ విధానానికి వ్యతిరేకంగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశామన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్య, పేదలకు ఉచితంగా అందించాలని ఉద్దేశంతో 17 మెడికల్ కళాశాలను ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. దానిలో భాగంగా 5 మెడికల్ కళాశాలను గతంలోనే పూర్తి చేశారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరించడం దారుణమని, వెంటనే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఇప్పుడైనా పి పి పి విధానాన్ని ఉపసంహరించకపోతే వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రమంతా భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వింగ్ వైసిపి జిల్లా అధ్యక్షుడు గజ్జల శివ, రాష్ట్ర ఏసీ సెల్ కార్యదర్శి చౌడప్ప, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నారాయణస్వామి, ధర్మవరం రూలర్ అధ్యక్షుడు కొనుటూరు గోపాల్, వైసీపీ నాయకుడు రంజిత్, అజంతా కృష్ణ, రామకృష్ణ, చిగిచెర్ల నారాయణ, చిగుచెర్ల బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి, బోయ దృఢ సంకల్పం దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.. వాల్మీకి సోదరులు

ప్రజా భూమి, ధర్మవరం




కర్నూల్ లో ఈ నెల 10వ తేదీన వాల్మీకి దృఢ సంకల్పం దీక్ష విజయవంతం చేయాలని ఏపీ విబిఎస్ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు తలారి రమేష్ పిలుపునిచ్చారు. ధర్మవరంలోని వాల్మీకుల విగ్రహం వద్ద మంగళవారం ఏపీవిబిఎస్ రాష్ట్ర యువజన అధ్యక్షుడు చింతకాయల నరేష్ ఆధ్వర్యంలో వాల్మీకి సోదరులు కలసి దృఢ సంకల్పం దీక్ష కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా చింతకాయల నరేష్, తలారి రమేష్, చీమల జయ మాట్లాడుతూ.. వాల్మీకిలను ఎస్టి చేర్చాలని ఈనెల 10వ తేదీన కర్నూల్ లోని ధర్నా చౌక్ నందు వాల్మీకి విగ్రహం వద్ద 2025 మంది వాల్మీకి, బోయ దృఢ సంకల్పం దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉమ్మడి జిల్లాలోని వాల్మీకి సోదరులు దృఢ సంకల్పం దీక్ష కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవిబిఎస్ రాష్ట్ర యువజన అధ్యక్షుడు చింతకాయల నరేష్, ఏపీ విబిఎస్ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు తలారి రమేష్, ధర్మవరం టౌన్ అధ్యక్షులు బాచి, ధర్మవరం నియోజకవర్గం కన్వీనర్ మంజునాథ్, అంగజాల నరేష్ బోయ రవిచంద్ర, అంగజాల నరేష్, బోయ రవిచంద్ర, బోయ నర్సింహులు, బోయ నర్సింహులు, నులక రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల స్థాయి చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్షలు

## -జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహణ

ప్రజాభూమి ఒంటిమిట్ట

సిద్ధవటం విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకతను పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈరోజు సిద్ధవటం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్షలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష మాట్లాడుతూ "చెకుముకి పరీక్షలు విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన విధానాన్ని పెంచుతాయి. ప్రతి విద్యార్థి ప్రశ్నించే ధోరణి పెంచుకోవాలిబీ అదే నిజమైన విజ్ఞానం" అని పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం నెలకొల్పడానికి, మూఢనమ్మకాల నిర్మూలనకు నిరంతరం వైవిధ్యభరిత కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సునీత మాట్లాడుతూ "ఈ తరహా పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసి వారిని చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతాయి" అని అన్నారు జె.వి.వి. రాష్ట్ర సభ్యులు బాలు గారి వెంకటసుబ్బయ్య, మండల అధ్యక్షులు రామకేశవ, ఉపాధ్యాయులు డా. హరి కొండయ్య, శ్రీనివాసులు మాట్లాడుతూ చెకుముకి పరీక్షల ద్వారా పిల్లల్లో ఆలోచనా శక్తి, పరిశీలనా దృష్టి, సమస్య పరిష్కార నైపుణ్యంవేగంగా అభివృద్ధి చెందుతాయని అభిప్రాయపడ్డారు ఈ పోటీల్లో మాధవరం హ్యాపీ కిడ్స్ పాఠశాలకు చెందిన విద్యార్థులు హెూస్మితా రెడ్డి, యోగిత, శ్రీ దీక్షితా రెడ్డి, వెంకటేశ్వరపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన చక్రధర్, సుధా, కావేరి మొదటి స్థానంలో నిలిచి జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు అర్హత సాధించారు. విజేతలకు మెడల్స్, మెమెంటోలు,



ప్రశంసాపత్రాలు, చెకుముకి పుస్తకాలు ప్రధానం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# విద్యార్థులు సమాజ సేవతోపాటు విద్యలో కూడా రాణించాలి



ప్రజాభూమి, పులివెందుల

విద్యార్థులు సమాజ సేవతో పాటు విద్యలో కూడా రాణించాలి అని ఆర్డిఓ చిన్నయ్య, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లు అన్నారు. మంగళవారం మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ వన్ స్పెషల్ క్యాంపు డే-6 జిల్లా పరిషత్ ఉర్దూ హై స్కూల్ ఇస్లాంపురం లో ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనిత, జన విజ్ఞాన వేదిక జాతీయ కార్యద ర్శి సనాపుల్ల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డిఓ చిన్నయ్య, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,వైస్ చైర్మన్ హాఫిజ్, కౌన్సిలర్ కిషోర్ లు హాజరై మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మంతా మోసే నేలతల్లి రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేం,చిన్న చిన్న మొక్కలు నాటి నేలమ్మ ఆయుస్సును కాపాడి కొంచెం అయినా రుణం తీర్చుకోవాలన్నారు.అలాగే వాలంటీర్లను ఉద్దేశించి సమాజ సేవ చేయడంతో పాటు విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలియజేశారు. ఎప్పుడైనా వర్షం ఎక్కడ నుండి కురుస్తుంది అని పిల్లలు అడిగితే ఆకాశం నుండి కురుస్తుంది అని కాకుండా మనము ఒక మొక్క నాటితే ఒక చుక్క వర్షం వస్తుందని తెలియజేశారు. పి.సనాపుల్ల మాట్లాడుతూ చెట్లు నాటుదాం పచ్చదనాన్ని పెంచుదాం,చెట్టు లేకపోతే మనం లేము మనము లేకపోయినా చెట్లు ఉంటా యి అని తెలియజేశారు.డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ ఇంటికి ఒక చెట్టు మనిషికి ఒక మొక్క నాటుదాం,హాయిగా స్వచ్ఛమైన గాలిని పీల్చుదాం.చెట్టు నాటుదాం కాలుష్యాన్ని నివారి ద్దాం అని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు బి.సుధాకర్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.బాల నారాయణ,యునెస్, లలిత, సువర్ణ, అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణ పుస్తకాలను ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కి అందజేసిన రామ్ లక్ష్మణ్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని ఒకటో వార్డులో, కాలేజీలలో రామ్ లక్ష్మణ్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని గత ఐదు రోజులు గా నిర్వహించారు. ఈ సందర్భంగా సంతకాలు చేయించిన పుస్తకాలను మంగళవారం ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి ఆయన నివా సంలో అందజేశారు. ఈ సందర్భం గా రామ్ లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు జయమ్మ కాలనీ తదితర ప్రాంతాలలో ప్రజలతో స్వచ్ఛందంగా సంతకాలు చేయించి పది పుస్తకాలను ఎంపీకి అందజేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుపై దెబ్బ కొట్టే విధంగా మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చేసిన ఈ సంతకాల పుస్తకాలలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సంతకాలు చేసి వారి ఫోన్ నెంబర్లు కూడా వేయడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీలు 17నిర్మిస్తే, చంద్రబాబు నాయు డు వాటిని ప్రైవేటీకరణ చేసి విద్యార్థుల జీవితా లపై దెబ్బ కొడుతున్నారన్నారు. ఇప్పటికైనా చంద్ర బాబు నాయుడు ఈ కోటి సంతకాల పుస్తకా లను చూసి అయినా, ఎంత తిరుగుబాటు ఉందో గ్రహించి ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవా లనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఫక్రుద్దీన్, సుబ్బయ్య, రఫీ, భాష, తదితరులు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణతో చంద్రబాబుకు కనువిప్పు కలిగి మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

## 26వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ ప్రసన్నఆధ్వర్యంలో సంతకాల సేకరణ



ప్రజాభూమి,పులివెందుల

కోటి సంతకాల సేకరణతో చంద్రబాబుకు కనువిప్పు కలిగి మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణ అంశాన్ని ఉపసంహరించుకోవాలని, పేద ప్రజలకు వైద్యం,వైద్య విద్య అందాలని ప్రజలు స్వచ్ఛందం గా సంతకాలు చేస్తున్నారని 26వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ ప్రసన్న అన్నారు. మంగళవారం ఆమె ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్నివైకాపా నాయకులు పద్మనాభ రెడ్డి, జస్వంత్ రెడ్డి, (నాని) కిరణ్, మాబ్జాన్, ల ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సంతకా లు చేయించారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ,వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, వైఎస్ అవినాష్ రెడ్డి నాయకత్వంలోవైయస్ మనో హర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించ డం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువత, మహిళలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని, ప్రభుత్వ నిర్ణయానికి తమ తీవ్ర వ్యతిరేకతను సంతకాలతో వ్యక్తం చేశారు అన్నారు. పేదల ఆరోగ్య హక్కు రక్షణ ప్రభుత్వ బాధ్యత అని, ప్రజా వైద్య సేవలను ప్రైవేటు రంగానికి అప్పగించడం పేద విద్యార్థులు సాధారణ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమని వారన్నారు.పులివెందుల పట్టణంలో ప్రారంభమైన ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగనుంది అన్నారు.సేకరించిన సంతకాలను గవర్నర్‌కుసమర్పించి, ప్రభుత్వ ప్రైవేటుపరమైన నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజా అభిప్రాయాన్ని అధికారికంగాతెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి కట్టించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకుండా ప్రభుత్వమే కట్టించాలన్నారు.ఈ కార్యక్రమంలోవైకాపా నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# కాండం తొలుచు పురుగుపట్ల రైతులు అప్రమత్తంగా ఉండండి

## -మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి




ప్రజాభూమి ఒంటిమిట్ట:

సిద్ధవటం,పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులు వరి పంటలో కాండం తొలుచు పురుగుపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి తెలియజేశారు సిద్ధవటం మండలంలోని ఖాజీ పల్లె రైతుల వరి పంట పొలాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు చంద్ర ఓబులరెడ్డి వరి పంట పొలాలను పరిశీలించి కాండం తోలుచు పురుగుపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తపై రైతులకు తెలిపామని పురుగు నివారణ కొరకై ఎకరాకు 10 కిలోలు చొప్పున కార్భో ఫిరాన్ గుళికలు పిచికారి చేస్తే కాండం తొలిచూ పురుగు నివారణ చేయొచ్చని రైతుకు దిగుబడి కూడా లాభ సాటిగా ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ,ఏ ఈ ఓ ప్రభాకర్ రెడ్డి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు

## బిక్ష ఏర్పాటు చేసిన భక్తుడు కడియాల లక్ష్మీనారాయణ



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలో శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం అయ్యప్ప స్వాములకు మధ్యాహ్న బిక్ష కడియాల లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా మిట్టమల్లేశ్వర స్వామికి, అయ్యప్పకు లక్ష్మీనారాయణ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి స్వామివారి దీవెనలు అందు కున్నారు.ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లా డుతూ ప్రతి సంవత్సరము అయ్యప్ప మాల, శివ మాల, వెంకటేశ్వర స్వామి మాల, ధరించినటు వంటి భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందన్నారు. మిట్టమల్లేశ్వరుడు కల్పించిన ఒక దీవెనలా భావించి స్వాములకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషాన్ని కలిగిస్తోందని అన్నారు. ఆ మిట్టమల్లేశ్వరుడు, హర హర పుత్రుడు అయ్యప్ప స్వాముల దీవెనలు ప్రతి ఒక్కరికి కలగాలని కోరుకుంటూ, అన్న దానానికి మించిన మరో దానం లేదనే భావంతో స్వాములకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు,నిర్వాహకులు కడియాల లక్ష్మి నారాయణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యోగ శారీరక, మానసిక అనుసంధానానికి ప్రాముఖ్యమైనది




ప్రజాభూమి, వేంపల్లె

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారంగా స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో తంగేడుపల్లి గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరంలో ముగింపు రోజు యోగ యొక్క ప్రాముఖ్యతను నిర్వహించడం జరిగిందని ఎన్ఎస్ఎస్ విభాగం అధికారి డాక్టర్ ఎం. ఓబుల్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిటైర్డ్ లెక్చరర్ ఆర్. రామకృష్ణారెడ్డి యోగా వలన మనస్సు, ఆత్మ, దేహము ఎలా ఐక్యమవుతాయో చక్కటి సంగీతం ద్వారా, అర్థవంతమైన రీతిలో తెలియజేశారు. ఆరు రకాల ఆసనాలను విద్యార్థిని, విద్యార్థులతో సాధన చేయించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర మాట్లాడుతూ సమాజ సేవ అనేది దేవుడిచ్చిన వరం అని, దీని వలన నాయకత్వ లక్షణాలు, సమాజం పట్ల అవగాహన కలిగి ఉండి మంచి లీడర్లుగా ఎదగాలని తెలిపారు. అలాగే గ్రామ నాయకుడు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం తమ గ్రామంలో ఏర్పాటు చేసి చక్కటి కార్యక్రమాలు చేయుట ఎంతో సంతోషదాయకమని కొనియాడారు. అనంతరం సెమినా బాను మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు పిల్లలకు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. సతీష్, అధ్యాపకుడు రాఘవరెడ్డి, విజయలక్ష్మి, విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో సోపాల, ఎరువుల దుకాణం దగ్ధం

## -రూ 30 లక్షలు ఆస్తి నష్టం



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని బైపాస్ రోడ్ లో నాగేంద్రకు చెందిన సోఫాల దుకాణం మంగళవారం షార్ట్ సర్క్యూట్ కావడంతో దుకాణంలో మంటలు చెలరేగాయి.ఈ మంటలను చూసిన ప్రక్కన దుకాణదారులు వెంటనే ఫైర్ సిబ్బందికి విషయాన్ని తెలిపారు. ఫైర్ సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకొని



మంటలను అదుపు చేశారు. అప్పటికే దుకాణంలో ఉన్న సోపాకు సంబంధించిన సామాగ్రి, ఈ దుకాణా నికి పక్కనే ఉన్న ఎరువుల అంగడిలోకి మంటలు వ్యాపించి ఎరువులు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. దీంతో సోఫాల అంగడి, ఎరువుల అంగడికి 30లక్షల పైన ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

# మంత్రివర్యులను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి రాష్ట్ర ప్రతినిధి మేడా విజయశేఖర్ రెడ్డి



ప్రజా భూమి ఒంటిమిట్ట:

అన్నమయ్య జిల్లా, రాయచోటి,అన్నమయ్య జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం సందర్భంగా రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌కి విచ్చేసిన రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గౌ. బీసీ జనార్దన్ రెడ్డి గారిని, అలాగే రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రి గౌ. మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని టెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఇద్దరు మంత్రులను, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ కనుబిల్లీ గారిని స్టేట్ గెస్ట్ హౌస్ వద్ద శాలువాలు కప్పి సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంపై మంత్రివర్యులతో చర్చించారు ఈ కార్యక్రమంలో లేబక సర్పంచ్ లంకయ్య గారి నరసయ్య, టిడిపి నాయకులు మాడపూరి మురళి, చింతకాయల రత్నం, చుక్క వెంకటేష్, అలాగే పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

# వైయస్ భాస్కర్ రెడ్డి దంపతులను కలిసిన రమేష్ రెడ్డి దంపతులు



ప్రజాభూమి, పులివెందుల

లింగాల మండలం వెలిగండ్ల గ్రామానికి చెందిన వైకాపా నాయకులు కర్ణ రమేష్ రెడ్డి, ఆయన సతీమణి కర్ణ భార్గవి రెడ్డిలు మంగళవారం వైయస్ భాస్కర్ రెడ్డి , వైయస్ లక్ష్మమ్మ దంపతులను హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిశా రు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ భాస్కర్ రెడ్డి పులివెందుల రాజకీయాల గురించి రమేష్ రెడ్డితో చర్చించారు.

# భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం





ప్రజాభూమి, పులివెందుల

చక్రాయపేట మండలం గండి దేవస్థానంలో బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ యజమాని బివి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం కార్తీక మాసం పురస్కరించుకొని అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్య అన్న ప్రసాదం కోసం 11 లక్షల 11 వేల 116 రూపాయలు దేవస్థానానికి ఇవ్వడం జరిగిందన్నారు. అందులోభాగంగానే కార్తీక మాసం మంగళవారాన్ని పురస్కరించుకొని భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భక్తులకు అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి వి ఎస్ ఆర్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# మండల స్థాయి 'చెకుముకి' విజేత అహెూబిలాపురం హైస్కూల్

ప్రజాభూమి, పులివెందుల

చెకుముకి సంబరాలలో భాగంగా పులివెందుల మండల స్థాయి చెకుముకి పోటీ పరీక్ష స్థానిక జిల్లా పరిషత్ బాలికో న్నత పాఠశాలలో నిర్వహించారు. ఇందులో ప్రభుత్వ పాఠశాలల విభాగము నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్) అహెూబిలా పురం విద్యార్థులు అఖిల్, దీక్షిత, నాగతేజేశ్వర్ రెడ్డి ప్రథమ స్థానంలో నిలిచారు. ద్వితీయ స్థానాన్ని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల,తృతీయ స్థానాన్ని రమణ పసత్రం ఉన్నత పాఠశాల విద్యా ర్థులు నిలిచారు. ప్రైవేట్ పాఠశాలల విభాగం నుంచి పులివెందులలోని శ్రీ విద్యాధరి విద్యార్థులు ధీరజ్, చవితాదేవి, సాయి దీక్షిత మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన చిన్నారులు ఈనెల 23న జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల లో నిలిచిన పాఠశాలలకు జ్ఞాపికలు, పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలు, పతకాలు అందించారు. బహుమతి ప్రదానోత్సవం లో ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి ఎస్.రామానాయుడు మాట్లాడుతూ పోటీలలో విజయం కంటే పాల్గొనడం ప్రధానమని, ప్రయత్నం ఆపకుండా పట్టుదలతో శ్రమిస్తే విజయాలు తప్పక లభిస్తాయని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల బాధ్య ప్రధానోపాధ్యాయురాలు వీరలక్షుమ్మ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# భూసేకరణ, నిర్మాణ పనులు పూర్తి చేయాలి

- జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు భూసేకరణ, నిర్మాణ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలి
- శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి భూ సంబంధిత పనులు పూర్తి చేయాలి :జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్






ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్: జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి అంశాలపై పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పను లు, శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పి డి లు, తిరుపతి, సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, కిరణ్మయి, రోడ్డు భవనాల శాఖ ఎస్.ఈ రాజా నాయక్, రైల్వే ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు, తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై రేణిగుంట, పూడి, గూడూరు, రేణిగుంట, పాకాల, తిరుపతి టౌన్ సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలిసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐ సీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో శ్రీకాళహస్తి ఆర్డిఓ, భానుప్రకాష్ రెడ్డి, తిరుపతి, నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, ఎల్. శివకుమార్, తిరుపతి తహసీల్దార్ సురేష్, సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాను సహాయక చర్యల్లో సమిష్టిగా కృషి

- సమిష్టిగా కృషి చేసిన జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు
- ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించాలి
- రీ ఓపెన్ కి తావు లేకుండా ఆర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి
- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:
ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో కూడిన పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, రెవెన్యూ డివిజన్, అధికారులు,మునిసిపల్ కమీషనర్లు, తహసిల్దార్లు, ఎం.పి.డి.ఓ లు, మండల అధికారులు తదితరులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలపై జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్ మాండ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ డా .ఎస్. వెంకటేశ్వర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొంథా తుఫాను సహాయక చర్యల్లో సమిష్టిగా కృషి చేసిన జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. రానున్న రెండు మాసాల్లో కూడా ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారం చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలన్నారు. ప్రతి సోమవారం అన్ని మండల, డివిజన్ పరిధిలో తప్పని సరిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాలని, ఈ కార్యక్రమం నిర్వహించు ప్రదేశం, సమయం అర్జిదారులకు తెలిసేలా సమాచారం ఇవ్వాలన్నారు. అర్జీదారులు వారి సమస్యల పరిష్కారం కొరకు పీజీఆర్ఎస్కు రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు ప్రతి అర్జీదారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విని సంతృప్త స్థాయిలో పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఎ కు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను ఓపెన్ చేసి చూసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. పి.జి.ఆర్.ఎస్ కు వచ్చిన అర్జీలకు పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని సంబంధిత శాఖాధికారులను కలెక్టర్ హెచ్చరించారు. అర్జిదారుడు అర్జీని సమర్పించిన తరువాత అతనికి సంబంధిత అధికారి ఫోన్ ద్వారా పూర్తి వివరాలను సౌమ్యంగా అడిగి తెలుసుకుని సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు గైకొంటామని తెలపలన్నారు. ఈ క్రాఫ్ సంబందించిన పెండింగ్ పనులను జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు మరియు విలెజ్ వ్యవసాయ అధికారులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జూమ్ కాన్ఫెరెన్స్ ద్వారా మున్సిపల్ కమీషనర్లు తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్ళూరుపేట ఆర్డిఓ లు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, పోలీస్ శాఖ అధికారులు, తహసీల్దార్ లు, డ్వామా పిడి శ్రీనివాసరావు, డీ ఆర్ డి ఏ పి డి శోభన్ బాబు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్. ఈ చంద్రశేఖర రావు, ఆర్ అండ్ బి ఎస్. ఈ రాజా నాయక్, డీఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, డి సి హెచ్ ఎస్ ఆనందమూర్తి, ల్యాండర్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, జి ఎస్ డబ్ల్యు ఎస్ కోఆర్డినేటర్ జగదీష్, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్, సివిల్ సప్లై అధికారి రాజు, విద్యా శాఖాధికారి కుమార్, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ లాలప్ప నాయక్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ అధికారి రామ్ కుమార్ సంక్షేమ శాఖాధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# పరిశ్రమల అభివృద్ధితోనే దేశాభివృద్ధి

- నూతన పరిశ్రమల వలన యువతకు ఉద్యోగం, ఉపాధి అవకాశాలు
- ప్రతి ఇంట స్వదేశీ వస్తువులే వినియోగిస్తాం
- రాష్ట్ర ఓబిసి మోర్చా జనరల్ సెక్రటరీ శైలజ వెల్లడి
- కార్యక్రమంలో బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ మునికృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షుడు బాలాజీ



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:
దేశంలో నూతన పరిశ్రమలను ఏర్పాటు చేసుకుంటూ వెళుతుంటేనే యువతకు ఉద్యోగం, ఉపాధి అవకాశాలు సృష్టించుకోవచ్చు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించినప్పుడు మాత్రమే దేశం అభివృద్ధి చెందుతుంది అని రాష్ట్ర ఓబిసి మోర్చా జనరల్ సెక్రటరీ శైలజ తెలిపారు. మంగళవారం నాడు స్థానిక ఎన్జీవో కార్యాలయంలో స్వదేశీ వస్తువులే వినియోగిస్తాం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు దీనికి ముఖ్యులుగా బిజెపి నాయకురాలు శైలజ , జిల్లా స్పెషల్ మీడియా కన్వీనర్ నవీన్ రాయల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ దేశ ప్రజలు స్వదేశీ వస్తువులను వినియోగాన్ని ప్రోత్సహించి స్వదేశీ విధానంతో మనందరం కలిసికట్టుగా ముందుకు సాగినట్లయితే దేశంలో నూతన పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవడానికి వీలుపడుతుందన్నారు. మనమందరం కలిసి స్వదేశీ మంత్రంతో భారత ఆర్థిక వ్యవస్థని పటిష్టపరిచి దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిర్మాణం చేయాలన్నారు. స్వదేశీ స్వభాభిమానం స్వాలంబనే కే ప్రాధాన్యత ఇస్తూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్వయం సమృద్ధి భారత్ దిశగా ముందుకు వెళుతున్నారన్నారు. మన జీవితంలో పండుగ ఏదైనా మనం మర్చిపోకూడదని పదం స్వదేశీ వస్త్రాలు అలంకరణ నిత్యవసర వస్తువులు బహుమతులు మనందరికీ అవసరం కావున మన భారతదేశంలోనే తయారయ్యే వాటికే ప్రజలందరూ ప్రాధాన్యత ఇచ్చి స్వదేశీ నిత్య అవసర వస్తువులు కొనుగోలు దిశగా మనం ముందుకు వెళ్లాలన్నారు. మన అందరిదీ ఒకటే మంత్రం లోకల్ ఫర్ లోకల్ అంటే ఒకటే మార్గం.ఆత్మ నిదర్భ భారత్ ఒకటే లక్ష్యం వికసిత భారత్ ఈ భావనతోనే మనందరం గర్వంగా ముందుకు కదలాల్సినఅవసరం ఎంతైనా ఉందన్నారు. స్వదేశీ వస్తువులే కొనడం అంటే అంతర్జాతీయ వాణిజ్యాన్ని పూర్తిగా నిలిపివేయడం కాదు అంతర్జాతీయంగా పోటీ నడపగలే విధంగా మన దేశీయ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడం దీనికి అనుగుణంగా బిజెపి పార్టీ భారత ప్రభుత్వం ప్రత్యామ్ మాయ వ్యూహాలను అనుసరిస్తుంది, కావున దేశ ప్రభుత్వానికి మనమందరం కలిసికట్టుగా సంపూర్ణంగా మద్దతు తెలియజేద్దామంటూ లోకల్ ఫర్ లోకల్ స్వదేశీ విధానంతో మనందరం కలిసికట్టుగా విగసితభారతను నిర్మిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ మునికృష్ణయ్య మండల పార్టీ అధ్యక్షుడు బాలాజీ, మండల జనరల్ సెక్రెటరీలు శ్రీకాంత్ శెట్టి, నరేంద్ర రెడ్డి , సెక్రటరీలు రవి గిరిధర్ మెంబర్లు చిరంజీవి యువరాజ్, యూత్ ప్రెసిడెంట్ దినకర్ జనరల్ సెక్రెటరీ పార్థసారధి రెడ్డి, సీనియర్ నాయకులు బండారు మోహన్ బాబు, నెల్లూరు వెంకటేశ్వర్లు, బిజెపి మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమూరు సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో



ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు
తిరుపతి జిల్లా వాకాడు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎం సాయి ప్రసాద్ మంగళవారం నాడు తిరుమూరు సచివాలయాన్ని తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా సచివాలయంలో ఉన్న పలు రికార్డులు పరిశీలించారు, పరిశీలనానంతరం సంబంధిత సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశం లో రాష్ట్ర ప్రభుత్వం వారు చేపట్టిన వర్క్ ఫ్రం హోం (కౌశలం) సర్వే స్థితిని తెలుసుకున్నారు త్వరితగతిన సర్వేని పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని ఎటువంటి అవకతవకలు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు.విధుల పట్ల ఎటువంటి అలసత్వం వహించకుండా హాజరు పట్టిక నందు క్రమం తప్పకుండా నమోదు చేయాలని సూచించారు.ఈ తనిఖీల్లో భాగంగా ఎంపీడీవో తోపాటు మండల తాసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్,పంచాయతీ కార్యదర్శి హుస్సేన్ భాష సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లం ప్రాథమిక పాఠశాలకు లెర్నింగ్ మెటీరియల్స్ సహాయం



ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు
తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలోని పల్లం ప్రాథమిక పాఠశాలకు సుమారు రూ.10,000 విలువైన లెర్నింగ్ మెటీరియల్స్ను ఎస్.ఓ.ఎస్. చిల్డ్రెన్స్ విలేజ్ – తిరుపతి కుటుంబ బలోపేత కార్యక్రమం ఆధ్వర్యంలో అందజేశారు. పిల్లలలో అభ్యాసోత్సాహాన్ని పెంపొందించడం, విద్యా నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ సహాయం అందించబడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రజియా, ఎస్.ఓ.ఎస్. సహోద్యోగి మునిరత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రజియా మాట్లాడుతూ..విద్యార్థుల అభ్యాసానికి ఈ లెర్నింగ్ మెటీరియల్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ఇలాంటి సహాయాలు గ్రామీణ పాఠశాలల్లో విద్యార్జనకు ప్రోత్సాహం కల్పిస్తాయి అని పేర్కొన్నారు...

## చెకుముకి మండల స్థాయి విజేతలుగా విద్యాస్ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు

**జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ పోటీ పరీక్షల్లో పాల్గొన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు**
**విజేతలుగా ఎన్నికైన విద్యార్థులను అభినందించిన కరెస్పాండెంట్ విద్యాప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ మేరీ**



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలుకి 8,9,10వ తరగతి విద్యార్థులు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ పోటీ పరీక్షలకు హాజరయ్యారు. ఈ సైన్స్ సంబరాలుకి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు నెలవాయి, బుచ్చినాయుడు కండ్రిగ హైస్కూల్ విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలలు విద్యాస్ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఎస్వీఆర్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పాఠశాలలో విజేతలుగా విద్యాస్ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు, నిఖిలేష్, గౌతమ్, గురుసాయి, నెలవాయి ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు హిమజ, హిందుజ, దేవ విజేతలుగా నిలిచారు. వీరు జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు కి ఎంపికైనట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు చెంగయ్య పేర్కొన్నారు. అనంతరం విజేతలకు మండల విద్యాశాఖాధికారి ముని సుబ్రమణ్యం చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ విషయం పై ఆయన మాట్లాడుతూ..చెకుముకి అనేది జాన విజ్ఞాన వేదిక ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి నిర్వహించే ఒక సైన్స్ టాలెంట్ పరీక్ష మరియు సైన్స్ పత్రిక అని ఇది విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రం పై ఆసక్తిని పెంచుతుందని మరియు వారి శాస్త్రీయ అవగాహనను పరీక్షించడానికి రూపొందించబడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు రమణయ్య, ఉపాధ్యాయులు షర్మిల, రత్నమ్మ, జోషప్, జన విజ్ఞాన వేదిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

## రేపు సురుటుపల్లిలో వాల్మీకేశ్వర స్వామికి అన్నాభిషేకం



ప్రజా భూమి ప్రతినిధి, నాగలాపురం
నాగలాపురం మండలం సురుటుపల్లి లో వెలసి ఉన్న శ్రీ సర్వ మంగళ సమేత శ్రీ పల్లి కొండేశ్వర స్వామి ఆలయంలో బుధవారం సాయంత్రం వాల్మీకేశ్వర స్వామికి అన్నాభిషేకం కార్యక్రమం జరుగుతుందని ఆలయ ఈవో లతా తెలిపారు. సాయంత్రం 5:30 గంటలకు వాల్మీకేశ్వర స్వామిని అన్నంతో అలంకరించి మహా హారతి ఇవ్వనున్నట్లు తెలిపారు. 5:45 గంటలకు స్వామివారికి అన్నాభిషేకం కార్యక్రమం, అలంకరణ, ధూప దీప నైవేద్యాలు అనంతరం భక్తులకు దర్శన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. భక్తుల దర్శనానంతరం అన్నాభిషేకం చేసిన అన్నం గంగలో కలపడం జరుగుతుందని తెలిపారు. భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించి తరించాలని ఆమె కోరారు.

## నేడు రైతులకు యూరియా పంపిణీ....

ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :
మండలంలోని గోవర్ధనగిరి రైతు సేవా కేంద్రం పరిధిలోని గోవర్ధనగిరి శివగిరి, సిద్దిరాజు కండ్రిగ, కరూర్, అడవి కోడియంబేడు, అప్పలరాజు కండ్రిగ గ్రామాల రైతులకు బుధవారం నుంచి యూరియా పంపిణీ చేయనట్లు వ్యవసాయ సహాయకురాలు పవిత్ర తెలిపారు. ఉదయం 10.30 గంటలకు యూరియా పంపిణీ ప్రారంభమవుతుందని రైతులు తమ ఆధార్ కార్డు, నేల పాస్బుక్ జిరాక్స్ కాపీలు తీసుకుని వచ్చి వేలిముద్ర నమోదు చేసి యూరియా పొందాలని సూచించారు...రైతులు సమయానికి వచ్చి తమ అవసరమైన ఎరువులు పొందాలని కోరారు...

## తిరుచానూరులో శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవ ఏర్పాట్ల పై ఉన్నతాధికారుల పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు
శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సందర్భంగా ఏర్పాట్లను టీటీడీ జేఈఓ, జిల్లా ఎస్పీ, టీటీడీ సీవీఎస్ఓ, తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ పరిశీలించారు. ఆలయ పరిసర ప్రాంతాలు, యాత్రికుల వసతి గృహాలు, రవాణా, పార్కింగ్, భద్రతాచర్యలు, వైద్యసేవలు, తాగునీటి సదుపాయాలు వంటి విభాగాల పై వారు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈఓ మాట్లాడుతూ.. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరగాలన్నదే టీటీడీ లక్ష్యం. అందుకు సంబంధించి ప్రతి విభాగం సమన్వయంతో పని చేయాలి అని అధికారులు సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ..భద్రతా ఏర్పాట్లను బలోపేతం చేస్తామని, సీసీ కెమెరాల పర్యవేక్షణతో పాటు అదనపు సిబ్బందిని నియమిస్తున్నట్లు తెలిపారు. టీటీడీ సీవీఎస్ఓ మాట్లాడుతూ..భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుచానూరు మొత్తం పవిత్ర వాతావరణంలో మునిగిపోయేలా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు...

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం





ప్రజాభూమి ప్రతినిధి – కోట

కోటి సంతకాల సేకరణలో భాగంగా తిరుపతి జిల్లా కోట మండలం చిట్టేడు గ్రామంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మేరీగా మురళీధర్ మాట్లాడుతూ..ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు చంద్రబాబు నాయుడు అప్పనంగా కట్టబెట్టడాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఇప్పటికే సచివాలయ వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. కోవిడ్ సమయంలోనే కాకుండా గత ఐదేళ్లలో సచివాలయ వ్యవస్థ ఎలాంటి సేవలందించిందో ప్రజలందరికీ తెలుసు అన్నారు. అందులో భాగంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పగిస్తున్నామని చెబుతూ..వారికి సంబంధించిన మంత్రులు, ఎమ్మెల్యేలకు కారు చౌకగా అమ్మేస్తున్నారని మండిపడ్డారు. ఒక మెడికల్ కళాశాల తీసుకురావాలంటే సుమారు 500 నుంచి 800 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే పరిస్థితి. మెడికల్ కళాశాల తీసుకురావడం ఒక వ్యవస్థ అని పేర్కొన్నారు. అలాంటి వ్యవస్థలను కారు చౌకగా ఎకరా వంద రూపాయలకు చంద్రబాబు నాయుడు వారికి సంబంధించిన వ్యక్తులకు ఎమ్మెల్యేలకు కట్టబెడుతున్న తీరును ప్రజలందరూ చూసి అసహ్యించుకుంటున్నారని అన్నారు. ఏ ప్రభుత్వమైన ఐదేళ్ల కాలంలో ఒక మెడికల్ కళాశాలను తీసుకురావడం అంటే విప్లవాత్మకమైన మార్పుని తీసుకురావాలి. అలాంటిది 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పని చేశానని చెబుతున్న చంద్రబాబు నాయుడు. ఈ రాష్ట్రానికి ఇప్పటి వరకు ఒక్క మెడికల్ కళాశాలను కూడా తీసుకురాలేక పోయారని అన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన ప్రారంభమయ్యే వరకు ఈ రాష్ట్రంలో కేవలం 11 మెడికల్ కళాశాలలు మాత్రమే ఉంటే జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత ఏకంగా 17 నూతన మెడికల్ కళాశాలలను రాష్ట్రనికి తీసుకురావడం జరిగింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వాటన్నిటికీ సంబంధించిన అనుమతులను జీఒ లను జగన్మోహన్ రెడ్డి తీసుకు వచ్చారని తెలిపారు. దశల వారీగా మెడికల్ కళాశాలలను పూర్తి చేయాలని సంకల్పంతో 8600 కోట్ల రూపాయల నిధులు సమీకరించి ప్రణాళిక బద్ధంగా వాటిని పూర్తి చేయాలని నిర్ణయించారని తెలిపారు. 2023 ఏడాది కల్లా అయిదు మెడికల్ కళాశాలలు పూర్తి చేయాలి. అలాగే 2026 కు ఏడు కళాశాలలు ప్రారంభించాలి. ఏదైతే నాడు నేడులో 43 వేల ప్రభుత్వ పాఠశాలలను షెడ్యూల్స్ వేసుకొని ఏ విధంగా అభివృద్ధి చేశారో అదే విధంగా మెడికల్ కళాశాలలను పూర్తి చేయాలనే లక్ష్యంతో జగన్మోహన్ రెడ్డి పని చేశారని తెలిపారు. చెప్పిన విధంగానే జగన్మోహన్ రెడ్డి 2023 ఏడాదికీ ఐదు మెడికల్ కళాశాలను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేశారని అన్నారు. అలాగే 2025 కి మరో ఐదు కళాశాలలు పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తూ 2024 లో ఒక మెడికల్ కళాశాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిన 10 మెడికల్ కళాశాలలను పూర్తి చేయాల్సిన బాధ్యత ఉన్న చంద్రబాబు నాయుడు వాటిని నేను పూర్తి చేయలేను. ఈ 10 మెడికల్ కాలేజీలు పూర్తి చేయాలంటే నాకు 25 ఏళ్లు సమయం పడుతుందని చెప్పి చంద్రబాబు నాయుడు వాటన్నింటినీ ప్రైవేటుకు అమ్మేస్తున్నానని నిస్సిగ్గుగా మాట్లాడిన తీరును ప్రజలందరూ అసహ్యించుకున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పలేక పోతున్నారని అన్నారు. 10 మెడికల్ కళాశాలలు పూర్తి చేయాలంటే 4800 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చవుతుందని 3 లక్షల కోట్ల మన రాష్ట్ర బడ్జెట్ లో 4800 కోట్లను ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి ఖర్చు చేయలేదా ప్రజలకు చెప్పాలన్నారు. లక్ష కోట్ల రూపాయలు వెచ్చించి అమరావతిని నిర్మిస్తామని చెబుతున్న చంద్రబాబు నాయుడు వైద్య విద్యకు సంబంధించి పేదల ప్రజల ఆరోగ్యానికి సంబంధించి 4800 కోట్ల రూపాయలను దశల వారీగా ఖర్చు చేయలేరా ప్రజలకు చెప్పాలన్నారు. చంద్రబాబు నాయుడు తీసుకున్న మెడికల్ కళాశాలల ప్రైవేటికరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఈ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని తెలిపారు. నియోజకవర్గానికి 60 వేల సంతకాలను సేకరించాలని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశిస్తే తాము నియోజకవర్గానికి లక్ష సంతకాలు చేపట్టే దిశగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్తుంటే ప్రజల నుంచి అపూర్వమైన స్పందన వస్తుందని అన్నారు. ఎక్కడకు వెళ్లిన ప్రజలు చంద్రబాబు నాయుడు అనాలోచిత నిర్ణయాలను తీవ్రంగా వ్యతిరేకిస్తు సంతకాలు చేస్తున్న తీరును చూస్తుంటే ఇవి కోటి సంతకాలు కాదు రెండు కోట్ల సంతకాలైన ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఖండిస్తూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఇప్పటి వరకు చేసిన కార్యక్రమాలన్నీ విజయవంతంగా నిర్వహించామని ఈ కార్యక్రమాన్ని కూడా దిగ్విజయంగా నిర్వహించి ప్రభుత్వం మెడలు వంచుతామన్నారు. పాముల సురేంద్ర మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం ఈ దుర్మార్గమైన నిర్ణయానికి వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం గ్రామాల్లో విశేష స్పందన వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మేరుగ మురళి, రాష్ట్ర కార్యదర్శి కొడవలూరు ధనుంజయ రెడ్డితో పాటు ఎంపీపీ దాసరి.అంజమ్మ, జడ్పిటిసి దాసరి. కోటయ్య, పలగాటి. సంపత్ రెడ్డి, పరంధాం రెడ్డి, దేవా రెడ్డి నాగూర్ రెడ్డి, సిద్దవరం సొసైటీ మాజీ చైర్మన్ సన్నా రెడ్డి, నేదురుమల్లి హరీష్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, పుట్టా నారాయణ, ఈగ. రఘు, రామయ్య, శివరామ నాయుడు, ఊను గుంటపాలెం తన్నమాల.కోటారెడ్డి, నాగూర్ యాదవ్, వైఎస్ఆర్సిపి స్టేట్ బీసీ సెల్ సెక్రెటరీ మంగమూరు.సుబ్రహ్మణ్యం, ఎస్సీ సెల్ పాముల సురేంద్ర, కోట మండలం మైనారిటీ సెల్ ఎస్.కె రేష్మ, నాగూర్ రెడ్డి, ఆములురు నాగార్జున, స్వరూప్, కేశవరం పంచాయతీ గోనుపల్లి మస్తాన్, ఉలస కస్తూరియాదవ్, చెంచు రామిరెడ్డి, కర్లపూడి బుజ్జయ్య, కనుపూరు జగదీష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు...

# కౌలు రైతులకు యూరియా సరఫరా చేయాలి

**జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు ధనంజయులు డిమాండ్**



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రి మండలం వెస్ట్ వర్తూరు సచివాలయంలో మంగళవారం ఉదయం రెవెన్యూ విఆర్ఓ మురళికి జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు ధనంజయులు రైతులు యురియా డిమాండ్ కొరకు ఇనతి పత్రం ఇవ్వడం జరిగింది. మండలంలో రైతులు సీజన్ వరి పంట వేయడం జరిగింది యూరియా లేక సకాలంలో ఎరువులు ప్రభుత్వం సరఫరా చేయక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పాస్ బుక్కు లింకుతో రైతులను భయాందోళనకి గురి చేస్తున్నారు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత యురియకి కొత్త రూల్స్ ను పెట్టి రైతులను ఇబ్బంది పెడుతున్నారు. రైతులు దేశానికి ఎన్నుపూస అని చెప్పుకునే ప్రభుత్వాలు రైతులు గిట్టుబాటు ధర ఇవ్వకపోవడం సకాలంలో ఏరియా ఎరువులు ఇవ్వకుండా రైతులని నడ్డి విరుస్తూ చాలా ఇబ్బంది పెడుతున్నారు. రైతులు యూరియా కోసం పడుతున్నటువంటి కష్టాలు ఒకపక్క మంతా తుఫాన్ మరో పక్క వరదలు నష్టం ఒకపక్క గిట్టుబాటు ధర లేక చాలా ఇబ్బందులు పడుతున్నటువంటి రైతాంగం ఈ రోజు కూటమి ప్రభుత్వం చూసి చూడక అవినీతులు చేసుకుంటూ పబ్బం గడుపుతున్నారు. కనుక ప్రభుత్వం వారికి ఒకటే తెలియజేస్తున్నా రైతులను ప్రభుత్వం ఇదేవధంగా ఇబ్బంది గురి చేస్తే సిపిఎం పార్టీహా రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేస్తామని మంతా తుఫాను కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని అంతేకాకుండా కౌలు రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు లేని రైతులకు కూడా సకాలంలో యూరియా సప్లై చేయాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా కార్యక్రమం చేపడతామని రైతు కూలీ సంఘం డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతులు ఆదయ్య మళ్ళీ.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు...

# విద్యాసంస్థల డ్రైవర్లపై నిరంతర పర్యవేక్షణ కలిగి ఉండాలి

- విద్యాసంస్థలతో ప్రత్యేక రహదారి భద్రతా సమీక్షా సమావేశం
- సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్





ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

విద్యాసంస్థల యాజమాన్యం తమ డ్రైవర్లపై నిరంతర పర్యవేక్షణ కలిగి ఉండాలని, అలాగే రహదారి భద్రతా నిబంధనలపై వారిలో అవగాహన పెంపొందించాలి అని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ కోరారు. మంగళవారం తిరుపతి జిల్లా రవాణా శాఖాధికారి కార్యాలయంలో, జిల్లా రవాణా శాఖ, పోలీసు శాఖల సమన్వయంతో, స్కూల్‌లు, కాలేజీల యాజమాన్య ప్రతినిధులతో ప్రత్యేక రహదారి భద్రతా సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా చోటుచేసుకున్న రహదారి ప్రమాదాల నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రాణ భద్రతను అత్యంత ప్రాధాన్యంగా పరిగణించి, ఎటువంటి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్య డ్రైవింగ్‌కు తావు ఇవ్వరాదన్నారు. ఈ సందర్భంగా మోటారు వాహనాల తనిఖీ అధికారి వనం వెంకట సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యాసంస్థలకు చెందిన బస్సుల ఫిట్నెస్ సర్టిఫికేట్‌లు గడువు ముగియకముందే రెన్యువల్ చేయించుకోవాలని, అనుకోని సంఘటన వల్ల స్కూల్ పిల్లల బస్సు ప్రమాదానికి గురైనప్పుడు ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చిన్నారులను కాపాడుటకు చట్ట ప్రకారం ఏర్పాటు చేసి ఉన్న అత్యవసర ద్వారం వెంటనే తెరుచుకునేలా సులభతరంగా ఉండాలని, అలా లేనప్పుడు తక్షణమే వాటి మరమ్మతులు చేయించి, అద్దం పగలగొట్టుటకు అవసరమైన సుత్తి ఏర్పాటుచేసి, ఎరుపు రంగు అక్షరాలతో అర్థమయ్యేలా అత్యవసర ద్వారం ఉండాలని, యాజమాన్యం తమ బాధ్యతగా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా మోటారు వాహనాల తనిఖీ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ బస్సుల్లో వేగ పరిమితి పరికరం (స్పీడ్ గవర్నర్), జీపీఎస్ ట్రాకింగ్ పరికరాలు, అత్యవసర ద్వారాలు, అగ్ని మాపక పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అనేది క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, పాఠశాల బస్సు డ్రైవర్ల ప్రవర్తనలో నియంత్రణ, డ్రైవింగ్ లో మొబైల్ ఫోన్ వినియోగం, రోడ్డు నియమాలను కచ్చితంగా పాటించే అంశాలపై ప్రాధాన్యత వహించాలనిన్నారు. విద్యార్థుల ప్రాణ భద్రతను నిర్లక్ష్యం చేసిన నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా మోటారు వాహన తనిఖీ అధికారి శ్రీమతి అతికానాజ్ మాట్లాడుతూ జిల్లా రవాణా శాఖాధికారి మార్గదర్శకత్వంలో విద్యాసంస్థ వాహనాలను తాజా వాహన తనిఖీ చెక్‌లిస్ట్ ప్రకారం మరోమారు సమగ్రంగా పరిశీలించనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యాసంస్థ తమ బస్సులను ఆ చెక్‌లిస్ట్ ప్రకారం తనిఖీ చేయించుకొని సర్టిఫికేట్‌ను జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో 10 రోజులలో సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులను తరలించే వాహనాలు నిర్దేశిత వేగ పరిమితులను పాటించాలని, అలాగే స్కూల్ పరిసరాల్లో హెచ్చరిక బోర్డులు, జీబ్రా క్రాసింగ్‌లు, పార్కింగ్ సూచనలు ఏర్పాటుచేయాలని యాజమాన్యాలను కోరారు. “రవాణా శాఖ, పోలీసులు, విద్యాసంస్థల సమిష్టి కృషితోనే విద్యార్థుల భద్రత మెరుగుపడుతుందన్నారు. అన్ని విద్యాసంస్థలు తమ డ్రైవర్లు మరియు వాహన సిబ్బందికి తరచుగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని రవాణా శాఖ అధికారులు సూచించారు.

# ప్రమాదపు అంచులో అల్లపగుంట మాదిగవాడ – సిపిఎం

**–మాదిగవాడులో త్రాగునీరు సరఫరా చేసే పంపుహౌస్ మురుగు నీరుతో కలుషితం**
**–పై ఫిర్యాదు చేయడానికి వెళ్లిన గ్రామస్తులను అవమానపరిచిన పంచాయతీ కార్యదర్శి**
**–సిపిఎం మండల కార్యదర్శి మెలుగు రమేష్**



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేదు:

సత్యవేడు మండలంలోని అల్లవ్పగుంట గ్రామ మాదిగవాడులో త్రాగునీరు సరఫరా చేసే పంపుహౌస్ మురుగు నీరుతో నిండి కలుషితమై దుర్గంధమైన వాసనతో తాగునీరు సరఫరా చేస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి మెలుగు రమేష్ ఆవేదన చెందారు. త్రాగునీరు సరఫరా చేసే పంపుహౌస్ కు ఏదైనా లీకులు ఏర్పడితే ప్రజల పరిస్థితి దారుణంగా వ్యాధులకు గురిఅవ్వడం జరుగుతుందన్నారు. ఈ విషయం స్థానిక అధికారులకు ప్రజలు విన్నవించుకున్నాకూడా పట్టించుకోవడం లేదన్నారు. ఈ



విషయం పై ఫిర్యాదు చేయడానికి వెళ్లిన గ్రామస్తుల దగ్గర పంచాయతీ కార్యదర్శి వెటకారంగా డబ్బులు అప్పు ఇస్తారా, నేను శుభ్రం చేసి ఇస్తాను అని వారిని తిరిగి ప్రశ్నించడం లాంటివి మాట్లాడడం చాలా విడ్డురంగా ఉందన్నారు. ఇప్పటికే గ్రామాలలో కలుషితమైన త్రాగునీరు గ్రామ ప్రజలు తాగడం వల్ల తీవ్రమైన జ్వరాలు దగ్గు అనేక రోగాలకు గురై ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. స్థానిక అధికారులు ప్రజలకు కనీసం మంచి నీరు అందించే పరిస్థితిలో లేరన్నారు. మండల అధికారులు ఇప్పటికయినా స్పందించి పంపుహౌస్ ను సందర్శించి పరిశీలిస్తే అక్కడి పరిస్థితి ఏమిటో అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి విజయభాస్కర్, అల్లపుగుంట గ్రామ రైతు ఆనందయ్య, మనోహర్, మునస్వామి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశం

**ఎస్ వి సి సి డిగ్రీ కళాశాల జాబ్ లో మేళా నిర్వహించడం జరిగినది : తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు**

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



తిరుపతి నియోజకవర్గంలో చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశం కల్పించడమే కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అని ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు తెలియజేశారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్, సిడాప్ ఆధ్వర్యంలో, తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, ఆదేశాల మేరకు ఎస్ వి సి సి డిగ్రీ కళాశాల జాబ్ లో మేళా నిర్వహించడం జరిగినది. తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ లో భాగంగా 20 లక్షలు ఉద్యోగా లు నిరుద్యోగులకు కల్పించాలనే ఉదేశంతో, ఇక్కడ జాబ్ మేళా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. జాబ్ మేళాకు హాజరైన యువతీ యువకులు ను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాకు 20 కంపెనీలు హాజరవుతున్నాయని కావున మీకు నచ్చిన కంపెనీలో ఇంటర్వ్యూకి హాజరై ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన వారికి 13000/- నుంచి 20000/- వరకు కనీస వేతన సదుపాయం కలదు అని తెలియజేశారు, అదేవిధంగా ఉద్యోగంలో సెలెక్ట్ కాని వారికి త్వరలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా తిరుపతి నియోజకవర్గం లో ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాల లో స్కిల్ హబ్ ఏర్పాటు చేశామని అందులో ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడం నిరంతరంగా జరుగుతున్నది కావున యువతీ యువకులు సద్వినియోగం చేసుకోగలరన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ వి సి సి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ నాగరాజు మాట్లాడుతూ పదవ తరగతి నుంచి లేదా ఆ పైన చదువుకున్న యువతీ యువకులు ఈ జాబ్ మేళాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా జాబ్ మేళాకు హాజరైన యువతీ యువకులకు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఆర్. లోకనాథం మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం కల్పించే దిశగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళాకి 20 బహుళ జాతీయ కంపెనీలు మెగా జాబ్ మేళాకు హాజరు అవ్వగా 493 మంది హాజరవుగా 276 మంది వివిధ కంపెనీలకు ఉద్యోగ అర్హత పొందడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో బులెట్ రమణ, టీడీపీ ప్రతినిధి, రమేష్ నాయుడు, జనసేన పార్టీ లీడర్ రాజారెడ్డి, తిరుపతి జిల్లా జనసేన పార్టీ ప్రెసిడెంట్, నరేంద్రనాథ్, కార్పొరేటర్, వేణుగోపాల్, కార్పొరేటర్, నరసింహాచారి, కార్పొరేటర్, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, స్థానిక టిడిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఎస్వీసిసి డిగ్రీ కళాశాల సిబ్బంది ఏపీ ఎస్ ఎస్ డి సి తిరుపతి జిల్లా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆటలతోనే మానసిక ఉల్లాసం

**–టిడిపి అధికార ప్రతినిధి చిన బాబు**

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

ఆటలతోనే విద్యార్థుల్లో మానసిక విల్లాసం పొందుతారని టిడిపిచిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గం అధికార ప్రతినిధి చిన్న బాబు అన్నారు మంగళవారం రామచంద్రపురం మండలం కుప్పం బాదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్యామ్ దా సౌని ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో సొసైటీ ఫర్ సోషల్ సర్వీస్ వారు ఆధ్వర్యంలో క్రీడ సామాగ్రిని పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో మానసిక శారీరిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించారని అన్నారు సేవా సంస్థలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడ సామాగ్రి అందించడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయ వేలు సొసైటీ ఫర్ సోషల్ సర్వీస్ సంస్థ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం ఆర్గనైజర్ యువరాజు తదితరులు పాల్గొన్నారు



# యూరియా సరఫరా పై రైతులు ఆందోళన

- వేరే ఎరువులు కొంటేనే యూరియా అమ్ముతామంటున్న ప్రైవేటు వ్యాపారులు
- రైతులపై అదనపు భారం..సాగు సీజన్ కావడంతో దుకాణాల వద్ద రైతుల బారులు



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

రాష్ట్రంలో ఏర్పడిన యూరియా కొరతను ప్రైవేటు ఎరువుల దుకాణాల నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారు. గవర్నమెంట్ ఆర్బికేలకు మరియు సొసైటీలకు 70% సరఫరా చేస్తున్నారు 30% ప్రైవేట్ డీలర్లకు సరఫరా చేస్తున్నారు 30% లో హోల్సేల్ డీలర్లకు 25% ఇస్తున్నారు రిటైలర్లకు 5% అందుతున్నది 5% లో యూరియాతో లింకులు ఏర్పాటు చేస్తున్నారు డీలర్స్ లి.

**అధికారులు డీలర్స్ కుమ్మక్కై**

అధికారులు డీలర్స్ కుమ్మక్కైనట్లు తెలియజేస్తున్న అన్నదాతలు లేకుంటే ఈ లింకులు ఏంటి యూరియా మొత్తం గవర్నమెంట్ సరఫరా చేసినట్లయితే డీలర్స్ కు ఇన్ని అగచాట్లు ఉండేటివి కాదని అన్నదాతలు వాపోతున్నారు. లింకులు ఏ విధంగా నైనా ఆపాలని అన్నదాతలు ఆందోళన చేస్తున్నారు. సన్న కారు రైతులకు గవర్నమెంట్ వారు అప్పులు ఇవ్వరు ప్రైవేట్ డీలర్స్ దగ్గర మేము కొంత అప్పు చేసి తీసుకొస్తున్నాం అని తెలియజేసిన అన్నదాతలు. అధికారులు ఇకనైనా కళ్ళు తెరిచి రిటైలర్స్‌కు లింకు లేకుండా యూరియాను సరఫరా చేయాలని రైతులు కోరుకుంటున్నారు. యూరియా కోసం వెళ్లిన రైతులకు ఇతర ఎరువులు, పురుగుల మందులు కొనుగోలు చేయాలని చెబుతుండటంతో వారు ఆందోళన చెందుతున్నారు..అలాగే డీఏపీ, 20-20-13, 14-35-14, 28-28-0 కాంప్లెక్స్ ఎరువులను కొనుగోలు చేయాల్సిందిగా లంకె పెడుతున్నారు. అవి కొనుగోలు చేస్తేనే యూరియా బస్తాలు ఇస్తామనే నిబంధన పెట్టడంతో రైతులు అవసరం లేకున్నా కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అందులోనూ అవసరం లేని ఎరువులకు అధికంగా ధర ఉండటంతో రైతులపై అదనపు ఆర్థికభారం పెరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా పంటల సాగు సీజన్ నడుస్తోంది.ఇప్పటికే వరి, ఇతర ఆరుతడి పంటలు సాగు చేసిన రైతులు కలుపు తీసే దశలో ఎరువులు వేయాల్సి ఉండగా.. వరి నాట్లు వేసే రైతులు ప్రారంభంలోనే అధిక ఎరువులు కొనుగోలు చేస్తారు. బోరు బావుల కింద వరి సాగు చేసే రైతులు ఇప్పటికే నాట్లు పూర్తిచేసుకుని కలుపు దశకు చేరుకోగా.. సాగునీటి ప్రాజెక్టుల కింద ఆయకట్టులో నాట్లు జోరుగా సాగుతున్నాయి. అయితే ఈసారి రాష్ట్రం కోరిన మేరకు కేంద్రం ఎరువులను కేటాయించలేదని ప్రభుత్వం చెబుతోంది. కేటాయించిన ఎరువుల్లో సగం కూడా సరఫరా చేయలేదని ఆక్షేపిస్తోంది.

## వన్ హెల్త్ వీక్ -2025 బ్యానర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

వన్ హెల్త్ వారోత్సవాలు సందర్భముగా వన్ హెల్త్ వీక్ 2025 బ్యానర్ ను స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు మంగళవారం డి ఎమ్ అండ్ హెచ్ ఓ డా, బాలకృష్ణ నాయక్, డి ఎస్ ఓ, డా జితేంద్ర తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వన్ హెల్త్ వీక్ -2025 కార్యక్రమం నవంబర్ 3 వ తేది నుండి 9 వ తేది వరకు జరుగుతుందని సదరు కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై వ్యక్తిగత ఆరోగ్యాన్ని, జంతు ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడటానికి కృషి చేయాలని మానవుల జంతువుల మరియు పర్యావరణం ఆరోగ్యం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని, పర్యావరణ మార్పులు, జంతువుల నుండి మనుషులకు వ్యాపించే వ్యాధులు వంటి సవాళ్లను ఎదుర్కోవటానికి వన్ హెల్త్ వీక్ -2025 కార్యక్రమం పై మారు మూల గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించటమే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సుబ్బరాజు,సూపర్వైజర్ ప్రసాద్, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతిమయాత్రకు కూడా తప్పని కష్టాలు

**వర్షపు నీరు నిండి చెరువు లాగా తలపిస్తున్న కొత్త కన్నలి స్మశాన వాటిక స్మశాన వాటికను బాగు చేయించాలంటూ గ్రామస్తులు ఆవేదన**



ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి పంచాయతీ కొత్త కన్నలి గ్రామ సమీపంలోని స్మశాన వాటిక వర్షపు నీరు చేరి చెరువు లాగా మారింది. దీంతో ఎవరైనా మరణిస్తే ఇక్కడ అంతిమ యాత్ర చేయడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్రతికినన్నాళ్లు కష్టాలు తప్ప లేదంటే మరణించిన తర్వాత కూడా భౌతికకాయాన్ని పూడ్చుడానికి కష్టాలు తప్పడం లేదంటూ గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఈ స్మశానం రోడ్డుకి కింద ఉండడంతో వర్షం వస్తే మొత్తం నీటితో నిండిపోతుంది. దీంతో మృతి చెందిన వారిని పూడ్చుడానికి గుంత తీయాలన్నా కూడా అందులోకి వర్షపు నీరు చేరిపోవడంతో పూడ్చలేక ఇబ్బంది పడుతున్నారు. గ్రామములో ఆదివారం గ్రామంలో ఒక వ్యక్తి మృతి చెందితే వారిని పూడ్చుడానికి గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొత్త కన్నలి సమీపంలోని ఎస్టీ కాలనీ వద్ద విశ్వ బ్రాహ్మణులకు సంబంధించిన స్మశానం పూర్తిగా వర్షపు నీటితో నిండిపోయి ఉంది. అధికారులు స్పందించి స్మశాన వాటికలను బాగు చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు...

## గరుడా వారధి ఫ్లైఓవర్ ను పరిశీలించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి టౌన్



గడిచిన నెల కాలంలో తిరుపతి గరుడా వారధి ఫ్లైఓవర్ పైన వరుస ప్రమాదాలు జరిగిన విషయం తెలిసిందే నివారణ చర్యలలో భాగంగా తుడా చైర్మన్ తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి, మున్సిపల్ అధికారులతో కలసి




పరిశీలించారు.ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గరుడ వారధి ఫ్లైఓవర్ పై వాహనాలు అతివేగంతో నడపడం వల్ల ప్రమాదాలకు దారితీస్తోంది అని తెలిపారు. ముఖ్యంగా యువత అతివేగంగా ఫ్లైఓవర్ పైన వాహనాలు నడపడంతో గత నెల రోజుల్లో ఇద్దరు యువకులు మృత్యువాత పడ్డారని తెలిపారు. గడిచిన వారం రోజుల వ్యవధిలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోవడం జరిగిందని తెలిపారు. తక్షణమే ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ శాఖ అధికారులకు సూచించారు. ప్రమాదకర మలుపు వద్ద శాశ్వత పరిష్కారం చేయాలని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మున్సిపల్ అడిషనల్ కమిషనర్, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ అధికారులు పాల్గొన్నారు...



# ఈ పందిరి ఎవరికోసం? ఎందుకోసం?

## - భక్తుల భావోద్వేగాలను దోపిడీ చేస్తున్న దళారి వ్యవస్థ పై ఆగ్రహం

ప్రజాభూమి – శ్రీకాళహస్తి టౌన్ :

శ్రీకాళహస్తి దేవస్థానంలో భక్తుల కోసం ఏర్పాటు చేసినట్టు కనిపిస్తున్న ఒక ప్రత్యేక పందిరి ఇప్పుడు భక్తుల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. వేలాది మంది భక్తులు ఫస్ట్ గేటు నుంచి సెకండ్ గేటు దాకా క్యూలో నడుస్తూ వస్తున్న సమయంలో, వాహన పార్కింగ్ ప్రదేశం దగ్గర కొంతమంది వ్యక్తులు 'ప్రైవేట్ దర్శనం' పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నట్టు భక్తులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. మేమే మీకు త్వరగా దర్శనం చూపిస్తాం ఎంత ఇవ్వండి, అంతే వెంటనే లోపలికి తీసుకెళ్తాం అంటూ ప్యాకేజీలు ఆఫర్ చేసే వ్యక్తులు దర్శనార్థుల విశ్వాసాన్ని ఆసరాగా చేసుకుని దోపిడీ కొనసాగిస్తున్నారని భక్తులు చెబుతున్నారు. తీరా ఆ డబ్బులు ఇచ్చి లోపలికి వెళ్లిన తర్వాత కూడా సేవలు సరిగా అందకపోవడంతో భక్తులు మోసపోయిన



భావంతో తిరిగి వచ్చి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వందలాది మంది ఇదే ఫిర్యాదులు చేస్తున్నారు.

**భక్తుల ప్రశ్నలు ఇలా అధికారుల మౌనం..:**ఈ పందిరి అసలు ఎవరి అనుమతితో వేసారు భక్తుల కోసం పెట్టారా లేక దళారుల కోసం తాత్కాలిక 'కలెక్షన్ కౌంటర్'లా మార్చారా దేవస్థానం అధికారులు, పోలీసులు ఇవన్నీ చూడలేదా పార్కింగ్ ప్రదేశం నుంచే దోపిడీ ఎందుకు జరుగుతోంది?

**తక్షణ చర్యలు తీసుకోండి భక్తుల డిమాండ్ :**పందిరి పెట్టి దోపిడీ జరగడమేంటి? దర్శనం కోసం వచ్చే భక్తులను ముసుగేసిన దళారులు ఇలా నేడేనా మొదలైందంటే రేపు స్థిరంగా మారిపోతుంది అంటూ భక్తులు ఘాటుగా ప్రశ్నిస్తున్నారు. ఆలయ చైర్మన్ , ఈవో, పోలీసులు తక్షణమే స్పందించి ఆ పందిరిని తొలగించాలి దళారీ వ్యవస్థను నిర్మూలించాలి భక్తులకు స్వచ్ఛమైన, పారదర్శక దర్శనం కల్పించాలి అని విజ్ఞప్తి చేస్తున్నారు.

## నాయుడుపేట 10,11 వార్డుల్లో కోటి సంతకాల సేకరణ

**సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**

ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట



ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నాయుడుపేట మున్సిపాలిటీ లోని 10,11 వార్డుల్లో నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. తమ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణకు చేస్తున్న కుట్రలను కోటి సంతకాలు పూర్తి చేయడం ద్వారా అడ్డుకుంటామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అనంతరం స్థానిక వైసీపీ నాయకులతో కలిసి నాయుడుపేట మున్సిపాలిటీలోని 10,11 వార్డుల్లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి.మాధవ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, మున్సిపల్ కౌన్సిలర్లు, పాపా రెడ్డి చంద్రారెడ్డి, దారా.రవి, పాలేటి నాగార్జున, చదలవాడ కుమార్, వైసీపీ నాయకులు నాగిరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, నాగిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి, బైనా.మల్లికార్జున్ రెడ్డి, పేర్నాటి.రాహుల్, షేక్ రహంతుల్లా, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రాణ సంకటంగా యమపాశాలు.. పట్టించుకోని అధికారులు

**- విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది**

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు



చిట్టమూరు మండలంలో ఆరూరు గ్రామంలో వ్యవసాయ పొలంలో విద్యుత్ తీగలు తెగి 30 రోజులు కావస్తున్న లైన్ మాన్ కి చెప్పిన వైర్ ను రైతు తెచ్చుకోమని చెప్పడం గమనార్హం,కనీసం చూడకుండా , స్పందించకుండా, రైతు కాల్ చేసిన ఫోన్ లిఫ్ట్ చేయకుండా,కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. వాటినీ కింద నుంచి తలకు తగిలేంత కిందకు ఉన్నాయి. పొలంలో పనిచేసే సమయంలో భయం వేస్తోంది. కరెంటు తీగలు సరిచేయాలని స్థానికంగా ఉండే సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా సరిచేయడం లేదని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది. నిర్వహణ లోపంతో విద్యుత్ తీగలు తెగిపోయి, కిందకు లూజ్ లైన్లుగా మారి దండేల మాదిరి ప్రమాదకరంగా వేలాడుతున్నాయి.గాలి దూమారం వచ్చినప్పుడు తీగలు ఒకదానికి ఒకటి తాకి మంటలు వ్యాపిస్తున్నాయి.విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటుచేసిన కరెంటు తీగల నిర్వహణ సరిగా లేకపోవడంతో ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని రైతు బల్లి ఉదయ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల చేయి ఎత్తకపోయినా మనిషి తలకు తగిలే విధంగా మారాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు ఏమరుపాటుగా ఎడ్లను అదిలించేందుకు చేయిపైకెత్తితే తీగలు తగలి విద్యుత్‌షాక్ తగిలే అవకాశాలు ఉన్నాయి. ప్రాణనష్టం జరగకముందే అధికారులు స్పందించాలని పలువురు రైతులు కోరుతున్నారు. వేలాడుతున్న తీగలను సరిచేయాలని వేడుకుంటున్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాలు

ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట

మండల స్థాయి చెకుముకి టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ పెళ్లకూరు, నాయుడుపేట, ఓజిలి మండల కేంద్రాల్లో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెళ్ళకూరు మండలంలోని 8 పాఠశాలలు పాల్గొన్నాయి. మండలంలోని నుంచి పెళ్లకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తాళ్వాయిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శిరసనం బేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు జిల్లా టాలెంట్ టెస్టులకు ఎంపికయ్యాయి. అలాగే నాయుడుపేట మండలంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ కు ప్రైవేటు పాఠశాలలు 17 పాల్గొన్నారు. నాయుడుపేట మండలంలోని ఎల్.ఏ సాగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పుదూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, నాయుడుపేట విజన్ హై స్కూల్ లు జిల్లా చెకుముకి టెస్టులకు ఎంపికయ్యాయి. ఓజిలి మండలంలో 8 పాఠశాలలు చెకుముకి టాలెంట్ టెస్టుకు పాల్గొన్నాయి. ఓజిలి మండలం నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిల్లమానుచేను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం, కురుగొండ హరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లు జిల్లా చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలకు ఎంపికయ్యాయి. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెళ్ళకూరు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు, నాయుడుపేట ఎల్.ఏ సాగరం, ప్రధానోపాధ్యాయురాలు, ఓజిలి ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల సిబ్బంది పాల్గొని బహుమతి ప్రధానం చేశారు...



## హొటళ్లలో శుచిత లేకపోతే కఠిన చర్యలు

**ఫుడ్ సేఫ్టీ శాఖ విజిలెన్స్ - సన్నిధి వీధిలో ఆకస్మిక తనిఖీలు**

**గణేష్ భవన్‌కి తాత్కాలికంగా వ్యాపార నిషేధం**

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



శ్రీకాళహస్తి దేవస్థానం పరిసర ప్రాంతమైన సన్నిధి వీధిలో ఉన్న హొటళ్లపై మంగళవారం ఫుడ్ సేఫ్టీ శాఖ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జగదీష్ పర్యవేక్షణలో జరిగిన ఈ తనిఖీల్లో శుచిత, నాణ్యత ప్రమాణాలు పాటించని హొటళ్లకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా గణేష్ భవన్ హొటల్‌లో శానిటేషన్ సమస్యలు, అనుమతి లేకుండా వ్యాపారం కొనసాగించడం వంటి అంశాలు గుర్తించిన అధికారులు తాత్కాలికంగా వ్యాపారం నిలిపివేయాలని ఆదేశించారు. నాణ్యత పరంగా లోపాలు సరిదిద్దుకుని, సరైన లైసెన్స్ పొందిన తరువాతే కార్యకలాపాలు పునఃప్రారంభించవచ్చని నోటీసు అందజేశారు. ప్రజలు, భక్తుల ఆరోగ్యం ప్రధాన్యం. హొటళ్లలో శుచికరత, నాణ్యత, ఆహార భద్రత తప్పనిసరి అని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జగదీష్ హెచ్చరించారు. హొటళ్లలో ఉపయోగించే కూరగాయలు, ఆకుకూరలు తాజాగా తెచ్చుకుని వండాలి, గడువు ముగిసిన వస్తువులు వాడకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అదనంగా, హొటళ్లలో అయోడైజ్డ్ ఉప్పు తప్పనిసరిగా వాడాలని సూచించారు..అన్ని హొటళ్ల యాజమాన్యాలు ఫుడ్ సేఫ్టీ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# జింకలమిట్టలో మినీ గోకులం షెడ్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని





ప్రజా భూమి ప్రతినిధి,పాకాల,

పాకాల మండలం పరిధిలోని దామలచెరువు పంచాయతీ జింకలమిట్ట గ్రామంలో మినీ గోకులం షెడ్ కు భూమి పూజ.ముందుగా మినీ గోకులం భూమి పూజకు విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నానికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు. చంద్రగిరి నియోజకవర్గంలోని పాడి రైతులకు మినీ గోకులాలు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,పశు సంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును కోరిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని. ఎమ్మెల్యే పులివర్తి నాని విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి,పశు సంవర్ధక శాఖ మంత్రి. మంగళవారం దామలచెరువు పంచాయతీ జింకలమిట్ట గ్రామంలో మినీ గోకులంకు భూమి పూజచేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని గారు.అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాలలో గత పాలకులు స్వార్ధ ప్రయోజనాల, నిర్లక్ష్య వైఖరితో రైతులను, రైతాంగాన్ని గాలికి వదిలేసిన గత పాలకులు.ఎలక్షన్ సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే పులివర్తి నాని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రైతులను, రైతాంగాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా వర్షాకాలంలో పాడి ఆవులు వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులు పడుతున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలానికి అన్. ఆర్. జీ.ఎస్ నిధుల ద్వారా సుమారు 267 గోకులాలను మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం.267 గోకులాలకు సుమారు 5 కోట్ల 94 లక్షల 5 వేల రూపాయలను మంజూరు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఉదాహరణకు 2 అవుల మినీ గోకుళంకు 1 లక్ష 65 వేల రూపాయలు,4 ఆవుల మినీ గోకుళంకు 1 లక్ష 90 వేల రూపాయలు,6 ఆవుల మినీ గోకుళంకు 2 లక్షల 35 వేల రూపాయలుగా ప్రభుత్వం నిర్ణయించినట్లు ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సాగు చేస్తున్న వెత్తల తడుకు దళితుల పై దౌర్జన్యం చేసిన ఫారెస్ట్ రేంజర్

## ఫారెస్ట్ రేంజర్ పై చర్యలు తీసుకోవాలి - సిపిఎం

ప్రజాభూమి ప్రతినిధి - నారాయణవనం





తిరుపతి జిల్లా నారాయణవనం మండలం వెత్తల తడుకు గ్రామంలోని దళితులు సాగు చేస్తున్న వ్యవసాయ భూమి పైకి పది మంది ఫారెస్ట్ సిబ్బందితో దౌర్జన్యం చేసిన ఫారెస్ట్ రేంజర్ డి.మాధవి పై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ తిరుపతి జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ..1975లో ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి ఇచ్చిన ఆదేశాల ప్రకారం దళితులకు భూమి దక్కిందని వారు ఆ భూమిలో వ్యవసాయ క్షేత్రాన్ని నిర్మించి వ్యవసాయం చేసుకుంటున్నారని ఈ సమస్య పై 2016లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఎస్టీ, ఎస్సీ కమిషన్ చైర్మన్ కారం.శివాజీ, దళితులతో మాట్లాడి జిల్లా కలెక్టర్ కి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని అయితే అధికారులు ఇప్పటి వరకు పట్టాలు మంజూరు చేయలేదని తెలిపారు. ఏఎస్ నెంబర్ 148 / 1975తో ఫారెస్ట్ అధికారులు వేసిన కేసుని జిల్లా కోర్టులో కొట్టివేయడం జరిగిందన్నారు. ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ ఇచ్చిన ఆదేశాల్లో ఆరెప్ప మొదలి, సామినేని ఆదయ్య, గురవయ్య అనే ముగ్గురు ఉన్నారని మొదటి ఇద్దరికి మాత్రం వ్యవసాయం చేసుకోవడానికి అనుమతిస్తూ దళితులకు అడ్డుకోవడం సరైనది కాదని కోరారు. నూతన కూటమి ప్రభుత్వానికి పవన్ కళ్యాణ్ ఆఫీస్ కి గ్రామస్తులు వెళ్లి ఫిర్యాదు చేశారని తెలుగుదేశం కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేశారని ఆ ఫిర్యాదులు స్థానిక రెవెన్యూ కార్యాలయాల వచ్చి ఉన్నాయని వాటి మీద చర్యలు తీసుకోవాల్సి ఉందని తెలిపారు. హైకోర్టులో కేసు పట్టాల కొరకు జరుగుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అత్యుత్సాహంతో ఇటువంటి దుందుడ్డుకు చర్యలకు పాల్పడడం సరైనది కాదని తెలిపారు. దళితులు భూమిని చదును చేసుకొని వ్యవసాయ క్షేత్రాన్ని నిర్మించుకొని ఫెన్సింగ్ చేసుకొని వ్యవసాయం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ విషయం స్థానిక ప్రజలకే కాక రెవెన్యూ అధికారులకి ఫారెస్ట్ అధికారులు కూడా తెలుసునని తెలిపారు. ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న ఫారెస్టర్ అధికారి డి.మాధవి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. దళితుల పోరాటానికి అన్ని రాజకీయ పార్టీలు దళిత సంఘాలు అండగా ఉండాలని కోరారు...

# ఉచ్చూరు రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కొత్తపాలెం సొసైటీలో యూరియా పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద సొసైటీ ఛైర్మెన్ ఉచ్చూరు రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నాడు వాకాడు ఏఎంసి ఛైర్మెన్ దారా ప్రమీల చేతుల మీదుగా రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ ఛైర్మెన్ దారా ప్రమీల, మండల వ్యవసాయాధికారి సుచేంద్ర ప్రసాద్, ఉచ్చూరు రవీంద్ర రెడ్డి లు మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి రైతుకు యూరియా కొరత లేకుండా అందుబాటులో యూరియా కార్డులను తీసుకుని వచ్చి యూరియా కార్డులు ద్వారా రైతులకు యూరియా సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. యూరియా కార్డుల ద్వారా ఒక ఎకరా పొలానికి మూడు బస్తాలు చొప్పున మూడు విడతలుగా రైతులకు యూరియా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి సుచేంద్ర ప్రసాద్, పెన్నకి చెరువు సాగునీటిసంఘం అధ్యక్షులు నెల్లూరు మోహన్ రెడ్డి, కోట బిట్ వన్ ఎంపీటీసీ దారా సురేష్, కొత్తపాలెం ఎంపీటీసీ నారాయణ, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టిగుంట సురేంద్ర బాబు, బూత్ కన్వీనర్ లు చేవూరు కోటేశ్వరరావు, చింతల కోటయ్య సీనియర్ నాయకులు కంచి ఆది శేషయ్య అగ్రికల్చర్ అసిస్టెంట్ భూషణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు...

# 25 కుటుంబాలకు పలసరుకులు, కూరగాయలు అందజేత



ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడుపబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఒంగోలు గాంధీ రోడ్డు లోని శ్రీ అనంత కోదండ రామాలయంలో కార్తీక మాసం పర్వదినాలను పురస్కరించుకుని 25 కుటుంబాలకు ప్రవాస భారతీయులు రామిరెడ్డి వేంకటరామిరెడ్డి, హైమావతమ్మ, లావణ్య, మధు కిరణ్ రెడ్డి ల కుటుంబ సభ్యులచే 85వేల రూపాయల విలువ చేసే ఫలసరుకులు, కూరగాయలు, సంభావనలను ఆలయ ప్రధాన అర్చకులు, ప్రకాశం జిల్లా వైఖాన సంఘం ఉపాధ్యక్షులు దీవి అనంత కళ్యాణ చక్రవర్తి, రత్నాకరం మనోహర్ కల్యాణ్, సంస్థ ప్రతినిధులు మాధవి, వంశీ ప్రియల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు మాట్లాడుతూ..సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న అనేక సామాజిక, సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ రోజు దాతల దాతృత్వంతో 25 కుటుంబాలకు ఫలసరుకులు, కూరగాయలు, సంభావనలను అందజేయడం జరిగిందని మునుమందు దాతల దాతృత్వంతో మరెన్నో కార్యక్రమాలు చేయడానికి సంస్థ ప్రతినిధులు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు డి.కిషోర్ బాబు, రవికుమార్ ఆచార్యులు, ప్రవీణ పాల్గొన్నారు...

# ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసిన ఎంఆర్ పల్లి పోలీసులు

- స్థలం కబ్జా చేయాలని దురుద్దేశంతో యశోద
- మాల మాదిగలకు ఇక్కడే పని అంటూ కులం పేరుతో దూషణలు
- కులం పేరుతో దూషిస్తే ఎంతటి వారినైనా చట్టం శిక్షిస్తుంది

ప్రజాభూమిప్రతినిధి - తిరుపతినేరవిభాగం




తిరుపతి రూరల్ మండలం,గాంధీ పురం పంచాయతీలో ల్యాండ్ ఓనర్ రాజేశ్వరరావు దగ్గర 2017లో యశోద అక్కడ రెంటల్ తీసుకొని పవర్ లూమ్స్ పెట్టుకొని వ్యాపారం చేస్తుండగా ఆమె రెంట్ కట్టలేని ఉద్దేశంతో కాళీ చేయనందున సంవత్సరం క్రితం బలవంతంగా స్థలం యజమాని కాళీ చేయించారు.అంతేకాకుండా వస్తువులు అన్ని డ్యామేజ్ చేసి కొన్ని ఎత్తుకెళ్లారు. సదరు కేసు లు కోర్టు లో ఉండగానే మరల సోమవారం ఉదయం 11 గంటల ప్రాంతం లో స్థల యజమాని రాజేశ్వరరావు దగ్గర రెంటల్ అగ్రిమెంట్ చేసుకున్న రత్నమ్మ వెళ్ళి అక్కడ క్లీనింగ్ చేయుచుండగా, యశోద అడ్డుపడటంతో ఇరువురులు గలాట పడ్డారు. అయితే రత్నమ్మ వెంట వచ్చిన ఆమె మనుషులు సిపిఐ పార్టీ వారు కలిసి కొట్టినారు అని దెబ్బలు తగిలినాయి అని పిర్యాదు ఇచ్చారు. సదరు ఫిర్యాదు పై తిరుపతి రూరల్ ఎస్సై శిక్షావలి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సదరు బాధితురాలు చిన్న రత్నమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు యశోద పైన ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినట్లు సిఐ టి చిన్న గోవిందు తెలిపారు. అగ్రిమెంట్ దారులు యశోద స్థలంలో అక్రమంగా షెడ్డు నిర్మించుకొని ఆ స్థలంలో కబ్జా చేయాలని దురుద్దేశంతో గతంలో కేసులు పెట్టినట్టు అనుమానాలు ఉన్నాయి. రత్నమ్మ తన స్థలంలో క్లీనింగ్ చేసుకోవడానికి కూలీలతో వెళ్లి అక్కడ వర్క్ చేసుకుంటూ ఉండగా యశోద వచ్చి మాల మాదిగలకు ఇక్కడ ఏమి పని ఎవరు లోపలికి రానిచ్చారు అంటూ కులం పేరుతో దూషిస్తూ దగ్గర్లో ఉన్న రాడ్ తీసుకొని రత్నమ్మ పైన దాడి చేయగా సదరు బాధితురాలకు చెయ్యి విరగడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఎమ్ ఆర్ పల్లి పోలీసులు విచారణ చేపట్టి యశోద పైన ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినట్లు మీడియా వారికి తెలిపారు.

# పలువురి పై కొండ తేనెటీగల దాడి

సివిల్ సప్లై యంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జ్ వెంకటేశ్వరరావు పై తేనెటీగల దాడి

ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు






తిరుపతి జిల్లా వాకాడు మండల కేంద్రంలోని స్వర్ణముఖి బ్యారేజ్ దిగు ప్రాంతాన రోడ్డు పై వెళ్తున్న వాహన చోదకులు 8 మంది పై తేనెటీగలు దాడి చేయగా ముగ్గురు ఎక్కువగా గాయపడడం జరిగింది. వీరు పల్లెపాలెంకి చెందిన తాండ్ర వెంకటరమణయ్య, బాలిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన మీజూరు రమణయ్య, సివిల్ సప్లై యంఎల్ఎస్ పాయింట్ పాయింట్ ఇంచార్జ్ వెంకటేశ్వరరావు, మధ్యాహ్నం భోజనం నిమిత్తం విద్యానగర్ వెళ్లి భోజనం చేసుకుని ద్విచక్ర వాహనం పై తిరిగి విధులకు వస్తుండగా వాకాడు స్వర్ణముఖి బ్యారేజ్ సమీపాన తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేయడం వల్ల గాయాలు అయ్యాయి. అనంతరం హుటా హుటిన వెంటనే వాకాడు సామాజిక ఆరోగ్య కేంద్రంనికి చేరుకోగా అక్కడి డ్యూటీ డాక్టర్ జేమ్స్ రోహిత్ సెలైన్లు, ఇంజక్షన్లు ఇచ్చి మెరుగైన వైద్యం అందించారు. వీరు ముగ్గురు డాక్టర్ పర్యవేక్షణలో ఉన్నారు...

# సి రామాపురంలో "భేటీ బచావో బేటి పడావో " ర్యాలీ



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం

రామచంద్రాపురంమండలంలోని సి రామాపురం గ్రామంలో మిషన్ శక్తి-సంబల్ కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భేటీ బచావో... బేటి పడావో చేపట్టారు. మంగళవారం లోకమాతాపురం లోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కే మనీలా ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల బాలికలకు, పిల్లల అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల నిషేధం పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో, పాఠశాల ఉపాధ్యాయులు హరిబాబు అంగన్వాడీ కార్యకర్త పి రూప బాల బాలికలు పాల్గొన్నారు.




# ఎస్వీ గోశాలను పరిశీలించిన టీటీడీ ఈవో




ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి(తిరుమల)

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర గోశాలను మంగళవారం టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ పరిశీలించారు. గోశాల నిర్వహణ, గోవులకు అందుతున్న దాణా, వసతి, వైద్యం, తాగునీరు, పరిశుభ్రత తదితర అంశాలను టిటిడి ఈవోకు ఇంఛార్జీ డైరెక్టర్ డి. పణికుమార్ నాయుడు వివరించారు. దాదాపు 500 గోవులకు ఆధునిక వసతులతో నిర్మిస్తున్న సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ భవనాన్ని, గోశాలలో గోవులు, పేయ దూడలు ఉంటున్న షెడ్లను పరిశీలించారు.గోశాలలో పశువుల సంఖ్య, దాణా మిక్సింగ్ ప్లాంటు, యూనిట్ వంటి కార్యాకలాపాలను ఈవో పరిశీలించారు. గోశాల, అగరబత్తిల యూనిట్ లోని సిబ్బందితో ఈవో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యులకు ముఖ్య విజ్ఞప్తి..!

## చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి ,తిరుపతి రూరల్

కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు చేపట్ట వలసిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంను బుధవారం నుంచి ప్రారంభించడం జరుగుతుంది. చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం దామల చెరువు పంచాయతీ బందార్ల పల్లి గ్రామంలో మనందరి ప్రియతమ నాయకులు, చంద్రగిరి నియోజకవర్గం పార్టీ ఇన్చార్జి లి చెవిరెడ్డి మోహిత్రెడ్డిలి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభిస్తారు. అదే రోజున చంద్రగిరి నియోజకవర్గంలోని 114 గ్రామ పంచాయతీల్లో పార్టీ క్యాడర్ సంతకాల సేకరణను చేపట్టాల్సి ఉంటుంది. ఆ మేరకు గ్రామ పంచాయతీ పరిధిలోని పార్టీ నాయకులు అందరూ సన్నద్ధం కావాలని విజ్ఞప్తి చేస్తున్నాము. కావున అన్ని మండలాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కోటి సంతకాల సేకరణను పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని మనవి చేస్తున్నామ.

# మహాత్మా గాంధీజీ విగ్రహానికి మరమ్మత్తులు చేపించిన ఉచ్చూరు రవీంద్ర రెడ్డి

## -రవీంద్ర రెడ్డికి ధన్యవాదములు తెలిపిన జరుగుమల్లి గ్రామ యువత, ప్రజలు



ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం జరుగుమల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఉచ్చూరు రవీంద్ర రెడ్డి గ్రామ నడిబొడ్డున గత కొద్ది నెలలుగా మహాత్మా గాంధీ విగ్రహానికి రెండు చేతులు విరిగి పడి చేతిలో ఉండాల్సిన కర్ర కూడా లేని మహాత్మా గాంధీ విగ్రహానికి తన సొంత వ్యయంతో మరమ్మత్తులు చేయించి గాంధీ విగ్రహానికి సుందర రూపం తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జరుగుమల్లి గ్రామ యువత, ప్రజలు ఉచ్చూరు రవీంద్ర రెడ్డికి అభినందనలు తెలిపారు...

# ముక్కంటి సేవలో సుమన్ టీవీ సి.ఈ.వో రోషన్

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ కొట్టే సాయి, తిరుపతి రూరల్ అధ్యక్షులు వెంకట్ రాయల్**



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

దక్షణ కైలాసంగా పేరు గాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మ వారిని మంగళవారం ప్రముఖ సుమన్ టీవీ సి.ఈ.వో రోషన్ తన జన్మదినం పురస్కరించుకుని కుంటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద శ్రీకాళహస్తీశ్వరాయం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, జనసేన తిరుపతి రూరల్ అధ్యక్షులు వెంకట్ రాయల్ ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి స్వామి అమ్మవారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అంతకుముందు తిరుమల శ్రీవారికి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో టాక్ ఆఫ్ ది టౌన్ పత్రిక ఎడిటర్ మునిరామ్ రెడ్డి, జనసేన శ్రీకాళహస్తి నాయకులు పసుపులేటి నవీన్, సిరిపురం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు...

# ప్రజాభూమి

తూర్పుగోదావరి 12

బుధవారం , 5 నవంబర్, 2025


## నవంబర్ 10 నుండి లెప్రసీ సర్వే - వైద్య సిబ్బంది పాల్గొనాలి

- టీబీ కేసులపై గృహ సందర్శన
- వైద్య సేవల స్థితిని పరిశీలించిన అదనపు వైద్యాధికారి వసుంధర



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లా అదనపు వైద్యాధికారి డా. ఎన్. వసుంధర మంగళవారం లాలాచెరువు పరిధిలోని హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్-1 నందు బి-పాల్ ఎం టీబీ కేసుకు సంబంధించిన హెూం విజిట్ (గృహ సందర్శన) మంగళవారం నిర్వహించారు. పేషెంట్‌లకు అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అద్దేపల్లి, అంబేద్కర్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్లను సందర్శించి, రెండు ఆల్ ఓరల్ లాంగ్ టర్మ్, షార్ట్ టర్మ్ బేడాక్విలిన్ టీబీ కేసులను పరిశీలించారు. వారికి అందుతున్న చికిత్స విధానంఫాలోఅప్ వివరాలను పరిశీలించిన అనంతరం ప్రతి నెలా క్లినికల్ ఫాలోఅప్‌లు తప్పనిసరిగా చేయాలని వైద్య సిబ్బందికి సూచిం చారు. ఆశా కార్యకర్తలతో మాట్లాడుతూ ఇంటెన్సిఫైడ్ టీబీ క్యాంపెయిన్‌లో భాగంగా, వల్నరబుల్ పాపులేషన్‌ను స్క్రీన్ చేసి నిక్షయ్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచిం చారు. టీబీ సాధి యాప్‌ను ఫీల్డ్ స్థాయిలో విస్తృతంగా ఉపయోగించాలని ఆమె సూచించారు. ఈ నెల 10వ తేదీ నుండి ప్రారంభమయ్యే లెప్రసీ సర్వేలో వైద్య సిబ్బంది అందరూ చురుకుగా పాల్గొని ఇంటింటి లెప్రసీ సర్వేను విజయవంతం చేయాలని ఆదేశించారు.

## పారిశ్రామికాభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం

**యువత, మహిళలు పరిశ్రమల స్థాపనపై దృష్టి సారించాలి.**

**ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచనలు మేరకు అవగాహన సదస్సు.**

**కొత్తపేటలో అవగాహన సదస్సు నిర్వహించిన డీఆర్డీఏ పీడీ సాయినాథ్ జయచంద్ర.**






ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

కొత్తపేట - పరిశ్రమల స్థాపనపై యువత, మహిళలు దృష్టి సారించాలి, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అని డీఆర్డీఏ పీడీ సాయినాథ్ జయచంద్ర సూచించారు. కొత్తపేట బుల్లి సత్యం కాపు కళ్యాణమండపంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ఎంఎస్ఎమ్ఈ అవగాహనా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచనలు మేరకు ఈ సదస్సు నిర్వహించామని, గ్రామీణ యువత, మహిళల్లో పారిశ్రామిక చైతన్యం పెంపొందించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. చిన్న పరిశ్రమలు, స్వయం ఉపాధి పథకాలు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కీలకం అని సాయినాథ్ జయచంద్ర తెలిపారు. స్థానికంగా లభించే వనరులను వినియోగించి కొబ్బరి, అరటి, చేపల ఉత్పత్తులతో అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చని చెప్పారు. ప్రభుత్వం ఎంఎస్ఎమ్ఈ, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎమ్ఈ పథకాల ద్వారా రుణ సదుపాయాలు, శిక్షణ, సాంకేతిక సహాయం అందిస్తోందని వివరించారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచనలు మేరకు రావులపాలెం నందు ఐపీఓ ఏర్పాటు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే పథకాల గురించి అవగాహనా జరిగేలా ఏర్పాటు చేస్తామని అయన తెలిపారు. యువత తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ, ఫిషరీస్ ఏడి వర్ధన్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎమ్ఈ జోనల్ మేనేజర్ శ్రీనివాస్, నాబార్డ్ బ్యాంకు మేనేజర్ స్వామి నాయుడు, ఎంపీడీవో నరేష్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు సైబర్ క్రైమ్ యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సు

### ఎస్ఐ మణికుమార్




ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ఆర్ఆర్బీ హెచ్ ఆర్ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు మంగళవారం ఎస్సై మణికుమార్ పిఠాపురం టౌన్ పోలీస్ స్టేషన్ మరియు పోలీస్ సిబ్బంది కలిసి పిఠాపురం లోని ఆర్.ఆర్.బీ హెచ్.ఆర్. కాలేజీలో సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్స్ మరియు మహిళా భద్రత వంటి ముఖ్య అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, యువతకు నేటి సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగం మరియు మహిళలపై జరిగే నేరాలు గురించి వివరంగా అవగాహన కల్పించారు. పోలీసు అధికారులు మాట్లాడుతూ, సోషల్ మీడియా వేదికల్లో వ్యక్తిగత వివరాలు పంచుకోవడంలో జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద లింకులు లేదా ఆన్‌లైన్ ఆఫర్లను నమ్మరాదని సూచించారు. అదేవిధంగా బ్యాంకు ఓటిపి లు, పాస్‌వర్డ్‌లు ఎవరికీ చెప్పకూడదని, సైబర్ మోసాలు జరిగినప్పుడు వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్ లేదా డబ్ల్యూ డబ్ల్యూ సైబర్ క్రైమ్ గోవ ఇన్. వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, వాటి విక్రయం లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా మహిళల భద్రతకు సంబంధించిన అంశాలపై కూడా అవగాహన కల్పించి, ఎవరైనా వేధింపులు లేదా అనుచిత ప్రవర్తన ఎదురైనప్పుడు శక్తి యాప్ ఉపయోగించు కోవాలని, వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

పోలీసు అధికారులు విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ కేశవరావు , కాలేజీ రికార్డ్ అసిస్టెంట్ పల్లా సురేష్ మరియు కాలేజీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వోటర్ల సౌకర్యార్థం బుక్ ఎ కాల్ విత్ బి ఎల్ ఓ నూతన సదుపాయం ప్రారంభం :కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



వోటర్ల సౌకర్యం కోసం ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా ప్రవేశపెట్టిన బుక్ ఎ కాల్ విత్ బి ఎల్ ఓ అనే నూతన సదుపాయాన్నితూర్పు గోదావరి జిల్లాలో ఓటర్లు సమర్థవంతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా వారు ఎన్ జి ఎస్ పి ఎన్ జి ఎస్ పి స్టేట్ నోడల్ ఆఫీసర్ల తో అక్టోబర్ 24 తేది న నిర్వహించిన సమావేశంలో వోటర్ అనుభవాన్ని మెరుగుపరచడం, ఫెసిలిటేషన్ చర్యలను వేగవంతం చేయడం లక్ష్యంగా ఈ మాడ్యూల్‌ను అమలులోకి తేవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జాతీయ ఫిర్యాదుల సేవా పోర్టల్ ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా (ఈ సి ఐ ) నిర్వహిస్తున్న ఒక సమగ్ర ఆన్‌లైన్ ప్లాట్‌ఫారం అన్నారు. దీని ద్వారా వోటర్లు తమ ఓటర్ నమోదు, సవరణలు, ట్రాన్స్‌ఫర్, లేదా బి ఎల్ ఓ సంబంధిత ఫిర్యాదులను నమోదు చేసి తగున తగిన పరిష్కారం పొందవచ్చు అని తెలియ చేశారు. బుక్ ఎ కాల్ విత్ బి ఎల్ ఓ కూడా ఎన్ జి ఎస్ పి ప్లాట్‌ఫాంలో భాగమన్నారు. వోటర్లు తమ ఓటర్ కార్డు, చిరునామా మార్పులు, సవరణలు లేదా నమోదు సంబంధిత సందేహాలపై నేరుగా బూత్ లెవెల్ ఆఫీసర్ (బి ఎల్ ఓ )తో మాట్లాడటానికి ఈ సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. వోటర్లు ఈ సి ఐ వెబ్‌సైట్ లేదా వోటర్ సర్వీస్ పోర్టల్‌లో బుక్ ఎ కాల్ విత్ బి ఎల్ ఓ ఆప్షన్‌ను ఎంచుకొని తమ వివరాలు నమోదు చేయవచ్చు అన్నారు. అలా నమోదు చేసిన విన్నపాలకు బి ఎల్ ఓ లు 48 గంటల్లోగా స్పందించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. వోటర్ల సౌకర్యం, పారదర్శకత మరియు సమయోచిత సేవలందించి నప్పేకు ఈ కొత్త మాడ్యూల్ ఎంతో ఉపయుక్త మవుతుందని కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. అందరూ వోటర్లు తమ ఓటు హక్కుకు సంబంధించిన ఏవైనా సందేహాలు, ఫిర్యాదులు లేదా సవరణల కోసం ఈ సదుపాయాన్ని వినియోగించు కోవాలని ఆమె కోరారు.

## ఉద్రిక్త వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



పోలవరం పరిహారం కోసం ఇళ్ల నోటిఫికేషన్లో బి. సి కాలనీ రాకపోవడంతో గత కొన్నేళ్లు గా అధికారుల చుట్టూ తిరిగితే, ఏ దేవుడు కరుణించాడో గాని పూర్తిగా కాలనీ సర్వే చేయకుండా కొన్ని ఇళ్లను మాత్రమే చేస్తారని ప్రచారం జరుగుతుందని, దీంతో కొందరికి సర్వేలు జరిగి



కొన్ని ఇళ్ల సర్వేలు జరగకుండా పోతే కాలనీ లో ఘర్షణలు చోటు చేసుకొని, ఉద్రిక్తత వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని స్తానిక బీసీ కాలనీ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మా కాలనీ వాసుల మధ్య గొడవలు పెట్టవద్దని అందరికి ఇళ్ల సర్వే చేసి న్యాయం చేయాలని వారు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు. ఏళ్ల తరబడి తిరుగుతున్న ఇప్పటికీ పాత మాట చెప్పడం న్యాయం కాదని, మొత్తం సర్వే చేయాలని అందరు ఒకే పంచాయతీ వాసులమై ఒకే కాలనీ లో జీవిస్తున్నప్పుడు ఇలా విభజించి కాలనీ ప్రజలను రెండు వర్గాలుగా చేయవద్దని స్తానిక ప్రజలు తెలుపుతున్నారు. రోడ్డు కు ఒకవైపు వారి ఇల్లు సర్వేలో ఉండి ఇంకొక సైడ్ వారు సర్వేలను లేకపోవడం చిత్ర విచిత్రంగా అనిపిస్తుందని, ఇక్కడ ఇంటి పన్నులు అన్ని ఒకే పంచాయతీ లో తీసుకొని ఇక్కడ ఇళ్ల లెక్కలు పక్క గ్రామంలో వుంది అనడం ఎంత మాత్రం న్యాయం కాదని కాలనీ లోని వారు వాపోయారు. అధికారులు మొత్తం కాలనీ సర్వే చేయాలని అప్పుడు అందరికి న్యాయం జరుగుతుందని, చట్ట ప్రకారం చేస్తూ ధర్మం గా ఆలోచన చేసి కాలనీ వాసులను అధికారులు ఆదుకోవాలని వారు పత్రికల ద్వారా విజ్ఞప్తి చేశారు. అన్ని రాజకీయపార్టీ నాయకులు తమ కాలనీ వాసుల కష్టం గమనించి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్న ఇలా మా కాలనీ పై శీత కన్ను వేయటం ఎంతవరకు న్యాయమో అధికారులు ఆలోచన చేయాలని వారు కోరారు. పక్క మండలంలో జరిగిన పోలవరం పరిహారం సభలో మంత్రి నిమ్మల రామానాయుడు కూడా ఇలా వేరువేరుగా ఒకే గ్రామంలో ఒక పక్క సర్వే ఉండి ఇంకోవైపు లేదని సర్వే మ్యాపింగ్ లో వస్తే సర్వేలు మొత్తం గ్రామాన్ని చేయాలని, మానవతా దృక్పథంతో అధికారులు ఆలోచన చేసి మొత్తం గ్రామాన్ని సర్వే చేయాలని సూచించారు. కనుక అధికారులు మా గ్రామం కాలనీ మొత్తాన్ని నోటిఫికేషన్ వేసి సర్వే చేయాలని ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా చూడాలని, ప్రతి ఇంటిని సర్వే చేసి స్థానిక పేద ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ విషయంపై అన్ని రాజకీయ పార్టీలు స్పందించి తమ కాలనీవాసులకు మద్దతు పలకాలని వారు అధికారులకు రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో అరుణ, మంగ, చంద్ర శేఖర్, వెంకన్న, యేసుబాబు, శివ, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీల ఎంపికలో జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ


జగ్గంపేట, ప్రజాభూమి ప్రతినిధి.



రాజమహేంద్రవరం ఆది కవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో నిర్వహించబడిన ఆల్ ఇండియన్ ఇంటర్ యూనివర్సిటీ సెలెక్షన్స్ లో వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.డీ, చెన్నారావు ప్రోద్బలంతో కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జ్ శ్రీ రాయుడు ,శ్రీను కళాశాల మొదటి సంవత్సరం కెమిస్ట్రీ విభాగం నుండి వై. కృష్ణార్జున్ మరియు ఎమ్. దుర్గా ప్రసాద్ విద్యార్థులను రిజిలింగ్(కుస్తీ) 57 కేజ్ కేటగిరీ పోటీకి పంపించడం జరిగింది. ఈ సెలెక్షన్స్ విభాగంలో జగ్గంపేట విద్యార్థులు వై. కృష్ణార్జున్ మొదటి స్థానాన్ని "స్వర్ణపథకం "మరియు ఎమ్. దుర్గా ప్రసాద్ తృతీయ స్థానాన్ని" కాంశ్య పథకం" కైవసం చేసుకుని తమ ప్రతిభను చాటారు. మొదటి స్థానం సాదించిన వై. కృష్ణార్జున్ జాతీయ స్థాయి రిజిలింగ్ పోటీలకు ఎంపికయ్యి జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల యొక్క కీర్తిని జాతీయ స్థాయిలో నిలపడం జరిగింది. వై. కృష్ణార్జున్ జనవరి 2026 లో జాతీయ స్థాయిలో జరిగే రిజిలింగ్ పోటీలకు చండీఘర్ (పంజాబ్) లో పాల్గొంటాడని ప్రిన్సిపల్ తెలిపారు. మంగళవారం కళాశాలలో ప్రిన్సిపల్ డా. డి. చెన్నారావు విజయం సాధించి కళాశాల కీర్తిని జాతీయ స్థాయిలో నిలిపిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంధార్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విజయం సాదించిన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో నిలబడాలని ఆశీర్వదించారు, ప్రతి విద్యార్థి వీరిని ఆదర్శంగా తీసుకుని క్రీడారంగంలో తమ ప్రతిభను చాటాలని భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ.సి. హెచ్. బాలరాజు , ఐ. క్యూ.ఏ. సి కో-ఆర్డినేటర్ డా. పి .వి.వి. సత్యా నారాయణ , కెమిస్ట్రీ అధ్యాపకులు వి. మల్లికార్జున శర్మ హిస్టరీ ఆద్యాపకులు ఆర్. శ్రీను, తెలుగు ఆధ్యాపకులు, డా. డి.సత్యలత , గణిత అద్యాపకులు సి.హెచ్.ఝాన్సీరాణి , ఫిజిక్స్ ఆధ్యాపకులు వి.గోపాల కృష్ణ , కామర్స్ ఆద్యాపకులు డా.జి. సురేష్ , పి.పద్మ శేఖర్ , కె.వెంకట రావు, కంప్యూటర్ ఆధ్యాపకులు వి.దేవి ప్రసన్న జువాలజీ ఆద్యాపకులు పి.శ్రీనివాస రావు , బొటాని అధ్యాపకులు వై. నవీన ఇతర అద్యపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బొబ్బర్లంక హెడ్ వర్క్స్ నుండి చిట్టచివరి ప్రాంతం వరకు పైపులైన్ ఏర్పాటుకు కసరత్తు కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి.



కోనసీమ జిల్లా వ్యాప్తంగా పైప్ లైన్ ద్వారా సురక్షితమైన త్రాగునీరు అందించాలని సంకల్పంతో జల జీవన్ మిషన్ క్రింద చేపట్టిన వాటర్ గ్రిడ్ పథక పైపులైన్లు బొబ్బర్లంక హెడ్ వర్క్స్ నుండి చిట్ట చివరి ప్రాంతం వరకు పైపులైన్లు ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జలజీవన్ మిషన్ ద్వారా రూ 1,650 కోట్లతో వాటర్ గ్రిడ్ పథకం మంజూరయిందన్నారు. స్థానికంగా కాలువలు ద్వారా సేకరించి శుద్ధి చేసి సరఫరా చేస్తున్నప్పటికీ అంత సురక్షితం శ్రేయస్కా రంగ లేకపోవడంతో నేరుగా గోదావరి నీటిని పై స్థాయి లో శుద్ధి చేసి పై ప్లైన్ల ద్వారా జిల్లా వ్యాప్తంగా సరఫరా చేయాలని సదుద్దేశంతో ఈ పథకాన్ని మంజూరు చేశారన్నారు. మండలాలు, శాఖల వారీగా పైప్లైన్ ఏర్పాటుకు సంబంధించి క్షేత్ర స్థా యిలో విచారించి డామేజీలు వివరాలను క్రోడీకరించి శాఖల వారీగా నివేదించాలన్నారు. తొలు త పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పైపులైన్ ఏర్పాటు వ్యవస్థపై అధికారులకు అవగాహన కల్పించారు. ఆ ప్రకారం ఈ నెలాఖరు నాటికి రహదారులు భవనాల జలవన రుల డ్రైనేజీ పంచాయతీరాజ్ శాఖల వారీగా డామేజీలకయ్యే ఖర్చుల అంచనాలను నివేదించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పి శ్రీకర్, ఆర్డ బ్ల్యూ ఎస్ ఎస్సీ ఏవీఎస్ రాజన్, పంచాయతీరాజ్ ఎస్సీ పి రామకృష్ణారెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ సి బి రాము, జల వనరుల శాఖ ఈ ఈ శ్రీనివాస్ వివిధ శాఖ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల నుంచి అర్జీల స్వీకరణ సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటాం

### ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్. కృష్ణ నాయక్ సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ప్రజల నుంచి ఆరు అర్జీలను స్వీకరించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన, వేగవంతమైన పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను తక్షణమే సంబంధిత విభాగాధి కారులకు పంపించి సమయానుకూలంగా పరిష్కారం కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం కు చెందిన నందూరి సూర్య లక్ష్మీ ఇంటి నిర్మాణం కోసం స్థలం కేటాయించ వలసిందిగా అర్జీ సమర్పించారు. అదనంగా మరికొందరు కూడా భూమి, పెన్షన్, ఆదాయ ధృవపత్రాలు, వ్యక్తిగత అంశాలకు సంబంధించిన వినతిపత్రాలు అందజేశారు. ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్ ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి అర్జీపై ఫాలోఅప్ చర్యలు తీసుకొని, నిర్ణీత గడువులోపు పరిష్కారాన్ని సాధించాలన్నారు. ప్రజలతో నేరుగా మమేకమవడం ద్వారా సమస్యలు తెలుసుకొని పరిష్కారం చూపడమే లక్ష్యమని తెలిపారు.

## చేనేత కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ



ప్రజాభూమి ఉప్పలగుప్తం ప్రతినిధి

ఉప్పలగుప్తం మండ లంలో మంగలవారం విలసవిల్లి గ్రామంలో మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన చేనేత కార్మికుల కుటుంబాలకు సుమారు 173 మందికి ప్రభుత్వం ద్వారా చేనేత కార్మికులకు మంజూరి అయిన నిత్యావసర వాస్తువులు బియ్యం కాయకూరలు మంచి నూని 'తదితర వస్తులను విలసవిల్లి గ్రామ సర్పంచ్ సలాది ఊర్మిళదేవి చేతులు మీదుగా చేనేత కార్మికుల కుటుంబాలకు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటి అధ్యక్షులు సలాది సతీష్ ' వి ఆరే ఓ కే వెంకటరమణ .ఆర్ .ఐ ఆర్.నాగూర్ మీరా సాహెబ్.చేనేత సొసైటి మాజీ అధ్యక్షులు ఆశపు వీరభద్రరావు. పిచ్చిన నాగరాజు 'రెషన్ డీలర్ కోలా అమరావతి తదితరులు పాల్గొన్నారు,

## పట్టణంలో బిజెపి శ్రేణులు సమావేశం



రామచంద్రపురం , ప్రజాభూమి ప్రతినిధి.

రామచంద్రపురం పట్టణంలో దునే శ్రీనివాస్ అధ్యక్షతన బిజెపి నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పట్టణ బిజెపి ఇంచార్జ్ గా నియమితులైన బిజెపి సీనియర్ నాయకులు అవసరాల వెంకటరమణమూర్తి ముఖ్య అతిథిగా రామచంద్రపురం మండల బిజెపి ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ కన్వీనర్ హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు పర్యవేక్షనుగా విచ్చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ ఇంచార్జ్ వెంకటరమణ మూర్తి కార్యకర్తలందరి చేత స్వదేశీ సంకల్ప ప్రతిజ్ఞ చేయించి, ఇంటింటా స్వదేశీ ప్రతీ ఇంటా స్వదేశీ స్టిక్కర్స్ బిజెపి శ్రేణులతో కలిసి వెళ్ళి అంటించారు. ఈ సమావేశంలో శక్తి కేంద్రాలు ,పోలింగ్ బూత్ కమిటీలు తదితర విషయాలను చర్చించారు . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దునే శ్రీనివాసు, గంగవరం మండలం బిజెపి ఇంచార్జి రాఘవేంద్ర, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరిబాబు, మాధవభట్ల కృష్ణమూర్తి, గొర్రెల శ్రీను, కుప్పెల సూర్యనారాయణ, రాయుడు మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

## విలీన మండలాల్లో సత్యదేవుని దీక్షలు ప్రారంభం

కూనవరం ప్రజాభూమి ప్రతినిధి

మండలంలో కార్తీక మాసం సందర్భంగా అన్నవరం సత్యదేవుని దీక్షలను పోలవరం విఆర్‌పురం మండలాల్లో ప్రారంభించారు. అడ్డతీగల పవనగిరి స్వామీజీ ఆశీర్వాదంతో స్థానిక రాధాకృష్ణ దంప తుల ఆధ్వర్యంలో చేపట్టబోయే భక్తులకు దుస్తులను మాలలను అంద జేశారు. 9 రోజులపాటు సత్యదేవుని దీక్షలు చేపట్టే భక్తులు సంగమే శ్వర ఆలయ వద్ద, శ్రీరామగిరి దేవాలయం వద్ద అర్చక స్వాముల ఆధ్వర్యంలో సుమారు రెండు మండలాలలో 50 మంది వరకు మాలలు ధరించి దీక్షలు స్వీకరించారు. అన్నవరం సత్యదేవుని దీక్షలు స్వీకరించాలని ఆసక్తి కలిగిన భక్తులు తమను సంప్రదిస్తే వారికి మాలలు దుస్తులు అందజేసి దీక్షలో పాల్గొనేందుకు ఏర్పాట్లు చేపడు తామని. స్థానిక మండలంలో రాధాకృష్ణ దంపతులను, నోముల శ్రీనివాస్ సంప్రదించాలని తెలియజేశారు.






Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

ప్రజాభూమి

జనరల్ 13

బుధవారం 5, నవంబర్ 2025

# కామ్రేడ్ కారం పార్వతి స్ఫూర్తితో ఆదివాసి హక్కులకై పోరాడాలి

- ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం సహాయ కార్యదర్శి షేక్ భాషా
- అడవుల నుండి ఆదివాసులను గెంటివేసే పాలకుల విధానాలపై పోరాడాలి..
- ఏజెన్సీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ పార్వతి వర్ధంతి వేడుకలు..




ప్రజా భూమి ప్రతినిధి-పోలవరం

పోలవరం మండలం జిల్లెళ్ళ గూడెం పంచాయతీ మనుగోపాలలో కామ్రేడ్ పార్వతి 28వ వర్ధంతి వేడుకలను ఏజెన్సీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మనుగోపాలలోని రామాలయం వద్ద నుండి స్థూపం వద్ద వరకు ఎర్రజెండాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా నాయకులు సవలం రాంబాబు అధ్యక్షత వహించగా,గిరిజన సంఘం కార్యదర్శి కుంజం రామారావు ఎర్ర జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ బాషా మాట్లాడుతూ కామ్రేడ్ పార్వతి స్ఫూర్తితో ఆదివాసీ హక్కులకై పోరాడాలని అన్నారు. ఈ నెలలోనే భూ పోరాటాల్లో అనేకమంది గిరిజనలు అమరులయ్యారని వారి స్ఫూర్తితో, ఆదివాసులను అడవుల నుండి గెంటివేసే విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో సాగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, శ్రీకాకుళ గిరిజన ఉద్యమం ప్రాంతాల్లో సాగిన గిరిజన పోరాటాల ఫలితంగా పాలకులు భూ సంస్కరణల చట్టం, 1/ 70 చట్టాన్ని తీసుకొచ్చారని కానీ నేటికీ ఆ చట్టాలను ఎక్కడ అమలు చేయలేదని అన్నారు. ప్రజల్ని పక్కదారి పట్టించడానికి చట్టాలు చేస్తున్నారు తప్ప చిత్తశుద్ధితో ఆ చట్టాలను పాలకుల అమలు చేయట్లేదని అన్నారు. దేశంలో ఉన్న సమస్త సంపదలను ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కార్పొరేట్ వ్యక్తులకు విదేశీ బహుళజాతి కంపెనీలకు కారుచౌకగా వేస్తున్నారని, ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు.ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుంజం రామారావు మాట్లాడుతూ 1/ 70, పిసా, 2006 అటవీ హక్కుల చట్టాలు ఉన్నప్పటికీ ఆదివాసుల సాగులో ఉన్న భూములకు హక్కులు కల్పించకపోవడం దారుణమని, తక్షణమే ఆదివాసుల సాగులో ఉన్న భూములకు హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీలుగుమిల్లి మండలంలోనీ వంకవారి గూడెంలో ఏర్పాటు చేయదలచిన నేవీ ఆయుధ డిపోను ప్రజలందరూ వ్యతిరేకిస్తున్న పాలకులు మొండిగా నిర్మించాలనుకోవడం ప్రభుత్వాల కన్నా ఆదివాసి వ్యతిరేక విధానాల్ని స్పష్టం చేస్తుందన్నారు. ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా నాయకులు సవలం రాంబాబు మాట్లాడుతూ జిల్లెల్లగూడెం పంచాయతీలో గత 30 సంవత్సరాలుగా గిరిజనుల సాగులో ఉన్న భూములకు హక్కులు కల్పించాలని ఎన్నోమార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించిన ఇప్పటివరకు హక్కులు కల్పించడం దుర్మార్గమన్నారు తక్షణమే ఆదివాసీల సాగులో అన్న భూములకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఏజెన్సీ గిరిజన సంఘం, రైతు కూలీ సంఘాల నాయకులు, మద్ధతుదార్లు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో ఎస్పీ పుట్టినరోజు వేడుకలు




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. మంగళవారంవృద్ధాశ్రమంలో సీనియర్ సిటిజన్స్ మధ్యలో కేక్ కోసి ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు ఉచిత భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా వారికి కావలసిన నిత్యవసర సరుకులను కూడా జిల్లా ఎస్పీ ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ స్వయంగా వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు భోజనాన్ని వడ్డించి స్వీట్లు తినిపించారు. వారంతా ఏలూరు జిల్లా ఎస్పీ ఆయురారోగ్యాలతో మరిన్ని మంచి సేవలు జిల్లా ప్రజలకు చేయాలని ఎస్పీను దీవించారు.

## ట్రాక్టర్‌తో పొలం దున్నుతుండగా కరెంటు వైర్లు తగిలి డ్రైవర్ మృతి



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

ఒక వ్యక్తి ట్రాక్టర్ తో పొలం దున్నుతుండగా, కరెంటు వైర్లు తగిలి విద్యుత్ షాక్ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మండలంలోని కొమ్ముగూడెంలో మంగళవారం వ్యవసాయ కూలీగా, ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేసే దుర్గయ్య, అదే గ్రామానికి చెందిన రైతు నిమ్మగడ్డ సత్యనారాయణ అనే రైతు పొలంలో ట్రాక్టర్‌తో దుక్కు దున్నుతున్నాడు. ఈ క్రమంలో ట్రాక్టర్ నడుపుతున్న దుర్గయ్య కు, పొలంలో తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలకు తగిలి అక్కడికక్కడే దుర్మరణం చెందినట్లు స్థానికులు తెలిపారు.స్థానికుల సమాచారం ప్రకారం, ఆ ప్రాంతంలో విద్యుత్ తీగలు చాలా తక్కువ ఎత్తులో ఉండటంతో, ఈ దుర్ఘటన జరిగిందని చెబుతున్నారు. రైతులు పలుమార్లు ఈ సమస్యను విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా, ఎటువంటి స్పందన రాలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతు నిమ్మగడ్డ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలోని పొలాల్లో విద్యుత్ తీగలు చాలా తక్కువ ఎత్తులో ఉన్నాయని చెప్పారు. ఈ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికి, ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్లే ఒక ప్రాణం పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# టీబీ మందులు వాడేవారు అదనపుపోషకాహారం తీసుకోవాలి

డాక్టర్ రామకృష్ణ ఆనందరాజు




ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఎం నవ్య జీవన్ ఆధ్వర్యంలో టిబి ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ పాలకొల్లు అధ్యక్షులు నిక్షయ మిత్ర డాక్టర్ కోసూరి రామకృష్ణ ఆనందరాజు మరియు రోటరీ క్లబ్ సభ్యులు సహకారంతో 20 మంది టీబీ మందులు వాడు వారికి పోషకాహారం కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద్ రాజు మాట్లాడుతూ టీబీ మందులు వాడు వారు అదనపు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని దాని ద్వారా మందులు వాడే వ్యక్తి త్వరగా వ్యాధి నుండి కోలుకోవడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్ నవ్య జీవన్ మాట్లాడుతూ లంకలకోడేరు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో క్షయ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వారికి టీబీ యూనిట్ నందు పరీక్షలు చేయించి వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలలకు మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని. వాటితో పాటు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని. ఈ మందులను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి పోతబత్తుల సత్యనారాయణ. కోశాధికారి గన్న బత్తుల శ్రీనివాస్ రావు. చందక రాము.ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు. పి హెచ్ ఎన్ పి. ఎలిజిబెత్. ఫార్మసిస్ట్ పీవీ స్వామి. ఎస్ టి ఎస్ కే. సత్తిబాబు. సూపర్వైజర్ ఎస్ కె అమలేశ్వరరావు. బి లక్ష్మీనారాయణ. స్టాఫ్ నర్స్ లు ముత్యవల్లి. సౌజన్య. ప్రియాంక. ఎల్ టి లు కే వరప్రసాద్. సిహెచ్ ప్రసాద్ లు. ఏఎన్ఎంలు. హెల్త్ అసిస్టెంట్లు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ట్రావెల్ బస్సు యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

-ట్రావెల్స్ బస్సును తనిఖీ చేసిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి-లింగపాలెం

లింగపాలెం మండలం జూబ్లీ నగర్ వద్ద గత రాత్రి జరిగిన ఘోర బస్సు ప్రమాదం దృష్ట్యా తీవ్రంగా స్పందించిన చింతలపూడి శాసనసభ్యులు పట్టణంలో ఎదురుగా తారాసపడిన ఒక ప్రైవేటు బస్సును ఆపి డ్రైవర్కు పలు సూచనలు చేశారు.ప్రైవేటు ట్రావెల్స్ బస్సు యజమానులు ప్రభుత్వ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. బస్సు ఎక్కే ప్రతి ప్రయాణికుడికి ఎమర్జెన్సీ ఎగ్జిట్ (అత్యవసర ద్వారము) ఎక్కడ ఉన్నది దాని వినియోగం గురించి ఖచ్చితంగా తెలియజెప్పాలి అన్నారు. మద్యం తాగి వాహనాన్ని నడిపిన వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ విషయం పై రవాణా శాఖరవాణా శాఖకు చెందిన జిల్లాఉన్నతాధికారులు, డివిజన్ స్థాయి అధికారులు స్థానిక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు ప్రజలు ప్రతి సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వయం ఆధారిత భారతదేశాన్ని నిర్మించుకుందాం

ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి వెంకట చైతన్యకృష్ణ, మండల అధ్యక్షురాలు చీకటి లక్ష్మీ ప్రసన్న



ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

స్వయం ఆధారిత భారతదేశాన్ని నిర్మించుకొని దేశీయ ఉత్పత్తి మరియు ఎగుమతులను ప్రోత్సహిస్తూ స్థానిక వ్యాపారాలు మరియు పరిశ్రమలకు మద్దతును ఇవ్వాలని ప్రపంచ సరఫరా గొలుసులో భారతదేశం పాత్రను నియోజకవర్గ స్థాయి నుంచి బలోపేతం చేయాలని భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ అన్నారు. మంగళవారం దెందులూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చీకటి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో మండల పార్టీ సమావేశాన్ని నిర్వహించారు.ఆత్మనిర్భర్ భారత్ (ప్రతి ఇంట స్వదేశీ) కి సంబంధించి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం. స్థానిక ఉత్పత్తి సామర్థ్యాలను పెంచడం మరియు దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించడం, ఆర్థిక వ్యవస్థ ,మౌలిక సదుపాయాలు వ్యవస్థ శక్తివంతమైన జనాభా మరియు డిమాండ్ అనే అంశాలపై మాట్లాడారు. దెందులూరు మండలంలోని రాష్ట్ర,జిల్లా,మండల స్థాయి నాయకులు ,బూత్ కమిటీ అధ్యక్షులు ,అన్ని మోర్చాల లోని నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ, మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు చీకటి వెంకటలక్ష్మి ప్రసన్న మండలంలో భారతీయ జనతా పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం పై చర్చించారు .రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసే స్థానాలు గెలిచే అవకాశాలు ఉన్న గ్రామాలు తదితర విషయాలపై చర్చించారు. పొత్తు ధర్మం పాటిస్తూనే కూటమి బలోపేతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బలోపేతం పథకాల అమలు తదితర వాటిపై పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పని చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కీర్తి రాంప్రసాద్, భారతీయ జనతా పార్టీ నాయకులు ఉండవల్లి వెంకటరావు, బిజెపి సీనియర్ నాయకులు వీర్రాజు, వెంకన్నబాబు, ఏసోబు, సోమబ్రహ్మం, శేఖర్, సురేష్, నళిని, చీకటి ప్రభువు చౌదరి తదితరులు ఉన్నారు.

## బిజెపి పార్టీని మండలంలో బలోపేతం చేయాలి

-రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వెంకట్ లక్ష్మి



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

భారతీయ జనతా పార్టీ జీలుగుమిల్లి మండలాన్ని బలోపేతం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జీలుగుమిల్లి మండల ఇన్చార్జి వెంకటలక్ష్మి అన్నారు.ఏలూరు జిల్లా భారతీయ జనతా పార్టీ జీలుగుమిల్లి మండలం జిల్లా అధ్యక్షులు పిలుపుమేరకు మండల మీటింగ్ బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు అధ్యక్షతన చాట్రాత్ ప్రసాద్ ఇంటి వద్ద నిర్వహించారు. శక్తి కేంద్రం ఇన్చార్జీలు మండల కమిటీ ప్రతిష్ట కొరకు ఆత్మ నిర్బంధన్ భారత్ కొరకు పని చేయాలని కోరారు. వచ్చే ఎన్నికలలో బిజెపి పార్టీ గ్రామస్థాయి నుండి పోటీ చేస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు చాట్రత్ ప్రసాదు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపల్లి దుర్గాప్రసాద్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎన్ లక్ష్మణ్, బిజెపి కార్యవర్గ సభ్యులు, బిజెపి నాయకులు, శక్తి కేంద్ర అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొల్లేపర సుబ్బారావు

- ఫెడరేషన్ బలోపేతానికి కృషి చేస్తా..
- సుబ్బారావుకు అభినందనలు.
- కోన శ్రీనివాసరావుకి కృతజ్ఞతలు.



ప్రజాభూమి ప్రతినిధి-పోడూరు

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా(యువజన విభాగం) కొల్లేపర సుబ్బారావు నియమితులయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పోడూరు గ్రామానికి చెందిన కొల్లేపర సుబ్బారావుకు చోటు తగ్గడంపై ఆర్యవైశ్య పోడూరు గ్రామ, మండల కమిటీ సభ్యులు, నాయకులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, అభిమానులు పలువురు అభినందించారు. కొల్లేపర సుబ్బారావు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొల్లేపర సుబ్బారావు తనకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర కమిటీలో యువజన విభాగం నుంచి రాష్ట్ర ఉపాధ్యాక్ష పదవిని అందించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు (మా బావగారు), ప్రధాన కార్యదర్శి గొంట్లా రామ మోహనరావు, రాష్ట్ర యువజన విభాగం ప్రెసిడెంట్ గాజులపల్లి అభినయ్ తదితర రాష్ట్ర కమిటీ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. గతంలో కొల్లిపర సుబ్బారావు వాసవి క్లబ్ పోడూరు గ్రామ అధ్యక్షుడిగా, ఆర్యవైశ్య పశ్చిమగోదావరి జిల్లా కమిటీలో, వరల్డ్ వార్మ్ కమిటీలో పదవులు చేపట్టి ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి బలోపేతానికి విశేష కృషి ఫలితమే నేడు రాష్ట్ర కమిటీలో చోటు ఎక్కడానికి కారణమైంది.

## తాడి శ్రీను ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం వారి సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం

ముఖ్యఅతిథిగా చింతలపూడి నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్షులు చిప్పాడ నరసింహారావు మాట్లాడుతూ ఎలక్షన్ సమయంలో కూటమి ప్రభుత్వం బీసీలకు యాభై సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిందని ఇప్పటికీ పదహార్ నెలలు గడిచిన హామీలు నెరవేర్చలేదని కూటమి ప్రభుత్వం బీసీలకు యాభై సంవత్సరాలు పెన్షన్ ఇవ్వాలని తెలియజేశారు మరియు ఎలక్షన్ సమయంలో మరో హామీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీలో ఉన్న రజకులని ఎస్సీ జాబితాలో చేరుస్తామని పక్క రాష్ట్రంలో కూడా రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నారని మేము అధికారంలోకి రాగానే రజకులను ఎస్సీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చారు తక్షణమే రజకలను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు.

## తుఫాను ప్రభావంతో నష్టపోయిన వారికి కూటమి ప్రభుత్వం చేయూతనిస్తుంది:బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

తుఫాను ప్రభావంతో నష్టపోయిన వారికి కూటమి ప్రభుత్వం చేయూతనందిస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారితో పాటు భారీ వర్షాలు కారణంగా పని దినాలు నష్టపోయిన పేదలకు కూడా సాయం అందిస్తున్నట్లు తెలిపారు.ఏలూరు మినీ బైపాస్ రోడ్ లో గుడారాలు వేసుకుని బొమ్మలు తయారు చేసుకుంటూ జీవిస్తున్న పేదలు ఇటీవల భారీ వర్షాలకు ఉపాధి కోల్పోయారు.పనులు లేక నానా అవస్థలు పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పెద్ద మనసుతో స్పందించారు. ఇప్పటికే వారికి నిత్యవసర సరుకులు అందించగా మంగళవారం ఒక్కొక్క కుటుంబానికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ పేదలు ఎవరు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం అవసరమైన ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగానే పని దినాలు కోల్పోయిన బొమ్మల తయారీ కార్మికులకు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గాయత్రి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, ఏలూరు నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం, క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ ఎన్ ఆర్ నాగేశ్వరరావు, డివిజన్ కార్పొరేటర్ గూడూరి దుర్గాప్రసాద్, డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కప్పా ఉమామహేశ్వరరావు డివిజన్ నాయకులు ఆకుల ప్రసాద్, పాల్గొన్నారు.

## దోసపాడులో ఉచిత కంటి వైద్య శిబిరం



ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

సీజనల్‌గా వచ్చే కంటి వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రవి కిరణ్ కంటి ఆసుపత్రి వైద్యనిపుణురాలు డాక్టర్ హేమలత అన్నారు. దోసపాడు గ్రామంలో సిఎస్ఐ చర్చ్ పాత దోసపాడు ఆవరణలో పాస్టర్ కాటి ప్రకాష్, చట్టుమాల దేవ మాత జ్ఞాపకార్థం చట్టుమాల ప్రేమ కుమార్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణురాలు హేమలత మాట్లాడుతూ కంటి సంబంధిత దీర్ఘ దృష్టి, హ్రస్వ దృష్టి లోపాలను పరీక్ష చేయించుకోవాలని అన్నారు. మంచి ఉజ్వల భవిష్యత్తుకు కళ్ళు ప్రధానమని అన్నారు. రెటీనా సమస్యలు, కంటి శుక్లాలు, కంట్లో ఎరుపు రావడం, చూపు తగ్గడం, దురదలు ,నీళ్లు కారడం, ముఖ్యంగా షుగర్ ప్రభావం వలన కంటి చూపు తగ్గుతుందని డయాబెటిక్ వ్యాధిగ్రస్తులు అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు. ఈ శిబిరంలో దోసపాడు పరిసర గ్రామాల నుంచి180 మంది ప్రజలు కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు .32 మందికి కళ్ళ అద్దాలను అందించారు. శస్త్ర చికిత్స అవసరమైన వారికి చికిత్సలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దోసపాడు గ్రామ ప్రజలు, చిన్నారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలి

దెందులూరు ఎంపీడీవో దేవరాజుకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని పలు సూచనలు



ప్రజాభూమి ప్రతినిధి – దెందులూరు

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుధ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని నుండి ఇచ్చే అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని దెందులూరు ఇన్చార్జ్ ఎంపీడీవో భీమరాజుకు దెందులూరు ఎమ్మెల్యే ప్రభాకర్ సూచించారు. మంగళవారం దెందులూరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయం దుగ్గిరాలలో దెందులూరు మండలం ఇంచార్జ్ ఎంపీడీవో భీమరాజు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను కలిశారు. మండలంలోని అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుని అర్హతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందరికీ సమయానికి అందేలా బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను కలిసి పలు సమస్యలు పై వినతి పత్రాలు అందజేశారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు.

# అభయ ఆంజనేయ స్వామి సన్నిధిలో అన్నదానం



ప్రజాభూమి ప్రతినిధి – పెదపాడు

ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, అప్పనవీడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో 350 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించినట్లు దేవస్థానం ఈవో పి తారకేశ్వరరావు తెలిపారు. ముసునూరి ప్రసాద్ ,నాగ స్వరూప వాణి దంపతులు హనుమాన్ జంక్షన్ దంపతులు ధన సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, సేవా బృంద సభ్యులు పాల్గొని సేవలు అందించారు.

# చిన్న వెంకన్నకు రూ .4,22 కోట్ల భారీగా హుండీల ఆదాయం



ప్రజాభూమి ప్రతినిధి – ద్వారకాతిరుమల

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల చిన్న వెంకన్నకు హుండీల ద్వారా భారీ ఆదాయం సమకూరింది. గడచిన 41.రోజుల కాలానికి గాను స్వామివారికి నగదు రూపంలో 4,22 కోట్ల రూపాయల అధిక ఆదాయం లభించింది. స్థానిక ప్రమోద కళ్యాణ మండప ఆవరణలో మంగళవారం హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్యంత భద్రతా ఏర్పాట్ల నడుమ నిర్వహించిన ఈ లెక్కింపులో దేవాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ హుండీల లెక్కింపు లో స్వామివారికి రూ . 4,22,31,799/–రూపాయల నగదు ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.వి.ఎస్.ఎన్ మూర్తి తెలిపారు. అలాగే భక్తుల కానుకలు రూపేణా 569 గ్రాముల బంగారం. 7. కేజీల 708 /–: గ్రాముల వెండి లభించినట్లు. మరియు చెల్లుబాటులో కానీ పాత 500,2000, నోట్లు 41,000. రూపాయలు రాగా అలాగే పలు విదేశీ కరెన్సీ సైతం అధికంగా ఈ హుండీలలో లభించినట్లు ఈఓ మూర్తి తెలిపారు..

# జగన్ రైతులకు క్షమాపణ చెప్పి పరామర్శకు రావాలి

- మంత్రి రామానాయుడు
- కట్టు కాలవ, ఎలమంచిలి లంక గ్రామాల్లో మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం, 5 ఐదు రకాల నిత్యవసర సరుకులను అందజేత



ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

జగన్ అధికారంలో ఉన్నప్పుడు రైతులను అన్ని విధాల దగా మోసం చేశాడని, నేడు పరామర్శకు రావాలంటే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో కట్టు కాలువ, యలమంచిలి లంక గ్రామాల్లో తుఫానుతో నష్టపోయిన మత్స్యకార కుటుంబాలను పరామర్శించారు. తుఫాను ప్రభుత్వ సాయంగా మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం,5 రకాల నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ నాడు రైతులను అన్యాయం చేసిన జగన్ ఏ ముఖం పెట్టుకొని పరామర్శకు వెళ్తారన్నారు. గత ఐదేళ్లు వ్యవసాయ శాఖను మూసివేసి క్రాఫ్ ఇన్సూరెన్స్ ను చెల్లించాలని విషయం కూడా జగన్కు తెలియదు అన్నారు. ఆనాడు అసెంబ్లీలో ఫ్లోర్ వద్ద ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబు నిరసన తెలిపితే అర్ధరాత్రి 12 గంటలకు చెల్లించారన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా తుఫాను, భారీ వర్షాల సమయంలో రోడ్డు పై భారీకేడ్లు, పరదాలు, రెడ్ కార్పెట్, టెంట్లు వేసుకుని పంట నష్టాన్ని పరిశీలించారన్నారు. అది కూడా వరి పనులను అధికారులు చూపించే వారిని, రైతులు తమ కష్టం చెప్పుకోవాలంటే 30 యాక్ట్ ,144 ఆంక్షలు, కేసులు ఎదుర్కొవలసి వచ్చేదన్నారు. ఇటువంటి విచిత్రం భారతదేశంలోనే కాదు.. ప్రపంచంలోనే ఉండదని అటువంటి దానికి జగన్ శ్రీకారం చుట్టారు అన్నారు. అధికారం ఉన్నప్పుడు కష్టాలు కన్నీళ్లతో ఉన్న రైతులను పలకరించేందుకు కనికరంగాని, మనసు గాని రాలేదన్నారు. గత ప్రభుత్వంలో వ్యవసాయ శాఖను మూసివేసి రైతులను దగా మోసం చేశాడు అన్నారు. గత ప్రభుత్వం ఇన్పుట్ సబ్సిడీ హెక్టార్కు 20 వేలు ఉండగా 16 వేలుకు తగ్గించిందని, వ్యవసాయ యాంత్రీకరణ సబ్సిడీని అమలు చేయలేదన్నారు. జగన్ రైతు వ్యతిరేకి కాబట్టే వ్యవసాయంలో రైతుల భాగస్వామ్యం లేకుండా సాగు నీటి సంఘాల ఎన్నికలను రద్దు చేస్తే కూటమి ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం రైతులకు 20వేల రూపాయలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో రైతులు పండించిన ధాన్యాన్ని కూడా స్వేచ్ఛగా అమ్ముకునేందుకు అవకాశం లేకుండా ఇతర ప్రాంతాల రైస్ మిల్లులకు పంపడంతో వారం పది రోజులు ఎండ వాన తిండి తిప్పలు లేకుండా పడిగాపులు పడాల్సి వచ్చేదన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో రైతుల స్వేచ్ఛగా ఇష్టం వచ్చిన రైస్ మిల్లు వద్ద ధాన్యమును అమ్ముకోవడంతోపాటు 24 గంటల్లో సొమ్ములు జమవుతున్నాయి అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తుఫాన్ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడంతోపాటు నష్టపోయిన తుఫాన్ బాధితులను, మత్స్యకారులను, చేనేత వర్గాలను పెద్ద ఎత్తున సాయం అందించి ఆదుకుంటుందని, అటువంటి మంచి ప్రభుత్వానికి ఎప్పుడూ అండగా నిలవాలని మంత్రి రామానాయుడు కోరారు. మాజీ మ్మెల్సీ అంగర, బోనం నాని,యూ కబర్ది, రామ శ్రీనివాస్ ,ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ అధికారుల నిబంధనలు పాటించకపోతే కట్టిన చర్యలే?

- ప్రజల భద్రతే ముఖ్యం జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ కరీం
- ఈ నెల 17 నుండి రవాణా శాఖ ముమ్మర తనిఖీలు
- జనవరి నుంచి ఇప్పటి వరకు జిల్లాలో పన్నెండు వందల కేసులు నమోదు.
- ప్రజలు ప్రమాదాలు జరిగినపుడు ఎలా బయట పడాలో అవగాహన పెంచుకోవాలి
- ఎం ఎల్ ఎ రోషన్ కుమార్



ప్రజాభూమి చింతలపూడి ప్రతినిధి

నవంబర్ 17 నుంచి జిల్లా వ్యాప్తంగా రోడ్డు రవాణా శాఖ దాడులు నిర్వహిస్తున్నట్లు జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ యస్ కే కరీం తెలిపారు.చింతలపూడి నియోజకవర్గం ఎమ్మెల్యే సొంగా రోషన్ తో కలసి ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఎ రోషన్ మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గనికి వచ్చే ట్రావెల్స్ బస్సు తనిఖీలు చేయటం జరుగుతుందని, డ్రైవర్కి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయటం జరుగుతుందని తెలిపారు. డ్రైవర్ తమ ధ్రువ పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలి అని అన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకొని వాహనాలు నడపకపోతే భారీగా జరిమానాలు పడతాయని అన్నారు.బస్సులో బస్సు అత్యవసర సమయంలో ఏమి చేయాలి ప్రమాదం నుంచి, ఎలా బయట పడాలి అనే దాని గురించి, బస్సులో (ఏ.వి ) ఏర్పాటు చేయాలనీ అన్నారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.జిల్లా ఉప రవాణా శాఖ అధికారి కరీం మాట్లాడుతూ నవంబర్ 17 నుంచి ఆర్ టీ వో నియమాలు నిబంధనలు అమలులోకి వస్తాయని అన్నారు.ప్రజల భద్రత అవసరం అని ఇంటి నుంచి బయటకు వచ్చేటప్పుడు వాహనాల పత్రాలు ఖచ్చితంగా ఉండాలి అని, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ ఖచ్చితంగా ఉండాలి అని సూచించారు.లింగపాలెం లో జరిగిన బస్సు ప్రమాదంపై విచారణ చేశామని,జనవరి ఇప్పటి వరకు 1200 బస్సులపై కేసు లు నమోదు చేసి , డెబ్బై లక్షల రూపాయల జరిమానా రూపంలో ఆదాయం ప్రభుత్వానికి అందించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలిండియా సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలి

కన్వీనర్ జవ్వాది శ్రీనివాస్

ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

ఆలిండియా సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలని కన్వీనర్ జవ్వాది శ్రీనివాస్ కోరారు. విశాఖపట్నం కేంద్రం గా 25 విదేశీ ప్రతినిధులు హాజరుతో ఈ మహాసభ జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్లో తొలిసారి జరుగుతున్న ఈ మహాసభలలో రాష్ట్రంలోని ప్రతి వర్కర్ భాగస్వామ్యం కావాలని సి. ఐ. టి. యు కోరుతున్నదన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాట కార్యక్రమంను ఈ మహాసభలు రూపొందించనున్నాయని అన్నారు. తొలిత తోలుత ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి గా పనిచేసి ఇటీవల మృతి చెందిన చింతకాయల బాబురావు మృతికి సంతాపం తెలిపారు. దీనిలో ఆశ సంఘము జిల్లా కార్యదర్శి. లక్ష్మి, డి. నిర్మలకుమారి, బి. కృపామేరి, పి. విజయలక్ష్మి, బి. వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యం



ప్రజా భూమి ప్రతినిధి – దెందులూరు

వ్యక్తిగత సామూహిక పరిశుభ్రతతోనే ఆరోగ్యం లభిస్తుందని రిటైర్డ్ పిహెచ్ఎన్ ఎం మరియమ్మ అన్నారు. మంగళవారం దెందులూరు సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం యుపి స్కూల్లో విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ పరిశుభ్రతపై అవగాహన సమావేశం జరిగింది. సమావేశంలో పీహెచ్ఎన్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచి పరిశుభ్రత అలవర్చుకోవాలన్నారు. ఇల్లు ,పాఠశాలలు, పరిసరాలు పరిశుభ్రత లేకుండా ఆరోగ్యం ఏ ఒక్కరికి లభించదన్నారు. తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు సైతం చిన్నారులకు ఆరోగ్యం పరిరక్షణ పైనే తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం పిహెచ్ఎన్ మరియు పాఠశాల హెచ్ఎం సిస్టర్ టీ నా సత్కరించారు. సమావేశంలో ఉపాధ్యాయులు హెలెన్ రాణి ,జ్యోతి ,రజిని ,రమ్య, ప్రమీల ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వేరు వేరు ఘటనలో ఇరువురు మృతి



ప్రజాభూమి ప్రతినిధి – జీలుగుమిల్లి

జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రమణక్కపేట సమీపం లో జాతీయ రహదారి పై రోడ్ కాకాని రవి (24) ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో సంఘటన స్థలంలోని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. జీలుగుమిల్లి మండలంలోని సిర్రివారి గూడెం రోడ్లో ట్రాక్టర్ మీద నుంచి పడి అఖిల్ అనే వ్యక్తి మృతి చెందినట్టు పోలీసులు చెప్పారు. ఈ రెండిటి పై కేసు కట్టి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ఐటిడిఎ కృషి

ప్రాజెక్ట్ అధికారి కె.రాములు నాయక్



ప్రజాభూమి ప్రతినిధి – బుట్టాయగూడెం

కోట రామచంద్రపురం, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోని ఆదివాసి గ్రామాల్లో మౌలిక వసతుల రూపకల్పనకు, అభివృద్ధికి ఐటిడిఎ నిరంతర కృషి చేస్తుందని ప్రాజెక్టు అధికారి కె. రాములు నాయక్ అన్నారు. మండలంలోని వేరుమద్దిగూడెంలో జన జాతీయ గౌరవ దివస్ లో భాగంగా మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో పాల్గొన్న పీవో రాములు నాయక్ మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని ప్రతి ఆదివాసి గ్రామంలో ఆదివాసీలకు అవసరమైన అన్ని మౌలిక వసతుల ఏర్పాటుకు ఐటీడీఏ నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. గిరిజనుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా ఐటిడిఏ పని చేస్తుందని చెప్పారు. గిరిజనుల జీవన నాణ్యత, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పథకాల రూపకల్పన చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం విప్పలపాడు, ప్రభుత్వ ఐ టి ఐ కాలేజీ ని సందర్శించి, పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ డైరెక్టర్, ఏపీవో, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా సహకార బ్యాంక్ మహాజన సభ

ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మహాజన సభ సమావేశం ఆప్కాబ్ చైర్మన్, డి సి సి బి చైర్మన్ గన్ని వీరాంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి డిసిఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీ కృష్ణ , ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సహకార సంఘాల చైర్మన్లు త్రిసభ్య కమిటీ సభ్యులు, డి సి సి బి సి ఇ ఓ, డి సి ఓ, డి ఆర్ లు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా సహకాబాంకు సి ఇ ఓ సింహాచలం బ్యాంకు ప్రగతిని వివరించారు. సహకార సంఘ పరిధిలో గల సమస్యలను ఆయా సహకార సంఘాల చైర్మన్లు ప్రసావించారు. ముఖ్యంగా డి పాం పట్టాలకు రుణ సౌకర్యం కల్పించాలని, 30 సంవత్సరాల లింక్ డాక్యుమెంట్లు కాకుండా 13 సంవత్సరాల లింక్ డాక్యుమెంట్లకు అనుమతి ఇవ్వాలని, కొన్ని బాంకులలో సిబ్బందిలేక ఇబ్బంది పడుతున్నామని, గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన గోడౌన్లు ఉపయోగం లేకుండా పోయాయని, అవి నెల నెల ఇన్స్టాల్ మెంట్లు మరియు వడ్డీ సహకార సంఘాలకు భారంగా మారిందని, కొన్ని సహకార సంఘాలు శిధిలావస్తలో ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వ హాయాంలో సహకార సంఘాలు కుదేలయ్యాయని, కొన్ని తేరుకోలేని అప్పుల ఊబిలో కూరుకు పోయాయని అన్నారు. చాలమంది నూతనంగా ఎన్నికై ఉన్నాము అందరికి సంఘాలపై అవగాహన కల్పించాలని సభ్యులు కోరారు. ఈసంధర్భంగా డి సి ఎం ఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన చైర్మన్లు ప్రతిరోజు కనీసం 3 గంటలు బ్యాంకు లో గడపాలని, మీరు సంతకం చేసే ప్రతి చెక్కు మీద మీకు అవగాహన ఉండాలని, కాష్ బుక్ బాలన్స్ లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఈ సంధర్భంగా గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ... సభ్యులు చెప్పిన సూచనలు సమస్యలు అన్ని ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా డి సి సి బి బైలాకనుగుణంగా పరిష్కరించడానికి కృషీ చేస్తానని అన్నారు. గతంలో ఉమ్మడి గోదావరి జిల్లాల కేంద్ర సహకార బాంకులు రాష్ట్రంలో నే మోడల్ బాంకులుగా ఉండేవని నేడు అవి కొన్ని ఆనాలోచిత కారణాలతో వెనుకబడ్డయని అన్నారు. చాల మంది సభ్యులు చెప్పినట్లు షేర్ ధనం వలన బాంకు పరపతి పెరిగి అప్పు పుడుతుందని అలా లేకపోతే సహకార వ్యవస్త దెబ్బతింటుందని అయినా ఈ సమస్యను ఆప్కాబ్ ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తామని అన్నారు. సహకార సంఘాలలో కూడా బంగారం కుదువపై రుణ సౌకర్యం అతి తక్కువ వడ్డీకి ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసామని అన్నారు. సహకార నూతన పాలక వర్గాలు నూతన వ్యాపార పద్దతులను అవలంభిచి సహకార సంఘాలను లాభాల బాట పట్టించాలని, శకార సంఘాలు బాగుంటేనే కేంద్ర సహకార బాంకు తద్వారా ఆప్కాబ్ బాంకు బాగుంటాయని అన్నారు. గతంలో కన్నా ఖర్చులు తగ్గించుకో వాలని సూచిచారు. గోడౌన్ల సమస్యలను చర్చించి పరిష్కారానికి కృషీ చేస్తామని అన్నారు. సభ్యుల కోరిక మేరకు జిల్లాలో సహకార సంఘాల సభ్యులకు విడతల వారీగా హైదరాబాద్ లో గల ఉమ్మడి సి టి ఐ లో శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి అవగాహన కల్పిసస్తామని అన్నారు.



# రాష్ట్రస్థాయి బేస్ బాల్ , సాఫ్ట్ బాల్ పోటీలకు దెందులూరు విద్యార్థుల ఎంపిక



ప్రజాభూమి ప్రతినిధి – దెందులూరు

ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ పెదవేగి లో జరిగిన జిల్లా స్థాయి బేస్ బాల్, సాఫ్ట్ బాల్ పోటీల్లో శ్రీమతి గారపాటి హైమావతి దేవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దెందులూరు విద్యార్థులు కాళిదాసు వెంకట కార్తీక్ (యు 17 కేజీల విభాగం) రేమల్లి హస్వంత్ (యు బి14 కేజీల విభాగం) లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికైనట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లపట్ల విజయకుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ టి బాబురావు విద్యార్థులను అభినందించారు.

### ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని

# పాత్రికేయులకు పిలుపునిచ్చిన ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య

## పీఐబీ విజయవాడ ఆధ్వర్యంలో ఏలూరులో పాత్రికేయులకు వార్తాలాప్

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

ప్రజల జీవన పురోగతిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఏలూరు శాసనసభ్యులు శ్రీ బడేటి రాధాకృష్ణయ్య పాత్రికేయులకు పిలుపునిచ్చారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖకు చెందిన పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) - విజయవాడ ఆధ్వర్యంలో ఏలూరులో నిర్వహించిన వార్తాలాప్ కార్యశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వార్తాలాప్ కార్యక్రమంలో పాల్గొన్న పాత్రికేయుల్ని ఉద్దేశించి ప్రసంగి స్తూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాల పై ప్రజల్లో విస్తృత ప్రచారంతో అవగాహన కల్పించాలని, అప్పుడే ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకొని పురోగతిని సాధించగలుగుతారని రాధాకృష్ణయ్య అన్నారు. ఇది వికసిత భారత్ లక్ష్యానికి తోడ్పడుతుందని, ఇందుకోసం పాత్రికేయులు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ప్రాచుర్యం కోసం పీఐబీ మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. భారత ప్రభుత్వం, మీడియా సంస్థలకు మధ్య పీఐబీ నమ్మకమైన వారధిగా నిలుస్తుందని పీఐబీ-విజయవాడ డైరెక్టర్ శ్రీ జీ.సురేష్ కుమార్ అన్నారు. మీడియా సంస్థలు సంచలనాత్మక వార్తలను అందజేయడమే కాకుండా ప్రజోపయోగ, అవగాహనాత్మక కథనాలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. విశ్వసనీయమైన, వాస్తవాధారిత వార్తల్ని ప్రజలకు చేరువ చేసేందుకు పాత్రికేయులంతా కృషి చేయాలన్నారు. మీడియా ద్వారా పాత్రికేయులు ప్రజా సమస్యల్ని ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకొచ్చి, వాటి పరిష్కారానికి ప్రయత్నించాలన్నారు. మీడియా రంగంలో చోటు చేసుకున్న ఆధునిక సమకాలీన మార్పులు, ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఫేక్ న్యూస్ కు సంబంధించిన పరిష్కార మార్గాలపై పాత్రికేయులకు రాష్ట్ర సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖలో డిప్యూటేషన్ లో ఉన్న నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం ప్రొఫెసర్ శ్రీమతి అనిత అవగాహన కల్పించారు. ప్రస్తుత సామాజిక మాధ్యమ ప్రపంచంలో మీడియా పాత్ర రోజురోజుకు అనేక మార్పులకు లోనవుతుందన్నారు. విస్తృతంగా ప్రజలకు చేరుతున్న సమాచారంలో వాస్తవాలు నిర్ధరించుకోవడం కష్టంగా మారిందన్నారు. ఈ సమయంలో పాత్రికేయులే విశ్వసనీయమన సమాచారాన్ని అందించే బాధ్యతల్ని చేపట్టాలని, ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించాలని కోరారు. నామ మాత్రపు ప్రీమియంతోనే దేశ పౌరులకు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రకాల జీవిత బీమాలు, ప్రజల జీవన ప్రమాణాల్ని పెంపొందించేందుకు అందిస్తున్న రుణ పథకాల గురించి యూనియన్ బ్యాంక్ డిస్టిక్ లీడ్ మేనేజర్ డి. నీలాద్రి, పాత్రికేయులకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం అమలు




చేస్తున్న పీఎం ముద్ర యోజన, పీఎంఈజీపీ వంటి పథకాలపై అవగాహన, ప్రయోజనాలు, వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలి అనే అంశాలను వివరించారు. ఈ సమాచారాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. రాష్ట్రంలోనే అత్యధిక ఉద్యానవన పంటల సాగులో, పామాయిల్, కోకో, కొబ్బరి దిగుబడిలో ఏలూరు జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సజా నాయక్ తెలిపారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలు, ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు, వాటి సాగుతో రైతులకు కలిగే ప్రయోజనాలు, లాభాల్ని పాత్రికేయులే రైతులకు చేరవేయాలన్నారు. ప్రజల ఆరోగ్య రికార్డుల్ని డిజిటల్ పద్ధతిలో భద్రపరిచి, అత్యవసర సమయాల్లో సులువుగా, కచ్చితమైన వైద్య సహాయం అందించేందుకు ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ గురించి డాక్టర్ భార్గవి, చీఫ్ అసిస్టెంట్ సర్జన్(సిఏఎస్) వివరించారు. ఇందులో నమోదు చేసుకునే ప్రక్రియ, ప్రయోజనాల గురించి, గర్భిణీ స్త్రీలకు, గిరిజన ప్రాంతాల్లోని మహిళలకు వైద్య సదుపాయాల పరంగా అందజేస్తున్న సౌకర్యాలు, సదుపాయాల గురించి వివరించారు. మహిళల భద్రత, సంరక్షణ కొరకు ప్రభుత్వం తీసుకొచ్చిన విధి విధానాలు, వీటిని అనుసరించి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో నెలకొల్పాల్సిన వ్యవస్థలు గురించి పాత్రికేయులకు ఐసీడీసీ నోడల్ ఆఫీసర్ తులసి తెలియజేశారు. జిల్లాలో వర్కింగ్ వుమెన్స్ కోసం నిర్వహిస్తున్న వసతి గృహాలు, బాలబాలికల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టళ్ల గురించి ప్రజలకు తెలియజేయాలని, తద్వారా అవసరమైన వారికి ఉపయోగపడేలా పాత్రికేయులు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీబీసీ సహాయ సంచాలకులు శ్రీ ఆర్, రమేష్ చంద్ర, పీఐబీ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు**

16వ నెంబర్ జాతీయ రహదారి సత్యనారాయణపురం సమీపంలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఇతని వయసు సుమారు 50 సంవత్సరాలు ఉండవచ్చని వివరాలు తెలిసినవారు దెందులూరు పోలీస్ స్టేషన్ సంప్రదించాలని దెందులూరు ఎస్సై ఆర్ శివాజీ తెలిపారు. కేసు నమోదు చేసి మృతుడు మృతదేహాన్ని శివపరీక్షలు నిమిత్తం ఏలూరు ఆసుపత్రికి తరలించడం జరిగిందని దెందులూరు ఎస్సై శివాజీ తెలిపారు.

## నష్టపోయిన రైతుల పంట పొలాల జాబితా రైతు భరోసా కేంద్రాలలో
## కె.రాంబాబు,,వ్యవసాయ శాఖ అధికారి పోలవరం..

**ప్రజా భూమి ప్రతినిధి-పోలవరం**

తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పోలవరం మండలంలో నష్టపోయిన పంట పొలాలకు సంబంధించి రైతులు యొక్క జాబితాను మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో సామాజిక తనిఖీ నిమిత్తం రైతులతో గ్రామసభ ఏర్పాటు చేసి పేర్లు చదివి సంబంధిత జాబితాను ప్రదర్శించడం జరిగిందని పోలవరం మండల వ్యవసాయ అధికారి కె. రాంబాబు అన్నారు. మంగళవారం రబీ సేజనకు సంబంధించి పోలవరం మండలం గూటాల , కొత్త పట్టిసీమ గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి, పడిపోయిన వరి పంటలను నిలబెట్టి కట్టుకోవడం, తెగుళ్లు వ్యాప్తి చెందకుండా ఫంగిసిడ్స్ పిచికారి చేయుటం, రబీ సేజనకు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై , మద్దతు ధర తదితర విషయాలపై అవగాహన కల్పించడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంట పొలాలను ప్రభుత్వం ఆదేశాలతో గ్రామస్థాయి కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎన్యుమ



రేషన్ చేయించడం జరిగిందన్నారు. 33 శాతం కంటే ఎక్కువ నష్టపోయిన పంట పొలాలను మాత్రమే పరిగణలోకి తీసుకుని జాబితాను తయారు చేసి రైతు సేవా కేంద్రాల వద్ద ప్రదర్శించడం జరిగిందన్నారు. మండలంలో తొమ్మిది గ్రామాల్లో నష్టపోయిన పంటలను గుర్తించడం జరిగిందని వరి, మినుము, పత్తి పంటలను 1431 మంది రైతులకు గాను 1670 ఎకరాలు ఎన్నుమురేషన్ చేయడం జరిగిందనివరి 743 మంది రైతులకు గాను 602 ఎకరాలు, 688 మంది రైతులకు గాను 1042 ఎకరాలు మినుములు, 14 మంది రైతులకు గాను 25 ఎకరాలు పత్తి రైతులను లెక్కించడం జరిగిందన్నారు. రైతు సేవ కేంద్రాలలో ప్రదర్శించిన జాబితాను రైతులు పరిశీలించి అనర్హుల జాబితాను గుర్తించిన అర్హులైన రైతులు పేర్లు జాబితాలో లేకపోయినా నవంబర్ 5వ తేదీ సాయంత్రం లోపు సంబంధిత రైతు సేవా కేంద్రం సిబ్బందికి సమాచారం తెలియజేసినచో ఆయా రైతులకు సంబంధించి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి అర్హులు అయితే జాబితాలో పేరు నమోదు చేయడం జరుగుతుందని ఈ విషయాన్ని మండలంలోని రైతులందరూ గమనించి సహకరించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ గునపర్తి చిన్ని, కొత్త పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు పూడి వెంకట్రావు, గుటాల పంచాయతీ ప్రెసిడెంట్, రైతులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రత్తి కొనుగోళ్లపై సమీక్ష సమావేశం

## జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్.

**ప్రజాభూమిప్రతినిధి-ఏలూరు జిల్లా**

జిల్లాలో ప్రత్తి పంట కొనుగోలు అన్ని ఏర్పాట్లు చేయాలనీ జిల్లా జాయింట్ కలెక్టర్ యం.జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో మంగళవారం ప్రత్తి కొనుగోలుపై అధికారులతో జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ, ప్రత్తి రైతులకు మద్దత్తు ధర లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రతీ ప్రత్తి రైతు ఈ-క్రాప్ బుకింగ్, ఈ పంట లో తప్పనిసరిగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్తి కొనుగోలు దారులతో చర్చించి, ప్రత్తిని రైతులనుండి మద్దత్తు ధరకే కొనుగోలు చేసేలా జంగారెడ్డిగూడెంలో సీసీఐ సెంటర్లో ప్రత్తి పంట అమ్మకాలకు సంబంధించి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులను జేసీ ఆదేశించారు. ప్రత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుపై రైతు సేవా కేంద్రాలు, ప్రత్తి పండించు మండలాలు, గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలనీ జేసీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ, రవాణా, పోలీసు, మార్కెటింగ్, అగ్నిమాపక, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అసత్య ప్రచారాలు నమ్మవద్దు

- 12 పంపులు సెంటర్లో అపస్మారస్థితిలో ఉన్న మహిళ వివరాలులభ్యం
- ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఏలూరుటౌన్12 పంపులు సెంటర్ వద్ద సోమవారం అర్ధరాత్రి అపస్మారక స్థితిలో యువతి పడి ఉంది. 112 కు ఫోన్ తో ఏలూరు 2టౌన్ సిఐ అశోక్ కుమార్ స్వయంగా ఆమెనుఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె వివరాలను లభించాయని ఏలూరు డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ మంగళవారం మీడియాకు తెలిపారు. ఏలూరు నగరంలోని డిఎస్పి కార్యాలయంలో ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆయన పాల్గొని తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు నగరంలో సోమవారం అర్ధరాత్రి సమయంలో 112 ఫోన్ కాల్ లో పోలీసులకు గుర్తు తెలియని బాలిక అపస్మార స్థితిలో పడి ఉందని ఫోన్ కాల్ వచ్చింది వెంటనే ఏలూరు రెండో పట్టణ సీఐ అశోక్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి వెళ్లి అపస్మార్క స్థితిలో పడి ఉన్న బాలికను ఆయన జీపులో స్వయంగా ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఆమెకు అపస్మార్క స్థితి నుండి మేలుకోరాలేదు అయితే అప్పటికి ఆమె బాలిక లేదా యువత వివాహిత అనే అంశాలపై పోలీసుల వద్ద కూడా స్పష్టత లేకుండా పోయింది ఆమె ప్రైవేట్ పాఠశాల యూనిఫామ్ ధరించి ఉండటంతో అందరూ ఆమె మైనర్ బాలిక అని పొరపాటు పడ్డారు మైనర్ బాలిక అపస్మారపు స్థితిలో ఉందని వార్త చుట్టుపక్కల వ్యాపించింది మంగళవారం ఉదయం ఆమె స్పృహలోకి వచ్చిన తర్వాత తన వివరాలు తెలియజేస్తుంది తాను దూబచర్లకు గ్రామానికి చెందిన మహిళలని తెలియజేసింది. తనకు రెండువేల క్రితం వివాహం అయిందని ఆరు నెలల వయసు కలిగిన చిన్నారి కూడా తనకు ఉందని తెలిపింది తన పేరు యమున అని తన తల్లిదండ్రులు తాము దూబచర్ల సమీపంలో నేరాలు వేసుకొని సంచార జీవనాన్ని గడుపుతామని తెలిపింది ఈ సందర్భంగా డిఎస్పి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ యమునకు వివాహం జరిగిందని ఆమెకు చిన్నారి సంతానం కలగన ఆమె. ఆరు నెలల చిన్నారికి



అనారోగ్యం కారణంగా ఆమె ఏలూరు నగరానికి వారి తల్లిదండ్రులతో కలిసి వచ్చిందని తెలిపారు. ఒంటరిగా అనంతరం ఓ మద్యం దుకాణానికి వెళ్లినట్లు గుర్తించమని తెలిపారు. అక్కడనుండి నడుచుకుంటూ 12 పంపులు సెంటర్కు వెళ్లిందని అక్కడే ఆమె ఫిట్స్ కారణంగానే ఆమె రోడ్డు పక్కన పడి అపస్మారక స్థితిలో ఉందని డిఎస్పీ తెలిపారు. అయితే స్థానికులు ఆమెకు మంచినీళ్లు ఇచ్చే ప్రయత్నం చేశారని అప్పటికి కూడా ఆమె అపస్మాలకు స్థితిలో ఉండటంతో 112 సమాచారం ఇచ్చారని తెలిపారు. 112 సమాచారం ఇవ్వగానే స్వయంగా ఏలూరు రెండో పట్టణ సీఐ అశోక్ కుమార్ ఆమెను ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారని తెలిపారు. మంగళవారం ఉదయం ఆమె స్పృహలకి వచ్చిందని వచ్చిన తర్వాత తన వివరాలు తెలియజేసిందని తెలిపారు. అయితే కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆమె మైనర్ బాలికని, అత్యాచారానికి గురైందని అంటున్నారని అన్నారు. తాను 24 గంటలు ఫోన్లో అందుబాటులో ఉంటానని వారికి ఏవైనా వివరాలు కావాలంటే తనను నేరుగా అడగవచ్చునని డీఎస్పీ తెలిపారు. వారికి ఆమె మైనర్ బాలికని ఎవరు చెప్పారు తెలియదని ఆమె వివాహిత అని ఆయన స్పష్టం చేశారు. మహిళలకు సంబంధించిన అంశాలు ఎంత సున్నితమైనమని వాటి వివరాలు తెలుసుకుని మాత్రమే ఎవరైనా ప్రచారం చేయాలని డీఎస్పీ శ్రావణ్ కుమార్ మీడియా ముఖంగా కోరారు

## రైలు నుండి జారిపడి వృద్ధుడు మృతి

**ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు**

పుణ్యక్షేత్రాలకు రైలులో వెళుతూ ప్రమాదవశాత్తు రైలు నుండి జారిపడి వృద్ధుడు మృతి చెందాడు. ఈ ఘటన ఏలూరు రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలూరు నగరంలోని పెదపాడు మండలం వట్లూరు ప్రాంతంలో చోటుచేసుకుంది ఏలూరు రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బెంగళూరుకు చెందిన ఉమాశంకర్ 72 యశ్వంతపూర్ ఎక్స్ప్రెస్ రైలు లో బెంగళూరు నుండి భువనేశ్వర్ కు పుణ్యక్షేత్రానికి వెళ్తున్నాడు. ఏలూరు రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో వట్లూరు సమీపానికి మంగళవారం ఉదయం రైలు చేరుకునేసరికి అతను రైలు నుండి ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. రైల్వే స్టేషన్ మాస్టర్ ఇచ్చిన సమాచారంతో రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు అతని వద్ద ఉన్న లభించిన ప్రకారం మృత్యున్ని గుర్తించారు. వెంటనే అతని బంధువులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం ఏలూరు సర్వజన ఆస్పత్రిలోని మార్చురీలో భద్రపరిచారు. ఏలూరు రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కొల్లేరులో ప్రయాణం ఎలా ...?

**ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు**



కొల్లేరులో ఏలూరు రూరల్ మండలం పైడి చింతపాడు నుంచి ఇతర గ్రామాలకు వెళ్లే రహదారి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని కొల్లేరు వైఎస్ఆర్సిపి బీసీ నేత మోరు రామరాజు అన్నారు. తుఫాను కారణంగా వర్షపు నీరు రాకపోకలకు తీవ్ర అంతరాయంగా ఉందన్నారు .సంబంధిత శాఖల అధికారులు పైడిచింతపాడు రోడ్డును పరిశీలించి ప్రయాణికులు పాదచారులకు వాహనదారులకు అసౌకర్యం లేకుండా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

## అత్త, వదినలపై మరిది కొడవలితో దాడి
### అత్త పరిస్థితి విషమం
### కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం**

ఏలేశ్వరం మండలం తిరుమలి గ్రామంలో మంగళవారం రాత్రి రామకుర్తి అప్పలరాజు (40)ను అల్లుడు పెంటపాటి హరిబాబు కొడవలితో దాడి చేసి మెడ భాగంలో తీవ్రంగా గాయపరిచాడు. అడ్డువచ్చిన వదిన అయిన కేశన శెట్టి నాగ దుర్గా సాయిని విచక్షణారహితంగా కొడవలితో దాడి చేయడంతో రెండు చేతులకు, మెడ పై భాగం గడ్డం పై తీవ్ర మైన గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు బంధువులు ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రికి వెను వెంటనే తరలించారు. విషయం తెలుసుకున్న ఏలేశ్వరం పోలీసులు, వీఆర్వో ముసిరపు అప్పలరాజు లు ఆసుపత్రికి వచ్చి వివరాలు సేకరించారు. ఆసుపత్రి వైద్యులు క్షతగాత్రులకు అత్యవసర ప్రాథమిక చికిత్స చేసి రామకుర్తి అప్పలరాజు పరిస్థితి విషమంగా ఉండటంతో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్థానిక పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం, మండల పరిధిలోని తిరుమాలి గ్రామానికి చెందిన రామకుర్తి అప్పలరాజుకు ఇద్దరు కుమార్తెలు. అప్పలరాజు చిన్న కుమార్తె అయిన దుర్గాదేవి కి వెదురుపాక రాయవరం కు చెందిన పెంటపాటి హరిబాబుతో వివాహమైంది. వీరిద్దరికీ మనస్పర్ధలు రావడంతో 6 నెలల క్రితం విడాకులు తీసుకున్నారు. దీంతో ఇటీవల చిన్న కుమార్తె దుర్గాదేవి తిరుమాలి గ్రామానికి చెందిన కానూరు సత్యతో ప్రేమ వివాహం చేసుకుంది. రామకుర్తి అప్పలరాజు చిత్తూరు జిల్లా తిరుపతిలో హొటల్లో పనిచేస్తుంది. పెన్షన్ తీసుకునేందుకు పెద్ద కూతురు కేసన శెట్టి నాగ దుర్గ సాయి(భర్త మణికంఠ స్వామి) ఇంటికి తిరుమాలి గ్రామానికి వచ్చింది. విషయం తెలుసుకున్న హరిబాబు అత్తపై కొడవలితో మెడ భాగంలో దాడి చేసాడు. తన తల్లిపై దాడి జరుగుతుండటంతో హరిబాబును అడ్డుకుంది. దీంతో నాగ దుర్గ సాయి పై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన తల్లి కూతుర్లను స్థానికులు ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. ఈ మేరకు వివరాలు సేకరించిన ఏలేశ్వరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విజయవాడను స్పోర్ట్స్ హబ్ గా మార్చాలి




**ప్రజా భూమి ప్రతినిధి-విజయవాడ కార్పోరేషన్**

విజయవాడను స్పోర్ట్స్ హబ్ గా మార్చాలని పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. మంగళవారం ఉదయం విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ నందు కమిషనర్ ధ్యాన చంద్ర, శాప్ చైర్మన్ ఏ. రవి నాయుడు, యం.డి ఎస్ భరణి తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, విద్యాధరపురం స్టేడియం, మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో క్రీడా ప్రాంగణాలని జాతీయ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయ డానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) మాట్లాడుతూ విజయవాడ క్రీడా ప్రాంగణా లన్నీ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉండేటట్టు చర్యలు తీసుకుంటున్నామని, జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలు ఇక్కడ జరిగితే విజయవాడ ఆర్థికం గా బలపడుతుందని అన్నారు. డిసెంబర్ లో జరగనున్న షటిల్ బాడ్మింటన్ పోటీలకు వీలుగా ఇండోర్ స్టేడియలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తున్నా మని అన్నారు. ఈ సమావేశంలో విజయవాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ పి.సత్యకుమారి, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీనాథ్, శాప్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్ 16

బుధవారం , 5 నవంబర్, 2025


## కలెక్టర్ మరియు ఎమ్మెల్యే చొరవతో భౌతిక దేహం స్వగ్రామానికి రాక

అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి.



రావులపాలెం మండలం రావులపాలెం గ్రామం కొత్తకాలనీలో నివసిస్తున్న వానపల్లి సత్తిరాజు కుమారుడు వానపల్లి ప్రసాద్ (వయసు సుమారు 35 సంవత్సరాలు) ఉపాధి నిమిత్తం మే నెల 2024 లో ఇజ్రాయిల్ దేశంలోని అష్దూద్ ప్రాంతంలోని ఒక సిమెంట్ ఫ్యాక్టరీలో పని నిమిత్తం జాయిన్ అయ్యారు. ఆ ఫ్యాక్టరీలో పనిచేస్తూ ఉండగా దురదృష్టవశాత్తు ప్రమాదవశాత్తు జారిపడి 30 సెప్టెంబర్ 2025 నాడు ప్రాణాలు కోల్పోయారు.ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్, స్పందిస్తూ బాధితుడి కుటుంబానికి సాను భూతిని తెలిపారు. ఫ్యాక్టరీ అధికారులు వెంటనే సిపిఆర్ ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోవడంతో ఆయన మరణించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.మృతుని మరణ వార్త తెలియగానే కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక ఆవేదనకు లోనై స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావును సంప్రదించారు. ఆ విషయం తెలుసుకున్న శాసన సభ్యులు వెంటనే జిల్లా కలెక్టర్ వారితో మాట్లాడి, మృతుని కుటుంబ స భ్యులను జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని "కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ (%ఇఒవీ%)" ను సంప్రదించాలని సూచిం చారు.కలెక్టర్ వారి ఆదేశాల మేరకు, కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ బృందం తక్షణమే బాధిత కుటుంబాన్ని కలసి మృతుని వివరాలు సేకరించి, భారత రాయబార కార్యాలయంతో మరియు ఇజ్రాయెల్ తెలుగు వర్కర్స్ అసోసియేషన్ ప్రతినిధి గుండోజీ రమేష్ తో సంప్రదింపులు జరిపింది. ఆ అసోసియేషన్ ప్రతినిధి ఇజ్రాయెల్ లో మృతునికి సంబంధించిన అన్ని కార్యాచరణలను సమన్వయ పరుస్తూ సహకరించడం జరిగింది.

కెసిఎం బృందం నిరంతరం కుటుంబ సభ్యులతో మరియు రాయబార కార్యాలయంతో కాంటాక్ట్‌లో ఉండి, అవసరమైన అన్ని పత్రాలను సేకరించి, అఫిడవిట్ లు రూపొందించడం టాక్సీకాలజీ పరీక్షకోసం తండ్రి నుండి అంగీకార పత్రాన్ని తీసుకొని ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయానికి పంపించింది. ఈ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విదేశీ వ్యవహారాలశాఖ, ప్రొటెక్టర్ ఆఫ్ ఇమిగ్రెంట్స్ ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ, ఇజ్రాయెల్ భారత రాయబార కార్యాలయం సంయుక్తంగా సమన్వయంతో పని చేశాయి. భారత రాయబార కార్యాలయం అందించిన పత్రాలను పరిశీలించిన ఇజ్రాయెల్ ప్రభుత్వం, మృతదేహాన్ని రాయబార కార్యాలయానికి అప్పగించింది. అనంతరం రాయబార కార్యాలయం మృతదేహాన్ని కార్గో విమానంలో హైదరాబాద్‌కు పంపించగా, అక్కడ నుండి APNRT వారు ఏర్పాటు చేసిన అంబులెన్స్ ద్వారా మృతదేహాన్ని రావులపాలెం గ్రామంలోని తల్లిదండ్రులకు అప్పగించారు.ఈ సమగ్ర సహాయ చర్యల్లో కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావు, కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ నోడల్ అధికారి శ్రీమతి కె. మాధవి, సమన్వయ అధికారి గోళ్ళ రమేష్, సిబ్బంది ఎం.ఎం. సఫియా, సత్తిబాబు, దుర్గా తదితరులు కీలక పాత్ర పోషించారు.జిల్లా కలెక్టర్ మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నింపారు జిల్లాలో వలస కార్మికుల సంక్షేమం కోసం జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్, చూపిన దూరదృష్టి ఫలితంగా స్థాపిం చబడిన కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ నేటి రోజుల్లో వలస కుటుంబా లకు ఆశాకిరణంగా నిలుస్తోంది. కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ ద్వారా ఇప్పటివరకు అనేక వలస కుటుంబాలకు మద్దతు, మార్గదర్శకత్వం, మరియు సహాయం అందించడం జరిగింది. వలస కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఈ కేంద్రం జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా కూడా ఆదర్శంగా నిలుస్తోంది. ఎంతో నిబద్ధత, మానవతా విలువలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే జిల్లా కలెక్టర్ వారి మానస పుత్రిక అయిన కే సి ఎం దూర దృష్టి, సేవాతత్వం, మానవతా వాదం కోనసీమ ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా మారింది. కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ చేసిన ఈ సేవా కార్యక్రమాలు మానవతా విలువలకు వలసదా రుల మనసుల్లో విశ్వాసాన్ని నింపేందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. గత అక్టోబర్ 28న జిల్లా పర్యటనకు ఓడలరేవు విచ్చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ పనితీరు పట్ల ఆరా తీసి వ్యవస్థాపకులైన జిల్లా కలెక్టర్ వారికి సి ఎం సిబ్బందికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.

## కాజులూరులో ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమం

కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి.





బిజెపి రాష్ట్ర,జిల్లా పార్టీల ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షతన ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమం మండల బిజెపి శ్రేణులతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఇన్చార్జి సలాది శేఖర్ విచ్చేశారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శివాజీ మాట్లాడుతూ మనమందరం స్వదేశీ వస్తువులు వాడాలని తద్వారా భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరం కూడా మనసులో సంకల్పం చేసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి సలాది శేఖర్ మాట్లాడితూ స్వదేశీ నినాదం కాదు, మన జీవన విధానం అని అందరూ గమనించి ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులే కొని భారతదేశాన్ని వికసితభారత్ 2047 కి తయారుచేద్దామని సంకల్పం చేసుకున్న నరేంద్ర మోడీకి సపోర్ట్ గా నిలుస్తారని అన్నారు .తర్వాత అందరితోటి ఆత్మనిర్భర్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం బిజెపి శ్రేణులతో కలిసి వెళ్ళి ఇంటింటికి స్వదేశీ స్టిక్కర్లు అతికించారు .కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు బండారు సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శులు నిమ్మన రాజేష్ వానంశెట్టి రామకృష్ణ మరియు మండల నాయకులు పాల్గొన్నారు

## కాజులూరులో ఘనంగా చెకుముకి సైన్స్ సంబరాలు

కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి.





కాజులూరు మండలంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను కాజులూరు చెకుముకి కన్వీనర్ శీరం దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాజులూరు మండల విద్యాశాఖ అధికారి డేవిడ్ ,కాజులూరు ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు విష్ణుమూర్తి , కాజులూరు కాంప్లెక్స్ సెక్రటరీ దుర్గారావు ,కాజులూరు ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు చింత నారాయణ మూర్తి , జగన్నాధగిరి ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ ఇతర ఉపాధ్యాయ బృందం హాజరయ్యారు . అలాగే మండలంలో ఉన్నప్రైవేట్ , ప్రభుత్వ ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాలల నుండి సుమారు 100 మంది విద్యార్థుల వరకు హాజరయ్యారు .మండల స్థాయి చెకుముకి సైన్స్ పరీక్షలో ప్రభుత్వ పాఠశాల నుండి సీనియర్స్ విభాగంలో జెడ్.పి.హెచ్.ఎస్ కాజులూరు విద్యార్థులు ప్రథమ స్థానంలోను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపాలెం ద్వితీయ స్థానంలోనూ, జిల్లా పరిషత్ హై స్కూల్ కుయ్యేరు తృతీయ స్థానంలోనూ నిలిచారు. అలాగే జూనియర్స్ విభాగం నుండి జెడ్.పి.హెచ్.ఎస్ అయితపూడి ప్రథమ స్థానంలోనూ, జెడ్పీహెచ్ఎస్ శీల ద్వితీయ స్థానంలోనూ, ఎంపీయూపిఎస్ చేదువాడ తృతీయ స్థానంలోనూ నిలిచాయి. అదే విధంగా ప్రైవేట్ స్కూల్ సీనియర్స్ విభాగం నుంచి శ్రీ నవోదయ విద్యానికేతన్ ప్రథమ స్థానంలోనూ, వింగ్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ద్వితీయ స్థానంలోనూ,వినాయక ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ తృతీయ స్థానంలోనూ నిలిచారు. జూనియర్స్ విభాగం నుండి శ్రీనవోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రథమ స్థానంలోనూ, శ్రీ కోటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ద్వితీయ స్థానంలోనూ, వింగ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ తృతీయ స్థానంలోనూ నిలిచాయి.విజేతలకు మండల స్థాయి అధికారులు మెమొంటోస్ అండ్ సర్టిఫికెట్స్ అందించారు. అదేవిధంగా జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలకు ఎంపిక అయినందుకు గాను జిల్లా పరిషత్ హై స్కూల్ కాజులూరు (సీనియర్స్),జిల్లా పరిషత్ హైస్కూల్ అయితపూడి ( జూనియర్స్ )శ్రీ నవోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్( జూనియర్స్ %ఒ%సీనియర్స్) విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థుల అందరిలోనూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే విధంగా ప్రతి సంవత్సరం చెకుముకి సైన్స్ సంబరాలను ఇంత ఘనంగా నిర్వహిస్తున్నారని ఈసందర్భంగా అభినందించారు.

## మద్యం మత్తులో యువకుల వీరంగం

### కొత్తపేటలో శృతిమించుతున్న ఆగడాలు ఇంటిపై దాడి భయభ్రాంతులకు లోనైనా ఇంటిలోని ఆడవారు

ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.



కొత్తపేట - మద్యం మత్తులో విచక్షణ కోల్పోయిన కొందరు యువకులు చేసిన వీరంగం కొత్తపేట ప్రాంతంలో కలకలం సృష్టించింది. మార్కెట్ దగ్గరలో గల అరుంధతీపేటకు చెందిన యువకులు ఫుల్లుగా మద్యం సేవించి, దగ్గరలోని బీసీ సంఘం నాయకుడు మట్టపర్తి సూర్య చంద్రరావు స్వగృహంపై దాడికి పాల్పడ్డారు. ఈ ఆకస్మిక దాడికి, గందరగోళం కారణంగా ఇంట్లో ఉన్న ఆడవారు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఘటనా స్థలంలో ఆ యువకులు సృష్టించిన భీభత్సంపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తూ, "సమాజం ఎటు పోతుందో తెలియడం లేదు" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. యువకులు మద్యం సేవించి ఇలా ఇళ్లపై దాడి చేయడం, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడంపై తక్షణమే పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటువంటివి పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, దాడికి పాల్పడిన యువకుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం.

## సీ. హెచ్. సీ లో ఆయుర్వేద వైద్య సేవలు ...

### ఆయుర్వేద వైద్యురాలు : డా. బి. ఎస్. ఎం.షమీమ్

కూనవరం ప్రజాభూమి ప్రతినిధి



మండలం కోతులు గుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సందుప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆయుర్వేద ఆసుపత్రిలో అన్ని రకాల ఆయుర్వేద వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయుర్వేద వైద్యురాలు డా. బి. ఎస్. ఎం.షమీమ్ తెలిపారు. మంగళవారం నాడు ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి నాలుగు గంటల వరకు అన్ని రకాల వ్యాధులకు కోతులగుట్ట సీ. హెచ్. సీ లో ఉన్న ఆయుర్వేద వైద్య శాలలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆయుర్వేద మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా కీళ్ల నొప్పులు, నడుము నొప్పి, నరాల బలహీనత, కిడ్నీలో రాళ్లు, ఇతర కిడ్నీ సంబంధిత వ్యాధులు, కాలేయ సంబంధిత వ్యాధులు, షుగర్ అజీర్తి, కడుపులో మంట,కడుపు ఉబ్బరం చర్మవ్యాధులు, స్థూలకాయం స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, సంతాన సాఫల్య మొదలగు వ్యాధులకు మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలియజేశారు.

## రోడ్డుకు ఇరువైపులా ఉన్న పొదలను తొలగించిన సర్పంచ్ అభిరామ్..

కూనవరం ప్రజాభూమి ప్రతినిధి





మండలం చిన్నార్కూర్ పంచాయితీలో రోడ్డుకు ఇరు వైపులు ఉన్న పిచ్చి మొక్కలు పొదలు కారణంగా రోడ్డు అంత మూసుకు పోయి తిరగటానికి వీలు లేక ప్రయాణికులు వాహ నాలు ప్రమాదానికి గురి అవుతా ఉండగా అది గమనించిన స్థానిక సర్పంచ్ సున్నం అభిరామ్ పంచాయతీ సెక్రెటరీ తో మాట్లాడి జేసీబీ తో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు చెట్లు తీసివేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రోజా ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుబ్బారావు,సచివాలయ సిబ్బంది పిసా ఉపాధ్యక్షులు కారం,దారయ్య,పిసా కార్యదర్శి కుంజా అనిల్,పిసా ఉపాధ్యక్షులు సోడే ముత్తయ్య, పిసా కార్యదర్శి బొడ్డు రమేష్,మాజీ సర్పంచ్ కుడియం,సీతారామయ్య, వార్డు మెంబర్లు చిచ్చడి నాగలక్ష్మి, తెల్లం సురేష్, మోసం.నాగయ్య, గుజ్జా.రాజమ్మ మడివి కనకదుర్గ, బొడ్డు.కనకదుర్గ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చల్లపల్లిలో రచ్చబండ కోటి సంతకాల సేకరణ

ప్రజాభూమి ఉప్పలగుప్తం ప్రతినిధి

ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించ బడింది.ఈ కార్యక్రమాన్ని అమలాపురం నియోజక వర్గ కోఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ స్వామి ఆధ్వర్యంలో "రచ్చబండ" కార్యక్రమం రూపంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్నఉప్పలగుప్తం మండల పార్టీ అధ్యక్షులు బద్రి బాబ్జి ,జడ్పీటీసీ.గెద్దం సంపదరావు , రాష్ట్ర నాయకులు దంగేటి రాంబాబు ,రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రటరీ చిక్కం బాలయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు దంగేటి దొరబాబు కాట్రు నవీన్. బూసి చంద్రశేఖర్ పాదాలి చంటి. కె రవికుమార్. గెద్దాద సత్యనారాయణ. పి అర్జున్ రావు. జల్లి సూర్యనారాయణ వైయస్సార్ నాయకులు సలాది సతీష్.ఎర్రం శెట్టి రామ చంద్రరావు.భోగి శెట్టి నర్సింగ్.వరసాల వెంకట లక్ష్మి అంగాడి వీరబాబు ఎస్.సి సెల్ అధ్యక్షుడు బీర సతీష్. బి.సి సెల్ అధ్యక్షులు పెనుబోతు సత్తిబాబు. సుంకర చిన్న పట్టా శ్రీను. సాకుర్తి పదమట మధు తదితరులు పాల్గొన్నారు,



## ఆత్మస్థైర్యానికి అంగవైకల్యం అడ్డు కాదు

### విధి వంచిత వికలాంగునికి జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ వీల్ చైర్ వితరణ.

కూనవరం ప్రజాభూమి ప్రతినిధి.

మండల కేంద్రంలోని కూలీ నాలి పనులు చేసుకుంటూ జీవితం గడుపుతున్న నేపథ్యంలో గద్దం బాలరాజు అనే యువకుడు రెండు కాళ్ళను పోలియో తో కోల్పోవడంతో జీవితం భారంగా మారింది. రెక్కాడితే కానీ డొక్కాడని ఆ కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న బాలరాజు కాళ్లు కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉండటంతో ఆ కుటుంబ పరిస్థితి దయనీయంగా మారింది. ఈ పరిస్థితిని స్థానిక పెద్దలు తెలుగుదేశం నాయకులు అయినా కొల్లుబోయిన శ్రీనివాసు ఈ నెల ఒకటవ తేదీన బాలరాజు పరిస్థితిని వివరించడం జరిగింది. వెంటనే తాను చింతూరు లో ఉన్న జెకెసి ట్రస్ట్ చైర్మన్. చింతూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి బాలరాజుకు వీల్ చైర్ నీ తెప్పించి మంగళవారం గ్రామానికి వెళ్లి గ్రామ పెద్దల సమక్షంలోఅందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ ఆత్మస్థైర్యం ముందు అంగవైకల్యం దిగదుడిపేనని ధైర్యంతో ముందుకు వెళ్లాలని అన్ని పరీక్షలను అధ్యకొని జీవితం ముందుకు నడపాలని అవాంతరాలు ప్రతి మనిషికి ఎదురవుతాయని వాటిని ధీటుగా ఎదిరించి ముందుకు నడిచిన వాడే నిజమైన మనిషి అని అంగవైకల్యం శరీరానికి మాత్రమేనని మనస్సుకు లేదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. సమస్య చెప్పిన వెంటనే స్పందించి అంగవైకల్యం తో ఉన్న బాలరాజు వీల్ చైర్ ను తెప్పించి కేవలం మూడు రోజుల్లోనే ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు పెద్దలు జమాల్ ఖాన్ కొనియాడుతూ ఇటువంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు జమాల్ ఖాన్ కి ఆయురారోగ్యాలతో నిత్యం ప్రజల మధ్య ఉండాలని ఇంకా ఎందరికో ఇటువంటి సేవలు ఆయన అందించాలని కోరుతూ దుశ్శాలువాతో ఘనంగా గ్రామస్తులు గౌరవ సన్మానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు యడవల్లి భాస్కర్, సర్పంచ్ హేమంత్ గాంధీ, పొడియం అప్పారావు, బూత్ ఇంచార్జ్ హెచ్ రవి, ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి మారపాక శ్రీను, ప్రేమ్ చంద్, సూర్యచంద్, ఊటీవీ వెంకటేశ్వర్లు,గొట్టాల రామకృష్ణ, కృపానందం, చింతూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పి సాల్మన్ రాజు, ఎడ్ల రాంబాబు, సోమయ్య, బాలకృష్ణ, యాలం సీతారామయ్య, గడేసుల ప్రేమ్చంద్. ట్రస్ట్ సభ్యులు ఎస్ కె రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



## విప్లవ అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలి

### ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల డిమాండ్

గండేపల్లి , ప్రజాభూమి ప్రతినిధి

గండేపల్లి మండలం. జెడ్. రాగంపేట గ్రామంలో ఉన్న సీలింగ్ భూమిని ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు. గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామం, ఎస్సీ పేటలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య , పిడిఎస్యు ( వి ) 'ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి ) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విప్లవ అమరవీరుల సంస్మరణ సభను ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు కె రామలింగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ప్రధాన వక్తగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు హాజరై మాట్లాడారు. ముందుగా గ్రామ పురవీధులలో ర్యాలీ నిర్వహించి, అనంతరం సభ నిర్వహించడం జరిగింది.సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి విప్లవ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానంగా బ్రతకాలని, వివక్షత, అస్పృశ్యత,దోపిడీ, పీడన లేని సమాజం కోసం ఎందరో వీరులు తమ ప్రాణాలను తునప్రాయంగా అర్పించారని, కొనియాడారు.ముఖ్యంగా గోదావరి లోయ ప్రతిఘటన పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, కామ్రేడ్ రంగవల్లి అక్కు, కామ్రేడ్ నీలం రామచంద్రయ్య వంటి అనేకమంది వీరులు నవంబర్ మాసంలోనే అమరులయ్యారని,. అందువేత నవంబర్ మాసం అంతా గ్రామ, గ్రామాన సభలు సమావేశాలు నిర్వహించాలని, ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్టియు, పిడిఎస్యు ( వి ), ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) తదితర ప్రజా సంఘాల పిలుపులో భాగంగా సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగ్గంపేట 11 న, కాకినాడ 15న, రంపచోడవరం 22న,రాజమండ్రి 25న సభలు జరుగుతాయని , ఈ సభలను ప్రజలు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఇళ్ల స్థలాలు హామీను



నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. జెడ్ .రాగంపేట, నీలాద్రి రావు పేట గ్రామాలకు చెందిన దళిత ఇతర పేదలు ఉండడానికి ఇల్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జెడ్. రాగంపేట గ్రామంలోని నిరుపయోగంగా ఉన్న సీలింగ్ భూములను పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పోరాడుతున్న నేటికీ ప్రభుత్వం కొరవ చూపకపోవడం శోచనీయమన్నారు. ఒకపక్క ఇళ్ల స్థలాలు ఇస్తాము అని పెద్ద ఎత్తున ప్రసారం చేసుకుని స్థలం అందుబాటులో ఉన్న పేదలకు ఇవ్వకపోవడం చూస్తుంటే పెత్తందారులకు ఆ భూమలను కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే ఆ భూములను జెడ్. రాగంపేట, నీలాద్రి రావు పేట గ్రామాలలోని ఇల్లు లేని నిరుపేదలకు కేటాయించి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, దోపిడి, పీడన, వివక్షత, అసమానతలు లేని సమాజం కోసం ప్రజలు ఐక్యంగా అమరుల పోరాట స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు,పిడిఎస్యు (వి) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు రెడ్డి దుర్గాదేవి , నాగమణి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

ప్రజాభూమి

జనరల్ 17

బుధవారం, 5 నవంబర్, 2025

# ప్రజా ఉద్యమాన్ని తలపిస్తున్న సంతకాల సేకరణ

ప్రజాభూమి, వేంపల్లె



మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపి అధిష్టానం తలపెట్టిన సంతకాల సేకరణ, ప్రజా ఉద్యమాన్ని తలపిస్తుంది. మంగళవారం మండలంలోని గిడ్డంగివారిపల్లె గ్రామంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి టిడిపి కూటమి వ్యతిరేక విధానాన్ని తమ సంతకాల ద్వారా వ్యక్త పరుస్తున్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా, పేద విద్యార్థుల భవిష్యత్ కీ భరోసా కల్పించే దిశగా మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అధునాతన హంగులు, సకల సౌకర్యాలతో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తే, అధికారంలోకి వచ్చిన 17 నెలలకే టిడిపి కూటమి ట్రిపుల్ పి విధానాన్ని ప్రవేశపెట్టి, ఆ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసేందుకు జీఓ 590 ని జారీ చేసిందని వైకాపా నేతలు, శ్రేణులు ధ్వజమెత్తారు. ఆ జీఓ ని వెంటనే రద్దు చేసి, ప్రైవేట్ పరం చేసే నిర్ణయాన్ని విరమించుకోవాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రవికుమార్ రెడ్డి, నాయకులు సోమేశ్వర్ రెడ్డి, పద్మనాభరెడ్డి, రామకృష్ణారెడ్డి, దయానంద్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, మనోహర్ రెడ్డి, బుక్కే శ్రీను, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుట్టపర్తి ఆర్టీసీ బస్ స్టేషన్ ను "మోడల్"గా అభివృద్ధి చేయండి

## ఆర్టీసీ ఎండికి రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి జి సురేష్ కుమార్ వినతి

ప్రజాభూమి, పుట్టపర్తి(శ్రీ సత్యసాయి జిల్లా)



ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రం, విశ్వవ్యాప్తంగా పర్యాటకులు, భక్తులు సందర్శించే శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రాంగణాన్ని అధునాతన సౌకర్యాలతో మోడల్ బస్ స్టేషన్ గా తీర్చిదిద్దాలని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుకు రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి జి.సురేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను పర్యవేక్షించడానికి వచ్చిన ఆర్టీసీ ఎండిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఎండీతో సురేష్ కుమార్ మాట్లాడుతూ, వేలాది మంది భక్తులు నిరంతరంపుట్టపర్తికి, ప్రశాంత నిలయానికి వస్తున్నందున, ఇక్కడి బస్ స్టేషన్ లో అధునాతన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పుట్టపర్తి నుంచి హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, చెన్నై, తిరుపతి వంటి మహానగరాలు, పట్టణ ప్రాంతాలకు ఏసీ బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు.ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఏర్పాటు చేయడం స్వాగతిస్తున్నామని, అయితే డబ్బు చెల్లించి ప్రయాణం చేసే వినియోగదారులకు సరైన సేవలు అందించడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా కేంద్రమైన పుట్టపర్తి నుంచి నియోజకవర్గ కేంద్రాలకు ప్రతిరోజు బస్సులను కేటాయించాలని,తిరుపతి-మదనపల్లి మధ్య నడుపుతున్న తరహాలో, మినీ ఏసీ బస్సులను పుట్టపర్తి- అనంతపురం నడుమ నడపాలని, తద్వారా ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండి, ఇబ్బందులు లేకుండా ప్రయాణించగలుగుతారని తెలియజేశారు. మహిళలు, వృద్ధులు అత్యధికంగా బస్సు ప్రయాణం సాగిస్తున్నందున, బస్ స్టేషన్లలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కూడా విజ్ఞప్తి చేసినట్లు సురేష్ కుమార్ తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలి :జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



జిల్లాలో ఉన్న గ్రామ పంచాయతీ స్థాయి వరకు ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరింప చేయాలని, అలాగే జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ తోడ్పాటుతో అనంత వ్యవసాయ అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. మంగళవారం ఉదయం అనంతపురంలోని జిల్లా ప్రాజెక్ట్ ఆఫీస్, రైతు సాధికార సంస్థ కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ అవగాహన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ లో భాగంగా ఈ నెల 3 నుండి 7 వరకు ఐదు రోజుల పాటు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లా లోని 11 మండలాల జాతీయ ఉపాధి హామీ పథకం, ఇతర ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలని కలెక్టర్ సూచించారు. రాబోయే 5 నుంచి 6 సంవత్సరాలలో ప్రతి రైతు పూర్తిగా ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిపిఎం లక్ష్మనాయక్, ప్రోగ్రామ్ మేనేజర్ నరేంద్ర కుమార్ పాల్గొన్నారు.

# సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

## -ఎన్ ఎస్ పి ఆర్ లో ఘనంగా ఫ్రెషర్స్ డే -అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




విద్యార్థులు చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, సామాజిక సేవ, సాంస్కృతిక విభాగాల్లో కూడా పాలు పంచుకోవాలని అనంతపురం కు చెందిన ఆలిండియా రేడియో ట్రాన్స్మిషన్ ఎగ్జిక్యూటివ్ హారిక, స్థానిక మహిళా డిగ్రీ



కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి సూచించారు. మంగళవారం స్థానిక ఎన్. ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతోత్సవాన్ని ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రగతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో హారిక మాట్లాడుతూ, విద్యార్థులు ఎల్లప్పుడూ పుస్తకాలకే పరిమితం కాకుండా, సాంస్కృతిక కార్యక్రమాలకు కొంత సమయాన్ని వెచ్చించి, సృజనాత్మకతను పెంపొందించుకొని సాంతన పొందాలన్నారు. తమకు ప్రవేశం ఉన్న కళలలో పట్టు సంపాదించి, నేర్చుకున్న కళలను కళాశాలకే పరిమితం కాకుండా, భారత ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ నిర్వహించే పోటీలలో కూడా అర్హత సాధించాలన్నారు. ప్రతిభ సంపాదించుకున్న కళలను అనంతపురం ఆకాశవాణి కేంద్రంలో ప్రదర్శించవచ్చన్నారు. ఫ్రెషర్స్ పార్టీ సందర్భాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి. వెంకటేశులు, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డా. శ్రీలక్ష్మి, అధ్యాపకులు, సీనియర్ అసిస్టెంట్ బీ.నరసింహులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ గ్రూప్ డాన్సులు, సోలో డాన్స్ లు ఆకట్టుకున్నాయి.

# గోమాతకు అంత్యక్రియలు





ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని స్థానిక భాకరాపురం నందు సోమవారం సాయంత్రం ఓ గోమాత కు విషపు పురుగు కరవడంతో స్థానికంగా ఉన్నటు వంటి గణేష్ నగర్ వీధిలోకి వచ్చి పడిపోయింది. ఆ సమయంలో స్థానికంగా ఉన్నటువంటి శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈవో అల్లం రంగనాయకులు , రిటైర్డ్ పి ఈ టి రామకృష్ణారెడ్డి, తొలిసాకు సురేష్, ఎలక్ట్రీషియన్ మునిరెడ్డి, డ్రైవర్ ప్రకాష్, యంగ గురుడు, భరత సింహారెడ్డి తదితరులు ఆవుకు చికిత్స చేయించారు. అయితే చికిత్స అనంతరం మంగళవారం ఉదయం ఆవు మృతి చెందింది. దీంతో స్థానికంగా ఉన్నటువంటి భాకరాపురం వాసులు ఆవును కదిరి రోడ్ లో ఉన్నటువంటి స్థానిక ఆటోనగర్ వద్ద ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలోకి తీసుకువెళ్లారు. అక్కడే గోమాతకు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఆర్టీసీ షరీఫ్, సాఫ్ట్వేర్ ఇంజనీర్ శ్రీకాంత్ రెడ్డి, ఆటో డ్రైవర్ రాజా, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ - పేద విద్యార్థుల కలలకు గండి

## -పేద ప్రజలకు ఉచిత వైద్యం దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం.

ప్రజాభూమి,వేముల



ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటికరణం చేసి పేద విద్యార్థుల కలలకు గండి కొట్టేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ వజ్ర భాస్కర్ రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ నాగేళ్ళ సాంబశివరెడ్డి, జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పీసీబీ సభ్యులు మరక శివకృష్ణరెడ్డి పేర్కొన్నారు. మండలం లోని వేముల గ్రామపంచాయతీ పరిధిలోని బచ్చయ్యగారిపల్లి, శేషన్నగారిపల్లి గ్రామాలలో మంగళవారం సాయంకాలం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ,కోటి సంతకాల సేకరణకార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి రచ్చబండ కార్యక్రమం చేపట్టారు. వైకాపా నాయకులు స్థానిక ప్రజలతో కలిసి ప్రభుత్వ మెడికల్ కళాశాలల వల్ల యువతకు లభించే అవకాశాలు,వైద్య సదుపాయాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ..రాష్ట్రంలోని వైద్య,విద్య రంగం ప్రైవేట్ పరం చేయాలనే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం పీ4 విధానంలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని చూస్తోందన్నారు,ఇందుకు వ్యతిరేకం గా సంతకాల సేకరణ చేపట్టాం అని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలో 5 మెడికల్ కళాశాలలను ప్రారంభించి వైద్య విద్య,వైద్యం సామాన్యులకు చేరేలా చేస్తే,కూటమి ప్రభుత్వం పేదప్రజలకు వాటిని అందకుండా ప్రైవేట్ వ్యవస్థలకు చెంత చేర్చేందుకు చూస్తుందని తెలిపారు సర్పంచులు ఎంపీటీసీలు కోఆప్షన్ మెంబర్స్వైకాపా నాయకులు కార్యకర్తలు మరియు గ్రామాల ప్రజలు,యువత పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణపై ముక్తకంఠంతో ఖండించాలి

## - ఎంపీపీ ఎన్.లక్ష్మిగాయిత్రీ

ప్రజాభూమి, వేంపల్లె



మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణపై ప్రతి ఒక్కరూ వ ు ు క్ ్త క ం ఠ ం తో ఖండించాల్సిన ఆవశ్యకత ఉందని ఎంపీపీ ఎన్.లక్ష్మిగాయిత్రీ అన్నారు. మంగళవారం వైసిపి అధిష్టానం ఆదేశాల మేరకు స్థానిక ఎస్సీ కాలనీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పేదల సంక్షేమం కోసం గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారని, వీటికి విరుద్ధంగా టిడిపి కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయాలనుకోవడం శోచనీయం అని ఎంపీపీ గాయత్రి అన్నారు. వీటిని ప్రజలు ఖండిస్తునట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ జయరాములు, నాయకులు రామచంద్రా రెడ్డి, లక్ష్మి నారాయణ, బాబాఫకృద్దీన్, రామాంజీ, శ్రీరాములు, గంగులయ్య, ఆంజనేయులు, బాబు, సాయి, విష్ణువర్ధన్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేయడం భావ్యమా?

## - కోడలికి బుద్ధి చెప్పి, అత్త తెడ్డు నాకినట్లు సామేత- ఇప్పటికైనా అప్పు చేయడం మానుకోవాలి

## - కాంగ్రెస్ సీనియర్ నేత డా.ఎన్.తులసిరెడ్డి



ప్రజాభూమి, వేముల

రాజధాని పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేయడం భావ్యమా? అని కాంగ్రెస్ సీనియర్ నేత డా.నర్రెడ్డి తులసిరెడ్డి, సిఎం చంద్రబాబుని ప్రశ్నించారు. విభజన చట్టం సెక్షన్ 94, సబ్ సెక్షన్ 3 ప్రకారం రాజధానికీ సంబంధించి రాజ్ భవన్, సచివాలయం, హైకోర్టు, శాసనసభ, శాసనమండలి భవనాలు, మిగతా మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ రూపంలో ఆర్థిక సాయం చేయాలన్నారు. అయితే గడిచిన 11 ఏళ్ల మోడీ పాలనలో పిల్లికి భిక్షం వేసినట్లు కేవలం రూ.15 వందల కోట్లు మాత్రమే ఇచ్చిందన్నారు. ఆ గ్రాంట్ నిధులు తెప్పించడంలో చంద్రబాబు, జగన్ ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని మండిపడ్డారు. రాజధాని నిర్మాణానికి చంద్రబాబు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వం రూ.31 వేల కోట్లు అప్పు చేసిందన్నారు. ఇది చాలక మరో రూ. 32.5 వేల కోట్లు అప్పు చేసేందుకు సిద్ధమైందన్నారు. రాజధాని అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్ట్ అని సిఎం చంద్రబాబు అనేక సందర్భాల్లో చెప్పారన్నారు. ప్రస్తుతం మాత్రం అప్పు చేస్తున్నారని ఆరోపించారు. గత వైకాపా ప్రభుత్వం శక్తికీ మించి అప్పులు చేసి, రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిందని, మేము అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయమని టిడిపి, కూటమి పార్టీలు ప్రజలకు చెప్పారన్నారు. కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకిందన సామేత గుర్తుకు వస్తుందన్నారు. ఇప్పటికైనా అప్పులు చేయడం మానుకొని, కేంద్ర ప్రభుత్వ సాయం, సెల్ఫ్ ఫైనాన్సింగ్ విధానంతో రాజధానిని పూర్తి చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, నాగరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్ష పాతి ప్రభుత్వం ఎన్డీఏ కూటమి

ప్రజా భూమి ప్రతినిధి, తాళ్లపూడి



ఎన్డీయే కూటమి ప్రభుత్వం రైతు పక్ష పాతి ప్రభుత్వం అని రైతులకు మేలు చేసే విషయం లో తమ ప్రభుత్వం అనేక ఆలోచనలు చేస్తున్నట్లు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళ వారం సాయంత్రం మండలం లోని వేగేశ్వరపురం గ్రామం లో ఖరీఫ్ సీజనులో పండించిన ధాన్యం కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏ.ఎం.సి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, వైస్ చైర్మన్ మంగామణి వెంట రాగా ఆయన ప్రారంభించారు. ధాన్యం రవాణా చేసే లారీ కి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముప్పిడి మాట్లాడుతూ, రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం తొలిన వెంటనే రైతు అకౌంట్లో డబ్బులు వేస్తూ, ధాన్యం పెట్టె సంచులు కొరత లేకుండా సరఫరా చేస్తూ, గిట్టుబాటు ధర కల్పిస్తూ గత ప్రభుత్వం కంటే మేలైన పద్ధతులను ఎన్డీయే ప్రభుత్వం పాటిస్తోందని అన్నారు. గ్రామానికి వచ్చిన ముప్పిడి కి టీడీపీ, బిజెపి, జనసేన నాయకులు స్వాగతం పలికారు. వ్యవసాయ శాఖ ఏ.డి.ఏ సీఎచ్.శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారిణి రుచిత, తహశీల్దార్, సీ.ఎస్.డి.టి దివాకర్, తాళ్లపూడి మండల టీడీపీ నాయకులు సిద్దా దుర్గారావు, బిజెపి నాయకులు ఇండిగుల రామకృష్ణ, టీడీపీ నాయకులు కైగాల శ్రీనివాస్, నామన పరమేశ్వరరావు, జనసేన నాయకులు తైలం పోసారవు, దేవన సత్తిబాబు, తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు, అన్నదేవరపేట సొసైటీ అధ్యక్షులు జి.వి ప్రసాద్, రాగోలపల్లి సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్, మండలం లోని ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ అర్యోగం

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి



జంక్ ఫుడ్ తినటం వల్ల ఆరోగ్యం పాడవుతుందని, ప్రోటీన్స్ ఉన్న ఆహారాలు చిన్నపిల్లలకు, విద్యార్థులకు మంచిదని పేర్కొంటూ తాళ్లపూడి మానవత సేవ సంస్థా అధ్యక్షులు వెలుగు బంటి శ్రీనివాస్ తెలిపారు. తాళ్లపూడి హై స్కూల్ లో విద్యార్థులకు అవగాహన కల్పించి జంక్ ఫుడ్ కి దూరం గా ఉన్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మానవత సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రగ్బి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి



తాళ్లపూడి మండలం తిరుగుడుమెట్ట గ్రామానికి చెందిన హై స్కూల్ లోని విద్యార్థులు ఇరువురు జిల్లా స్థాయి లో జంగారెడ్డిగూడెం లో జరిగిన అండర్ 14 రగ్బి గేమ్స్ లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు వెల్లడించారు. ఈ సందర్భన్గా ఎంపికైన జల్లూరి రాజేష్, గోతం సుధీర్ బాబు,విద్యార్థులను అభినందించారు. వీరు 6,7 వ తేదీలలో కృష్ణ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం లోఎస్.ఎం.సి గంగభవాని, హెడ్ మాస్టర్, ఎస్.ఎల్.ఎన్ శాస్త్రి, సి.ఎచ్.శ్రీనివాస్, కె.అనిల్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని అభినందించారు

# అత్త, వదినలపై మర్ది కొడవలితో దాడి.. అత్త పరిస్థితి విషమం

## కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం తిరుమలి గ్రామం లో మంగళవారం రాత్రి రామకుర్తి అప్పలరాజు(40)ను అల్లుడు పెంటపాటి హరిబాబు కొడవలితో దాడి చేసి మెడ భాగంలో తీవ్రంగా గాయపరిచాడు. అడ్డువచ్చిన వదిన అయిన కేశన శెట్టి నాగ దుర్గా సాయిని విచక్షణారహితంగా



కొడవలితో దాడి చేయడంతో రెండు చేతులకు, మెడ పై భాగం గడ్డం పై తీవ్ర మైన గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు బంధువులు ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రికి వెను వెంటనే తరలించారు. విషయం తెలుసుకున్న ఏలేశ్వరం పోలీసులు, వీఆర్వో ముసిరపు అప్పలరాజు లు ఆసుపత్రికి వచ్చి వివరాలు సేకరించారు. ఆసుపత్రి వైద్యులు క్షతగాత్రులకు అత్యవసర ప్రాథమిక చికిత్స చేసి రామకుర్తి అప్పలరాజు పరిస్థితి విషమంగా ఉండటంతో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్థానిక పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం, మండల పరిధిలోని తిరుమాలి గ్రామానికి చెందిన రామకుర్తి అప్పలరాజుకు ఇద్దరు కుమార్తెలు. అప్పలరాజు చిన్న కుమార్తె అయిన దుర్గాదేవి కి వెదురుపాక రాయవరం కు చెందిన పెంటపాటి హరిబాబుతో వివాహమైంది. వీరిద్దరికీ మనస్పర్ధలు రావడంతో 6 నెలల క్రితం విడాకులు తీసుకున్నారు. దీంతో ఇటీవల చిన్న కుమార్తె దుర్గాదేవి తిరుమాలి గ్రామానికి చెందిన కానూరు సత్యతో ప్రేమ వివాహం చేసుకుంది. రామకుర్తి అప్పలరాజు చిత్తూరు జిల్లా తిరుపతిలో హొటల్లో పనిచేస్తుంది. పెన్షన్ తీసుకునేందుకు పెద్ద కూతురు కేసన శెట్టి నాగ దుర్గ సాయి(భర్త మణికంఠ స్వామి) ఇంటికి తిరుమాలి గ్రామానికి వచ్చింది. విషయం తెలుసుకున్న హరిబాబు అత్తపై కొడవలితో మెడ భాగంలో దాడి చేసాడు. తన తల్లిపై దాడి జరుగుతుండటంతో హరిబాబును అడ్డుకుంది. దీంతో నాగ దుర్గ సాయి పై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన తల్లి కూతుర్లను స్థానికులు ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. ఈ మేరకు వివరాలు సేకరించిన ఏలేశ్వరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రజాభూమి
జనరల్
బుధవారం, నవంబరు 05, 2025


# "అనంత"లో 7వ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడల పోటీల నిర్వహణ

**పాల్గొననున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉన్నతాధికారులు**
**ఆర్ డి టి క్రీడా మైదానంలో పాత్రికేయ సమావేశంలో వివరాలు వెల్లడించిన ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు**

ప్రజాభూమి, ప్రత్యేక ప్రతినిధి, అనంతపురము
ప్రతిష్టాత్మకమైన 7వ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడా పోటీలు, సాంస్కృతిక సమ్మేళనం కార్యక్రమాలు రాయలసీమలోని అనంతపురంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆర్ డి టి క్రీడా మైదానంలో నిర్వహించిన సమావేశంలో ఆయన క్రీడా పోటీలకు సంబంధించి వివరాలను వెల్లడించారు. నవంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు రాయలసీమ ప్రాంతంలో మొట్టమొదటిసారి అనంతపురం జిల్లా కేంద్రంలో ఉన్న ఆర్ డి టి క్రీడామైదానంలో రెవెన్యూ ఉద్యోగులకు క్రీడలు, సాంస్కృతి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర ఉన్నతాధికారులు, జిల్లా మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ జిల్లాల నుంచి రెవెన్యూ ఉద్యోగులు పాల్గొననున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ క్రీడా వేడుకలలో 27 యూనిట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, ఆర్డిటి యజమాన్యం, జిల్లా ప్రభుత్వ శాఖ అధికారులు, పాత్రికేయ బృందం ఈ కార్యక్రమాలు విజయవంతం అయ్యేదిశగా సంపూర్ణ సహాయ సహకారాలు తోడ్పాటు అందిస్తున్నారని, అందుకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.తొలి రోజు 7వ తేదీ అతిథులు వీరే.. కార్యక్రమంలో భాగంగా తొలిరోజు 7వ తేదీ శుక్రవారం ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయ ఆనంద్, అలాగే సిసిఎల్ఏ విజయలక్ష్మి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. అలాగే ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రముఖ క్రీడాకారులు పీ.వీ. సింధు, జ్యోతి సురేఖ, శ్రీకాంత్ తదితరులు హాజరవుతున్నారన్నారు. అలాగే, ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులను కూడా ఈ వేడుకలకు ఆహ్వానించడం జరిగింద న్నారు. ఇప్పటికే అన్ని విధాలా ఏర్పాట్లను ఉమ్మడి జిల్లాల (అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలు) కలెక్టర్లు పర్యవేక్షిస్తూ తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నట్లు బొప్పరాజు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా 16 కమిటీలను ఏర్పాటు చేసి వారి సమన్వయంతో కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు ఆర్డిటి స్టేడియంలో క్రీడల్లో సజావుగా నిర్వహించేందుకు సహకరిస్తున్న జిల్లా ప్రభుత్వ యంత్రాంగానికి ఆయన కృతజ్ఞతలన్నారు. ప్రతిరోజు సాయంత్రం క్రీడా మైదానంలో జరిగే సాంస్కృతి కార్యక్రమాలలో జిల్లా అధికారులు, ప్రత్యేకంగా పాత్రికేయ కుటుంబ సభ్యులు కూడా హాజరు కావాలని ఆయన కోరారు. 7వ రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక - 2025 ఉత్సవాలను విజయవంతం చేయుటకు సహకరిస్తున్న ఆర్డిటి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డిఆర్ఓ మాలోల రెవెన్యూ వేడుకలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మలోల, అనంతపురం ఆర్ డి ఓ కేశవ నాయుడు, రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట రాజేష్, ఎఫ్ ఎస్ ఓ రామకృష్ణారెడ్డి, స్పెషల్ దీప్తి కలెక్టర్లు మల్లికార్జున, ఆనంద్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు దివాకర్ రావు, సోమశేఖర్, సంజీవరెడ్డి, హరినాథ్ రెడ్డి, మధు నాయక్ తదితరులు పాల్గొన్నారు



## విద్యతో పాటు సమాజం పై అవగాహన పెంచుకోవాలి

### -ఎన్ఎస్ఎస్ ముగింపు సభలో వక్తలు పిలుపు

ప్రజాభూమి, హిందూపురం టౌన్
విద్యార్థులు విద్యతో పాటు సమాజంపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని బాలయేసు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జియావుల్లా ఖాన్, భగత్ సింగ్ సేవా సమితి అధ్యక్షులు కార్తీక్ లు పిలుపునిచ్చారు. హిందూపురం రూరల్ మండలం దేవనహళ్లి పంచాయితీ పరిధిలోని సంజీవరాయునిపల్లిలో బాల యేసు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -2 ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక శిబిరం మంగళవారం తో ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామం లో ర్యాలీ నిర్వహించి పర్యావరణం, విద్య, ఆరోగ్యం, మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు తదితర అంశాలపై మానవహారంగా ఏర్పడి ప్రజలకు అవగాహన కల్పించా రు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఎన్.ఎస్.ఎస్ ద్వారా విద్యార్థులు సేవా భావాన్ని అలవర్చుకోవడానికి సాధ్యమవుతుందన్నారు. అందుకోసమే కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాన్ని ప్రారంభించి గ్రామాలలో పలు సేవా కార్యక్రమాలను విద్యార్థులచే చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం దేవి ప్రసన్న, భగత్ సింగ్ విద్యార్థి సంఘం గౌరవ అధ్యక్షులు గిరి రంగ, ఎన్ ఎస్ ఎస్ పిఓతో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొట్నూరు కట్టను శుభ్రం చేసిన విద్యార్థులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
పట్టణంలోని సువర్ణ భారతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మంగళవారం ప్రత్యేక శిబిరంలో భాగంగా పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ వద్ద ఉన్న కొట్నూరు చెరువు కట్టను శుభ్రం చేశారు. 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో కొట్నూరు చెరువు కట్టపై జాతీయ పతాకం ఆకారంలో ఇటుకలతో చేశారు. అదేవిధంగా 75వ స్వాతంత్ర దినోత్సవ అని అక్షర క్రమంలో రాసి చక్కటి ఉద్యానవదంగా తీర్చిదిద్దారు. అనంతరం దానిని ఎవరూ పట్టించుకోకపోవడంతో అక్కడ ముళ్ళకంపలు పెరిగి అపరిశుభ్రంగా తయారయింది. దీనిని గమనించిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ముళ్లకంపలను తొలగించి, మొత్తం శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి అనిల్ కుమార్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.




## కసాపురం దేవస్థానానికి దాత లక్ష రూపాయలు విరాళం



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు: మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానానికి ఇదే గ్రామానికి చెందిన తమ్మిశెట్టి రామాంజనేయులు రూ. లక్ష విరాళం అందజేశారు. ఈ మేరకు శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధిలో భాగంగా విరాళాలు సేకరిస్తున్న సందర్భంగా కసాపురం బలిజ సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి రామాంజనేయులు మంగళవారం లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కసాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలి

### బిజెపి పార్లమెంట్ కన్వీనర్ రమణమూర్తి

ప్రజాభూమి,లేపాక్షి :



భారతీయ జనతా పార్టీ బలోపేతానికి గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కార్యకర్త సైనికుడి లాగా కృషి చేయాలని హిందూపురం పార్లమెంట్ బిజెపి కన్వీనర్ రమణమూర్తి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్ జె హెచ్ ఫంక్షన్ హాల్ లో బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి అధ్యక్షతన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. బిజెపి కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని సిద్ధపడుతున్న వారి జాబితాను తయారుచేసి రాష్ట్ర అధిష్టానానికి పంపాలన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలన్నారు. ఇంతవరకు బూత్ కమిటీలు ఏర్పాటు చేయకపోతే వెంటనే జాబితా తయారు చేయాలన్నారు. రాబోయే ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆదిమూర్తి, బద్రి, వేణుగోపాల్, నాగభూషణ, ఆనందప్ప, గోపాల్, రాజు, ఉష, నగేష్, అమర్లతో పాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరటి ఆధారిత ఉత్పత్తులపై అవగాహన కార్యక్రమం



ప్రజాభూమి, పుట్లూరు
అరటి ఆధారిత ఉత్పత్తుల తయారీ యూనిట్ల ఏర్పాటు పైన, ఆసక్తి కలిగిన యువతి యువకులకు 6 వ తారీఖున టీటీడీసీ, రాప్తాడు దగ్గర అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేసి ఉన్నారు. మన మండలంలో అరటి సాగు ఎక్కువగా ఉన్నది. కావున అరటి పంట తర్వాత వేస్ట్ గా తీసి వేస్తున్న భాగాల నుండి దాదాపు 12 రకాల ఉత్పత్తులను తయారు చేసి మార్కెట్ చేయవచ్చు. నిరుద్యోగులైన యువతీ యువకులు ఇటువంటి యూనిట్లు ఇంటిలోనే ఏర్పాటు చేసుకుని ఖాళీ సమయం నందు రోజుకు రెండు గంటలు పని చేస్తే నెలకు 15000 నుంచి 20,000 సంపాదించుకునే అవకాశం ఉంటుంది. దీనికి అయ్యే పెట్టుబడి, రుణము రూపంలో ఇవ్వడం జరుగుతుంది . ఇందులో 50 శాతం సబ్సిడీ కూడా ఉంటుంది. కావున ఆసక్తి ఉన్న నిరుద్యోగులైన యువతి, యువకులు, ఎస్ హెచ్ జి సభ్యులు వెలుగు సిబ్బందికి సంప్రదించాలని ఏపీఎం వెంకట్రామిరెడ్డి తెలిపారు.





## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ధర్మవరం క్రీడాకారుల సన్మానం!

ప్రజాభూమి, ధర్మవరం
35వ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ధర్మవరం నుండి ఎంపికైన ప్రతిభావంతులైన క్రీడాకారులను ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలోమంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ఘనంగా సన్మానించారు. హరీష్ బాబు మాట్లాడుతూ — "ధర్మవరం పట్టణం క్రీడా రంగంలో రాష్ట్ర స్థాయికి ప్రతినిధులుగా నిలుస్తున్న క్రీడాకారులు ఉండడం మనందరికీ గర్వకారణం. యువత క్రీడలలో ప్రతిభ కనబరుస్తే, అది పట్టణం, జిల్లా మాత్రమే కాకుండా రాష్ట్రానికి గౌరవం తెస్తుంది. క్రీడలు క్రమశిక్షణ, ధైర్యం, పట్టుదల వంటి విలువలను పెంపొందిస్తాయి. అందుకే బీజేపీ ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ యువతలో స్పోర్ట్స్ స్ఫూర్తిని పెంపొందించే దిశగా పలు పథకాలను అమలు చేస్తోంది" అన్నారు. "మీ అందరి కృషి, పట్టుదల, క్రమశిక్షణ కారణంగానే ఈ స్థాయి వరకు వచ్చారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ప్రదర్శన చేసి ధర్మవరం పేరును మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు. అలాగే ఆయన తల్లిదండ్రులు, కోచ్‌లు, క్రీడాశాఖ అధికారులు, మరియు శిక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. "యువత క్రీడలతో పాటు సమాజ సేవలో కూడా ముందుండాలి. బీజేపీ ప్రభుత్వం క్రీడా మైదానాల అభివృద్ధి, క్రీడా సామగ్రి సరఫరా, మరియు ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహక పథకాలు అందించే దిశగా కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పట్టణానికి చెందిన కబడ్డీ క్రీడాకారులు బి. నవ్య, జి.ఎస్. సాజియా, హిమబిందు, శాంతి, మహమ్మద్ ఆసిఫ్, ఏసు రాజు, నవదీప్, నూరు మొహమ్మద్, 35వ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన సందర్భంగా శాలు వాలతో సన్మానించబడ్డారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ కోచ్ పృధ్వి, బీజేపీ నాయకులు పోతుకుంట రాజు, లక్ష్మీనారాయణ, క్రీడాభిమానులు, తల్లిదండ్రులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ యత్నం ఆపాల్సిందే..!

### - వైయస్సార్ విద్యార్థి విభాగం డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:
రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ యత్నాన్ని ఆపాల్సిందేనని వైయస్సార్ విద్యార్థి విభాగం కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి ఆధ్వర్యంలో జరుగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమం గుంతకల్లులో కూడా వైయస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్లో చదువుతున్నటువంటి విద్యార్థుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా మారింది. అధికారంలోకి వచ్చే ముందు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని చెప్పి ఈరోజు అధికారంలోకి వచ్చిన తరువాత మాట మార్చి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి మెడికల్ కళాశాలలన్నింటినీ ప్రైవేటు వ్యక్తులకు 60 సంవత్సరాల లీజుకు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్లో ఉన్న విద్యార్థినీ విద్యార్థులంతా కూటమి ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడుతున్నటువంటి పరిస్థితి రాష్ట్రంలో చూస్తా ఉన్నాం. ఇప్పటి కైనా ఈ ప్రభుత్వం ప్రైవేటీకరణను నిలిపివేయాలా లేనిపక్షంలో కచ్చితంగా రాబోవు రోజుల్లో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం నేతృ త్వంలో మెడికల్ కళాశా లలో ప్రవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి విభాగం మండల ఉపాధ్యక్షుడు గణేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి శివ, విద్యార్థి నాయకులు అజయ్, జయ, మధు, అనిల్ దితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థినులు

**జిల్లా స్థాయి ఆర్చరీ పోటీల్లో ప్రతిభా ప్రదర్శన**




ప్రజాభూమి, ముదిగుబ్బ: ముదిగుబ్బ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్జిఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన క్రీడా పోటీలలో మెరుగైన ప్రతిభ చూపించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. అనంతపురం ఆర్‌డీటీ మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆర్చరీ అండర్-17 పోటీల్లో విద్యార్థినులు యశ్వంత్ కుమారి, వైష్ణవి, మహిత తమ క్రీడా నైపుణ్యాన్ని చాటారు. వీరి ప్రతిభను గుర్తించిన ఎంపిక కమిటీ రాష్ట్ర స్థాయి పోటీలకు వీరిని ఎంపిక చేసింది. ఈనెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరులో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొననున్నారు.

ఈ సందర్భంగా ఎస్జిఎఫ్ సెక్రటరీలు శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... విద్యార్థుల కృషి, అంకితభావం అభినందనీయమని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఎంఈఓ రమణప్ప, పిడి రేఖ తదితరులు మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలోనూ ప్రతిభ కనబరచి దేశస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల కమిటీ, సిబ్బంది, సహ విద్యార్థులు విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పేద విద్యార్థులకు వరం..ఆర్ఓ ప్లాంట్

**ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**
**కేఎస్ఆర్ కాలేజీలోని 1800 మంది విద్యార్థుల కోసం రూ.5లక్షల ఎంపీ నిధులతో ఏర్పాటు**



ప్రజాభూమి, అనంతపురము
స్థానిక నగరంలోని కెఎస్ఆర్ బాలికల జూనియర్, ఒకేషనల్ కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఎంపీ నిధులు కింద, తాను ఇచ్చిన మాటను నిలుపుకొని, అతి తక్కువ సమయంలోనే పేద విద్యార్థులకు మంచినీటి వసతిని అందించాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ నిర్ణయించుకుని ఈ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు 1,800 మంది విద్యార్థుల సౌకర్యార్థం రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ను మంగళవారం ఎంపీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు పేద విద్యార్థులకు వరం లాంటిదన్నారు. చదువుకునేందుకు సుదూర ప్రాంతాల నుంచి వస్తున్నటువంటి విద్యార్థులు తాగునీటి కోసం ఎటువంటి ఇబ్బంది లేకుండా మంచినీటిని తాగేందుకు, పేద విద్యార్థులకు ఆర్ ఓ ప్లాంటును అందు బాటులో తీసుకొని వచ్చామన్నారు. పిల్లలందరూ చక్కగా చదువుకొని మీ భవిష్యత్తు కు చక్కటి మార్గం వేసుకోవాలని, మీ భవిష్య త్తు మీ చేతుల్లోనే ఉన్నదని సూచించారు. పిల్లలకు చక్కటి చదువులు నేర్పించి ఉన్నత శిఖరాలకు ఎదిగేటట్లు చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ సంవత్సరంలో మొదటి స్థానంలో నిలవాలని ఎంపీ ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు మంచి అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తున్నదని, వాటిని సద్విని యోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగా లని అన్నారు. విద్యార్థులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామన్నారు. అంబికా ఫౌండేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. మన తలరాతలు మార్చుకోవడానికి విద్య ఒక్కటే మార్గమన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, తమ మంచి ప్రవర్తనతో సమాజా నికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఇంటర్ విద్యార్థులకు శానిటేషన్ పాడ్స్ కు సంబంధించిన మిషన్ ఏర్పాటు చేస్తామ న్నారు. కంప్యూటర్ ల్యాబ్స్, అదనపు గదులు ఏర్పాటుకు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కళాశాల విద్యార్థుల సేఫ్టీ కొరకు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లామని, తగు చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. ప్రభుత్వ అంది స్తు న్నటువంటి మధ్యాహ్న భోజనాన్ని విద్యా ర్థులు చక్కగా ఉపయోగించుకుని చదువుకోవాలని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగరత్నం, డివిఈఓ వెంక టరమ ణ నాయక్, ఇంజనీర్, ఉపాధ్యాయులు, రైల్వే డిఆర్సి మెంబర్ శివప్ర సాద్, హాస్పిటల్ కమిటీ మెంబర్ నరసిం హులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు సత్య రామ్, స్థానిక నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యా సామాగ్రి పంపిణీ



ప్రజాభూమి, హిందూపురం టౌన్
పట్టణ, మండల వ్యాప్తంగా ఉన్న మోడల్ ప్రాథమిక పాఠశాలలకు మంగళవారం ఎంఈఓ గంగప్ప విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. చిన్నపిల్లలకు ఆటపాటల ద్వారా విద్య నేర్పించడంలో భాగంగా జాదూయ్ పితర బాక్సులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాదూయ్ పితర బాక్సులో 1, 2వ తరగతి విద్యార్థులకు బోధించడానికి టిఎల్ఎం మ్యాజిక్ కిట్ పంపిణీ చేశామన్నారు. ఈ కార్యకమంలో ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లూరు లో వైకాపా రచ్చబండ కార్యక్రమం


కోటి సంతకాల సేకరణ

ప్రజా భూమి,లేపాక్షి : మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో మంగళవారం రచ్చబండ కార్యక్రమం జరిగింది. మండల వైకాపా కన్వీనర్ నిసార్ అహమ్మద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గుడ్డంపల్లి వేణు రెడ్డి మాట్లాడుతూ, వైకాపా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తే 2029 ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో వస్తుందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా విజయ పతాకం ఎగర వేస్తున్నారు. వైకాపా పాలనలో కార్యకర్తలే రథసారథులున్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో నూతనంగా 17 మెడికల్ కళాశాలలకు అవసరమైన నిధులు విడుదల చేశారన్నారు . అందులో ఐదు కళాశాలలు ప్రారంభమయ్యాయన్నారు . అయితే ఎన్డీఏ ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేసేందుకు సిద్ధమైందన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేట్ పరమైతే పేదలకు వైద్యం అందదన్నారు . పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం అవుతుందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు నామమాత్రంగానే అమలవుతున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే ఎన్డీఏ ప్రభుత్వా నికి బుద్ధి చెబుతారన్నారు. అనంతరం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కోటి సంతకాల సేకరణను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఆంజనరెడ్డి, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి అమానుల్లా, రాష్ట్ర బూత్ కమిటీల ప్రధాన కార్యదర్శి వరుణ్ రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మోహన్, మహిళా విభాగం అధ్యక్షురాలు కవితా రెడ్డి, నాయకులు రమేష్ రెడ్డి, రవీంద్రారెడ్డి, విజయ్, తిప్పన్న, ఆదిరెడ్డి, శివ శంకర్, చోళసముద్రం ఉపసర్పంచ్ చంద్ర, శివారెడ్డి, హనుమంతు లతోపాటు అధిక సంఖ్యలో వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.